తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam Vijayawada, Hyderabad, , Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
5-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 338 పేజీలు: 14 వెల: 8.00



5-1pg2exHMNWJQE.qxd:5-1pg2exHMNWJQE.qxd 1/1/02 7:14 AM Page 1





శనివారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో గ్రామీణ భారత్ మహోత్సవ్‌ను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

# విద్యావ్యవస్థకు పూర్వ వైభవం

>>ఉంచాలని నిర్ణయించాం. అందుకే ప్రముఖుల పేరుతో పథకాలు ప్రారంభించాం అని లోకేశ్ వ్యాఖ్యానించారు. మరోవైపు మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. తద్వారా రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని 1,48,419 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 398 కళాశాలలు సమీపంలోని పాఠశాలలకు అనుసంధానమై ఉన్నాయి. అక్కడ వాటికి భోజనాలను తయారు చేస్తారు. మిగిలిన 77 కళాశాలలను కేంద్రీకృత వంటశాలలకు అనుసంధానించారు. ఇంటర్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం అమలుకు ఈ ఏడాది రూ.27 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరంలో రూ.85 కోట్లు ఖర్చు చేయనున్నారు. మనబడి-మన భవిష్యత్ పథకం కింద రాష్ట్రంలో 447 కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 307.76 కోట్ల అంచనాలతో పనులను ప్రతిపాదించగా ఇందుకోసం ఇప్పటివరకు రూ. 169.69 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.

10వ తరగతి వరకూ తానూ యావరేజ్ విద్యార్థినేనన్న లోకేశ్, ఇంటర్‌లో తనను ఇప్పటి మంత్రి నారాయణకు చంద్రబాబు అప్పగించటంతో తన విద్యా విధానంలో మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. విజన్ 2047 సాకారం కోసం విద్యా శాఖతో పాటు అన్ని శాఖలు ఎంతో కష్టపడాలని కోరారు. ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసం చేసే యుద్ధంలో విద్యార్థులు, పోలీసులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి కుటుంబాలను నాశనం చేస్తుందని గ్రహించి విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. 'గంజాయి వద్దు బ్రో' నినాదం అందరి విధానం కావాలని లోకేశ్ సూచించారు. గత ప్రభుత్వం డ్రగ్స్ గురించి పెద్దగా పట్టించుకోలేదని మంత్రివర్యులు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రత్యేక ఈగల్ టాస్క్‌ఫోర్స్ పెట్టామని వివరించారు. డ్రగ్స్‌పై ప్రభుత్వం యుద్ధం చేస్తోందని.. ఇందులో ప్రజాప్రతినిధులతో పాటు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి వల్ల కుటుంబాలే నాశనమవుతాయన్నారు. త్వరలోనే ఇంటర్మీడియెట్ పరీక్షలు వస్తున్నాయని.. వీటిపై దృష్టిపెట్టి బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. ఐఐటీ మద్రాస్‌తో పైలట్ ప్రాజెక్టును చేపట్టామని.. నిపుణులతో సాయంత్రం సమయంలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లిష్ సబ్జెక్టు నిపుణులతో విద్యార్థులకు నైపుణ్యాలు అందించడంపై దృష్టిసారిస్తున్నామని.. తదుపరి బ్యాచ్‌కు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని చూస్తున్నట్లు తెలిపారు. మోడల్ టెస్ట్‌లు కూడా నిర్వహిస్తున్నామని.. అందరూ సమష్టిగా కృషిచేసి ఇంటర్మీడియెట్ కళాశాలల అభివృద్ధికి కృషిచేద్దామన్నారు. పాయకాపురం జూనియర్ కళాశాల మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

# టవర్ల రాజధాని!

>> నున్నాయి. ఇందులో నేలపాడు దగ్గర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిలభారత సర్వీస్ అధికారులకు ప్రత్యేకంగా 432.34 కోట్ల వ్యయంతో 432 క్వార్టర్లను 18 టవర్లతో భారీ నిర్మాణాలు చేపట్టనున్నారు. అలాగే అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్ పేరుతో 14 టవర్లను గెజిటెడ్ అధికారులు, నాలుగో తరగతి ఉద్యోగుల కోసం 1440 ఫ్లాట్లను నిర్మించనున్నారు.594.54 కోట్ల వ్యయంతో 27.24 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో టవర్లను నిర్మిస్తారు. దాదాపు 5814 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల కల్పించేందుకు ఎక్కువ నిధులు కేటాయించనున్నారు. ఇప్పటికే అసంపూర్తిగా ఉన్న భవనాలను కూడా పూర్తి చేసేందుకు కూడా ఈ నిధులను కేటాయించారు. రెండుఏళ్లలోపు ఈ పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది.

# త్వరలోనే 'తల్లికి వందనం'

>> సంఘం ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. కొత్త ఏడాదిలో ఆర్థిక వెసులుబాటును బట్టి తల్లికి వందనం అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆడబిడ్డ నిధి పథకాలను ఒక్కొక్కటిగా ప్రారంభిస్తామని సిఎం చంద్రబాబు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా పింఛన్ పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, దీపం పథకం అమలు, మెగా డీఎస్సీ ప్రకటించామన్నారు రెవెన్యూ సదస్సుల తీరుతెన్నులు, జలవనరులు, ఆర్థిక ఇబ్బందులపై మంత్రులతో సిఎం సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యంపై లేకుండా చర్యలకు ఆదేశించామన్నారు. త్వరగా పరిష్కారానికి అవసరమైన సూచనలు చేసేలా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయించారు. రెవెన్యూ సదస్సుల్లో ఇప్పటివరకు 13వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెప్పగా ఒకే సమస్యపై బాధితులు పదే పదే తిరగకుండా వీలైనంత త్వరగా పరిష్కారం చూపడమే కీలకమని సిఎం అన్నారు. చేస్తున్నాం, చూస్తున్నాం అంటూ కాలయాపన చేయవద్దని ఆదేశించారు. అర్జీల జిరాక్సుల కోసమే బాధితులు వందలాది రూపాయల ఖర్చు మోయాల్సి వస్తోందని ఈ సందర్భంగా మంత్రి మనోహర్ వివరించారు. ఒకచోట అర్జీ ఇచ్చాక మరో చోట ఇవ్వాలంటూ బాధితుల్ని తిప్పడం సరికాదని మంత్రులు అభిప్రాయపడ్డారు.

కొత్త ప్రాజెక్టులు ఎలా నిర్మించాలి, నిధుల సమీకరణ ఎలా అనే అంశాలపై చర్చించారు. కుప్పం, చిత్తూరుకు అదనంగా నీరిచ్చేందుకు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, యోగి వేమన నుంచి హంద్రీనీవా లింక్ ద్వారా ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. గోదావరి బనకచర్ల అనుసంధానం కోసం వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాల కింద నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు సీఎం తెలిపారు.

చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 85శాతం రిజర్వాయర్లను నింపామన్న చంద్రబాబు తెలిపారు..జగన్ నవరత్నాలు అంటూ ఇచ్చిన హామీల్లో సిపిఎస్ రద్దు, మద్యపాన నిషేధం, రూ.3వేల ఫించన్ అమలు చేయలేదని చంద్రబాబు మండిపడ్డారు. జగన్ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేదని కాని తాము 1వ తేదీనే ఇస్తున్నామని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీని అమలు చేస్తూనే జగన్ విధ్వంసాన్ని సరిచేస్తూ, ఆర్థిక కష్టాలు అధిగమిస్తున్నామన్నారు. కీలక పదవులు కూడా జగన్ ఒకే సామాజికవర్గానికి ఇచ్చాడని విమర్శించారు. ఇప్పుడు రాష్ట్రం నుంచి ఉన్న కేంద్రమంత్రి ఒబిసి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు బిసి, సిఎస్, డీజీపీ, టిటిడి ఇఒ ఇలా అన్ని కీలక పదవుల్లో బిసిలున్నారని వెల్లడించారు. పార్టీ ఎమ్మెల్యేలపై ఫిర్యాదులు వస్తే వారికి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తూ, ప్రజలకు జవాబుదారీలా ఉండేలా కంట్రోల్ చేస్తున్నానని సిఎం వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో ఎవ్వరూ తప్పుడు పోస్టులు పెట్టకుండా చాలావరకూ నియంత్రించగలిగామని చెప్పారు. ఇంకా సమీక్షించుకుని ప్రజలకు ఏది మేలో అదే చేస్తామని స్పష్టం చేశారు. కొన్ని అంశాల్లో శ్రేణుల అభిప్రాయాలు, తన అభిప్రాయాలకు తేడా ఉంటోందని అన్నారు. సమాజానికి హానికరమైన వారిని మాత్రం వదిలేది లేదని తేల్చిచెప్పారు. 1995లో ఫ్యాక్షనిజం, రౌడీయిజం, మతకలహాలను అణచివేసినట్లే ఇప్పుడూ పని చేస్తానని స్పష్టం చేశారు. జగన్ లాగా తాము తప్పులు చేస్తే ప్రజలు అన్ని గమనిస్తూ ఉంటారని వ్యాఖ్యానించారు. దేవాలయాలకు వెళ్లే భక్తులు, ఆర్టీసీ ప్రయాణికులు, ఆసుపత్రులకు వచ్చే రోగుల నుంచి కూడా వారికి అందుతున్న సేవలపై అభిప్రాయం తెలుసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు.. రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లు, ఆర్టీసీ బస్సుల్లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికుల అభిప్రాయాలను వేగంగా తెలుసుకుని తదనుగుణంగా ఆర్టీసీ పనితీరు మెరుగుపరుకోవచ్చన్నారు. బస్సు సమయానికి వచ్చిందా లేదా.? బస్సు డ్రైవర్, కండక్టర్లు, సమాచార, ఇతర సిబ్బంది ప్రవర్తన సంతృప్తిగా ఉందా లేదా అనే దానిపై ఈ క్యూఆర్ కోడ్‌ల ద్వారా అభిప్రాయాన్ని తెలుసుకోవచ్చన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల్లో కూడా క్యూఆర్ కోడ్‌లు ఏర్పాటు చేసి, అక్కడి పరిసరాల పరిశుభ్రత, మౌలికసదుపాయాలు, నిర్ణీత వేళకు దర్శనం, క్యూలైన్ల నిర్వహణ, ప్రసాదాల నాణ్యత ఎలా ఉందనే అంశాలపై భక్తుల నుండి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో కూడా క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి రోగులకు అందే సేవలపై అభిప్రాయ సేకరణ చేయాలన్నారు. ముఖ్యంగా వైద్యులు అందుబాటులో ఉన్నారా, మందులు ఆసుపత్రిలో ఇచ్చారా లేక బయట కొనుగోలు చేశారా, ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అనే ప్రశ్నల ద్వారా అభిప్రాయాలను సేకరించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక్క ఆరోగ్య విభాగానికే ఎప్పుడూ లేనివిధంగా బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించామని, ఆ స్థాయిలోనే ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించాలన్నారు.

# అంతర్గత మార్కులు!

>> 5,5 మార్కులుగా మార్పు చేసింది. దీంతో రాత పరీక్ష వెయిటేజీ పెరిగింది. ఇదే విధానాన్ని కొనసాగించాలా లేదా కొత్త విధానం ఏమైనా తీసుకురావాలా? అనే దానిపై కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం 6 నుంచి 8వ తరగతి వరకు అంతర్గత మార్కులు విధానం ఉంది. ఇక ఆ విధానాన్ని 9,10 తరగతుల్లో కూడా తీసుకురావాలని యోచిస్తోంది. దీని ప్రకారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలను 80 మార్కులకు నిర్వహించనున్నారు. మిగతా 20 మార్కులకు పాఠశాల స్థాయిలో రాసిన పరీక్షలను ప్రామాణికంగా తీసుకుంటారు. రాష్ట్రంలో జాతీయ విద్య పరిశోధన, శిక్షణ మండలి సిలబస్‌ను అమలుచేస్తున్నా వంద మార్కులకే పరీక్షలు పెడుతున్నారు. ఇదే సిలబస్‌తో పరీక్షలు నిర్వహిస్తున్న సిబిఎస్ఇలో అంతర్గత మార్కుల విధానం ఉంది. దీంతో అదే విధానాన్ని తీసుకువచ్చేందుకు పాఠశాల విద్యాశాఖకసరత్తు చేస్తోంది. నిరంతర సమగ్రమూల్యాంకనంవిధానంలో అంతర్గత మార్కుల విధానంఉంది. ప్రైవేటు బడులు ఎక్కువగా మార్కులు వేసుకుంటున్నాయని 2019లో పదోతరగతిలో ఆ విధానాన్ని అప్పటి ప్రభుత్వం రద్దుచేసింది.ఇప్పుడు ఎన్‌సీఈఆర్టీ సిలబస్, సిసిఇ విధానం అమలుచేస్తున్నందను అంతర్గత మార్కులు తీసుకురావాలని భావిస్తోంది.



నేవీ డే లో నావికాదళ విన్యాసాల దృశ్యం

# నేవీ ధైర్య సాహసాలకు హ్యాట్సాఫ్

>> రవాణా కు రక్షణగా నిలిచి ఆర్థిక ప్రగతికి దోహదపడుతోందని అన్నారు. విశాఖ ఆంధ్ర ప్రదేశ్‌కు ఆర్థిక రాజధాని కానుందని, రానున్న రోజుల్లో విశాఖ ఒక మేటి నగరం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో గూగుల్ సంస్థ విశాఖకు రానున్నదని ఆయన తెలియజేశారు.కొద్ది రోజుల్లో భోగాపురం ఎయిర్ పోర్ట్ పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఈ ఏడాది గోదావరి నీళ్ళు అనకాపల్లికి తీసుకొస్తామని, వచ్చే ఏడాది విశాఖకు గోదావరి జలాల అందేలా ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ఇదిలా ఉండగా తొందర్లోనే విశాఖకు మెట్రో రైల్ వస్తుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కాగా కురుసుర, టి.యూ 142 యుద్ధ విమానం మ్యూజియంలను విశాఖలో ఏర్పాటు చేశామని, ఐ.ఎన్.ఎస్.విరాట్‌ను విశాఖకు తెచ్చి ఒక మ్యూజియం చేయాలని ప్రయత్నంచేస్తే అది సాధ్యం కాలేదని మళ్లీ ఆ ప్రయత్నం మొదలు పెడతానని చంద్రబాబు చెప్పారు. తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి రాజేష్ పెంధార్కర్ మాట్లాడుతూ తూర్పు నౌకాదళానికి విశాఖతో విడదీయలేని బంధంఉందని అన్నారు. నౌకాదళంలో సేవలు ముగించుకున్న యుద్ధ విమానాలను మ్యూజియంలో ఉంచామని, వాటికి ఎనలేని ప్రజాదరణ లభిస్తోంది అంటే, నేవీ పట్ల వారికి ఉన్న అభిమానాన్ని చెప్పకనే చెబుతుందని అన్నారు. త్వరలోనే యుహెచ్3హెచ్ హెలికాప్టర్‌కు మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే ప్రజల సందర్శనకు ఈ హెలికాప్టర్ అందుబాటులో ఉంటుందని ఆయన చెప్పారు.

# బీమా విధానంలో ఆరోగ్య సేవలు

>> విధించామని, నోటీసులు జారీ చేశామని చెప్పారు.

కూటమి ప్రభుత్వంలో, వైద్య సేవల కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18500 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4 వేల కోట్లు కేటాయించినట్లు సత్యకుమార్ యాదవ్ చెప్పారు. తమకు చిత్తశుద్ధి లేకపోతే ఈ కేటాయింపులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మాటలు కోటలు దాటాయిగానీ, చేతలు గడప కూడా దాటలేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో ఆరోగ్య శ్రీ కోసం ఐదేళ్లలో ఖర్చు చేసిన మొత్తం రూ.9942 కోట్లు మాత్రమేనని, సగటున సంవత్సరానికి రూ.1,988 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. పైగా, ఆరోగ్య శ్రీ కింద రూ.2,225 కోట్లు బకాయిలను వారసత్వంగా వదిలి వెళ్లారని చెప్పారు. ఆ బకాయిల్లో కూటమి ప్రభుత్వం రూ.1350 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ యాహాంలో 38 లక్షల కుటుంబాలు ఆరోగ్య శ్రీ కింద లబ్ధి పొందాయని, సగటున ఏడాదికి 7.60 కుటుంబాలు లబ్ధి పొందాయన్న మంత్రి, కూటమి హయాంలో జూన్ 06 నుంచి డిసెంబర్ 31 వరకు, కేవలం ఆరు నెలల్లోనే ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 7.61 లక్షల కుటుంబాలు లబ్ధి పొందినట్లు చెప్పారు.

# రేపటి నుంచి చిత్తూరు జిల్లాలో సిఎం పర్యటన

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈనెల 6 నుంచి 8 వరకు చిత్తూరు జిల్లాలో సిఎం పర్యటన సాగనుంది. ఈనెల 6న మధ్యాహ్నం 12 గంటలకు ద్రవిడియన్ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రకృతి వ్యవసాయం విజన్‌లను ప్రారంభిస్తారు. అనంతరం స్వర్ణకుప్పం విజన్ 2029 పై చర్చించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు అగారాం కొత్తపల్లి గ్రామానికి వెళ్లి డ్వాక్రా సంఘాలతో సిఎం మాటామంతి నిర్వహించనున్నారు. 2:30 గంటలకు నడిమూరు గ్రామంలో సౌర విద్యుతీకరణ కార్యక్రమం ప్రారంభం అనంతరం స్థానిక యువతతో ఇష్టాగోష్టిలో పాల్గొంటారు. అనంతరం సిగాల పల్లెకు చంద్రబాబు చేరుకుంటారు. సాయంత్రం 5:30 గంటలకు ద్రవిడియన్ యూనివర్సటీ ఆడిటోరియంలో పార్టీ క్యాడర్‌తో సమావేశం అవుతారు. రాత్రి 7:30 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు బస చేయనున్నారు. 7న ఉదయం 10 గంటలకు కుప్పం టిడిపి ఆఫీసుకు సీఎం చేరుకుంటారు. అక్కడ జన నాయకుడు సెంటర్‌ను సీఎం ప్రారంభిస్తారు. మధ్యహ్నాం 12:30 గంటలకు కంగుండి గ్రామానికి వెళ్లనున్న సీఎం.. శ్యామన్న విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. మధ్యహ్నాం 2 గంటల నుంచి 4:30 గంటల వరకూ మథర్ డెయిరీ, శ్రీజా మహిళా పాల సేకరణదారుల సంస్థను సీఎం చేతుల మీదుగా ప్రారంభంకానుంది. సాయంత్రం 4:45 గంటలకు కుప్పంలోని తమ నివాసానికి చేరుకుంటారు. సాయంత్రం 6 గంటలకు ద్రవిడియన్ యూనివర్సిటీలో అకడమిక్ సెంటర్‌ను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు..అధికారులతో అక్కడే సమావేశం అవనున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/01/2025
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 117089
2nd Prize Rs.7000/- 64796
3rd Prize Rs.3500/-
15567 21129 45634 49656 63612
66535 66821 75836 80008 97764
4th Prize Rs.200/-
0146 1030 1716 1717 2702
3492 4494 6805 7833 8973
5th Prize Rs.100/-
0335 0348 0669 2471 3111
4332 4607 6770 8528 8733
6th Prize Rs.50/-
0051 1440 2535 4841 6448 8569
0061 1480 2585 4905 6688 8715
0079 1548 2605 4906 6813 9193
0170 1669 2697 5004 7291 9259
0183 1731 2897 5116 7310 9379
0367 1860 3008 5322 7356 9415
0451 1911 3163 5331 7378 9464
0549 2089 3386 5408 7577 9576
0701 2156 3410 5972 7648 9611
0782 2167 3536 6018 7697 9681
1036 2188 3763 6049 7815 9688
1123 2248 3949 6054 7892 9749
1146 2440 4267 6137 7910 9824
1178 2464 4458 6170 8373 9888
1246 2498 4518 6254 8386 9914
1285 2522 4550 6260 8429
1333 2529 4781 6368 8437

SINGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 513278
2nd Prize Rs.7000/- 37831
3rd Prize Rs.3500/-
02548 08329 38247 47583 52633
58305 73520 88856 91364 92583
4th Prize Rs.200/-
0418 1398 1655 1857 2164
4721 4738 6093 9586 9664
5th Prize Rs.100/-
1059 1270 1598 1756 2926
3315 3964 4672 7020 9567
6th Prize Rs.50/-
0064 1976 3575 4781 6617 8106
0177 2055 3634 4832 6771 8224
0210 2178 3679 4994 6820 8601
0384 2230 3695 5021 6833 8663
0387 2387 4050 5176 6927 8798
0443 2587 4098 5264 6933 8819
0533 2608 4280 5511 7036 8837
0618 2637 4321 5739 7108 8921
0759 2649 4322 5837 7411 9059
1031 2793 4334 5866 7413 9067
1044 2939 4486 5869 7420 9118
1063 3063 4536 5878 7445 9282
1198 3194 4584 5972 7481 9379
1391 3235 4618 6095 7494 9469
1548 3265 4630 6195 7546 9573
1697 3275 4741 6396 7589
1954 3554 4780 6501 8026

KUIL SERIES Dr No:27
1st Prize Rs.100000/- 949102
2nd Prize Rs.7000/- 54233
3rd Prize Rs.3500/-
01757 20793 26295 36429 50198
55952 72231 81000 81694 84952
4th Prize Rs.200/-
0010 0688 1512 2113 3111
4566 6247 6330 6663 8108
5th Prize Rs.100/-
0376 1756 1877 2850 5732
8030 8313 8517 8871 9186
6th Prize Rs.50/-
0126 2400 3924 5229 6294 8218
0460 2604 3949 5233 6552 8275
0466 2783 4039 5274 6555 8411
0519 2904 4102 5280 6796 8565
0753 2980 4137 5427 6810 8608
0801 3019 4342 5513 7035 8647
0948 3021 4432 5621 7083 8987
1057 3262 4440 5667 7159 9003
1119 3276 4468 5813 7229 9004
1921 3290 4535 5819 7517 9248
1960 3560 4538 5825 7721 9319
1998 3686 4671 5897 7838 9323
2056 3695 4723 5918 7876 9612
2072 3711 4849 5980 7919 9914
2171 3777 4878 6057 8025 9930
2204 3815 5142 6233 8026
2262 3906 5182 6282 8168

ROSA SERIES Dr No:27
1st Prize Rs.100000/- 596630
2nd Prize Rs.7000/- 76993
3rd Prize Rs.3500/-
05565 30558 31666 34510 44329
53827 56486 65611 66953 92847
4th Prize Rs.200/-
0431 4214 4741 7178 7582
8140 8948 8960 9033 9729
5th Prize Rs.100/-
0099 0894 0934 1056 2391
2594 3346 4466 6950 7997
6th Prize Rs.50/-
0076 1879 3423 5256 7024 8757
0086 1883 3566 5314 7204 8800
0093 1913 3603 5428 7251 8843
0128 2217 3622 5475 7301 8890
0505 2231 3629 5480 7543 8924
0578 2366 3682 5488 7754 9096
0678 2370 3710 5491 7762 9244
0708 2386 3712 5773 7839 9246
0750 2388 3847 5835 8000 9254
0860 2616 4144 5896 8070 9281
0954 2757 4177 5897 8211 9319
1001 2910 4405 6150 8234 9375
1113 3014 4457 6248 8421 9432
1233 3111 4686 6280 8439 9508
1318 3270 4771 6609 8486 9937
1741 3316 5067 6750 8511
1768 3342 5227 6853 8676

KUMARAN SERIES Dr No:27
1st Prize Rs.100000/- 625625
2nd Prize Rs.7000/- 66174
3rd Prize Rs.3500/-
02573 09146 20827 26765 51884
58963 75450 80829 89610 89960
4th Prize Rs.200/-
1452 1983 2099 2235 2871
5481 6360 7772 8216 8761
5th Prize Rs.100/-
0763 3605 4188 5359 6116
7418 7567 7580 8000 8748
6th Prize Rs.50/-
0015 1002 3555 5406 7541 8850
0164 1177 3679 5462 7633 9007
0178 1353 3950 5540 7659 9092
0220 1388 4087 5581 7684 9096
0335 1430 4260 5845 7852 9235
0342 2128 4315 5864 7908 9243
0535 2256 4438 5905 7947 9244
0619 2407 4537 5992 8004 9245
0671 2468 4572 6067 8123 9260
0702 2698 4625 6134 8210 9327
0718 2769 4837 6318 8456 9329
0722 2857 5059 6634 8474 9402
0792 2876 5174 6991 8521 9511
0832 3017 5199 7053 8573 9563
0838 3198 5310 7412 8752 9916
0890 3268 5336 7421 8786
0957 3549 5360 7435 8832

VISHNU SERIES Dr No:27
1st Prize Rs.100000/- 253847
2nd Prize Rs.7000/- 57342
3rd Prize Rs.3500/-
21051 24054 26817 61047 61631
63035 70238 77201 77550 81216
4th Prize Rs.200/-
0278 3217 3376 3911 4290
4738 5295 7981 8741 9792
5th Prize Rs.100/-
1450 1583 6321 6531 6594
6957 7405 8932 9928 9946
6th Prize Rs.50/-
0022 2096 3220 4264 6357 8089
0142 2108 3283 4391 6476 8157
0242 2180 3293 4545 6499 8352
0490 2224 3356 4650 6574 8354
0551 2252 3537 4720 6687 8777
0558 2255 3560 4865 6828 8864
0612 2330 3603 4874 6834 8958
0699 2352 3675 5183 7050 9315
0749 2454 3741 5191 7153 9453
0794 2481 3892 5294 7172 9537
1343 2660 3947 5346 7192 9549
1502 2687 4126 5362 7417 9588
1637 2722 4139 5600 7629 9627
1723 2949 4151 6043 7692 9843
1749 2994 4152 6111 7832 9877
1890 3066 4181 6306 8020
1952 3088 4245 6312 8077

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/01/2025
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:27
1st Prize Rs.100000/- 332841
2nd Prize Rs.7000/- 22697
3rd Prize Rs.3500/-
08306 11716 24141 28346 36838
53343 53401 63580 96330 96936
4th Prize Rs.200/-
0136 2762 3725 4871 5288
6304 6379 6568 6893 9042
5th Prize Rs.100/-
0025 0473 0566 5093 5254
5591 7784 8462 8982 9754
6th Prize Rs.50/-
0407 2864 4385 6121 7586 8911
0429 3141 4493 6302 7599 9046
0483 3165 4600 6308 7668 9264
0705 3485 4614 6479 7712 9280
0979 3491 4650 6529 7827 9357
1313 3622 4695 6546 8003 9408
1487 3694 5151 6850 8004 9515
1570 3710 5252 6888 8022 9546
1661 3728 5321 6993 8035 9574
1939 3830 5327 7038 8054 9607
2064 3877 5496 7094 8180 9640
2095 4085 5566 7158 8502 9719
2125 4117 5572 7311 8507 9839
2435 4251 5616 7319 8626 9870
2442 4280 5767 7347 8636 9996
2684 4370 6015 7397 8803
2768 4374 6096 7513 8910

THANGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 764613
2nd Prize Rs.7000/- 64471
3rd Prize Rs.3500/-
13424 17825 23587 23784 31265
46645 48767 57276 66945 82025
4th Prize Rs.200/-
0820 2124 3213 4433 4861
5010 5186 8427 8536 9496
5th Prize Rs.100/-
1590 2816 3954 5198 5916
7378 8563 9317 9506 9839
6th Prize Rs.50/-
0153 1220 2740 4567 6512 8285
0159 1284 2949 4575 6588 8308
0175 1333 3084 4588 6759 8412
0265 1334 3115 4599 6983 8442
0270 1459 3160 4642 7023 8519
0409 1561 3516 4685 7126 8734
0412 1595 3546 4751 7128 8774
0429 1626 3585 5019 7154 9006
0480 1785 3877 5162 7265 9077
0642 1948 3901 5239 7307 9196
0752 2011 4129 5498 7455 9300
0823 2155 4265 5619 7484 9420
0829 2206 4392 5838 7704 9651
0872 2604 4455 5889 7857 9886
1048 2607 4459 6174 8119 9996
1185 2628 4496 6430 8259
1211 2633 4544 6484 8265

ABHLE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 443701
2nd Prize Rs.7000/- 64913
3rd Prize Rs.3500/-
22988 24866 33296 46484 49346
50058 57672 63025 68790 98157
4th Prize Rs.200/-
0637 2757 2799 4303 4780
4867 5018 7214 8071 8721
5th Prize Rs.100/-
0388 1368 1957 2601 4464
5040 7095 8554 8944 9335
6th Prize Rs.50/-
0046 1829 3478 4931 6769 8736
0190 2019 3555 5015 7112 8840
0231 2069 3652 5280 7159 8875
0239 2273 3683 5392 7221 8987
0256 2419 3864 5397 7257 9009
0368 2463 4018 5467 7268 9012
0466 2548 4055 5493 7433 9063
0513 2620 4263 5522 7471 9091
0582 2631 4348 5539 7540 9221
0593 2729 4413 5562 7661 9315
0810 2734 4493 5755 7715 9586
1121 2820 4590 5784 7745 9650
1218 2839 4594 5968 7982 9672
1222 2858 4718 5988 8122 9674
1319 3110 4790 6147 8309 9775
1467 3163 4891 6436 8616
1681 3190 4898 6683 8649

NALLANERAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 871488
2nd Prize Rs.7000/- 65039
3rd Prize Rs.3500/-
01112 01375 05943 48266 48974
51361 54100 66650 89940 96305
4th Prize Rs.200/-
1388 1652 3372 7173 7216
7801 8342 9025 9423 9936
5th Prize Rs.100/-
3001 4295 4830 6102 6981
7302 7727 8782 9215 9815
6th Prize Rs.50/-
0142 1705 3531 5023 6228 8480
0365 1748 3560 5232 6413 8521
0406 1848 3674 5247 6416 8568
0427 1916 3676 5294 6520 8698
0650 1927 3947 5405 6700 8723
0767 1982 4041 5431 7043 8926
0905 2012 4138 5498 7288 8964
1040 2493 4147 5541 7351 9145
1090 2535 4165 5586 7368 9213
1199 2620 4326 5750 7503 9447
1369 2818 4338 5763 7649 9477
1470 2856 4362 5870 7660 9670
1550 2898 4641 5889 7871 9896
1580 3108 4740 5920 8025 9902
1622 3254 4944 5998 8285 9998
1636 3298 4988 6043 8445
1679 3429 5002 6096 8447

SWARNALAXMI SERIES Dr No:27
1st Prize Rs.100000/- 697233
2nd Prize Rs.7000/- 86731
3rd Prize Rs.3500/-
18292 18672 29209 31204 42504
53618 64225 64799 75234 86367
4th Prize Rs.200/-
1154 1306 2995 6150 6745
6789 6796 8591 8746 9707
5th Prize Rs.100/-
2132 2313 3276 4657 4680
4700 4752 5316 7127 8491
6th Prize Rs.50/-
0357 2278 4289 5403 7174 8427
0492 2310 4322 5502 7240 8483
0520 2440 4391 5565 7266 8600
0707 2569 4395 5611 7267 8642
0711 2598 4486 5619 7343 8803
0748 2628 4526 5661 7427 8939
0851 2699 4652 5707 7429 8965
1028 2829 4734 5960 7434 9021
1119 2865 4735 6117 7539 9241
1159 3170 4823 6207 7667 9270
1267 3224 4827 6283 7808 9537
1482 3486 4886 6676 7852 9589
1495 3593 5010 6879 7893 9679
1510 3760 5173 6917 7945 9780
1588 3791 5253 7008 8020 9901
1833 3869 5267 7119 8059
2085 3998 5268 7123 8309

LION SERIES Dr No:27
1st Prize Rs.100000/- 139485
2nd Prize Rs.7000/- 63250
3rd Prize Rs.3500/-
17344 28508 39247 39925 41759
52688 63935 74277 85551 96220
4th Prize Rs.200/-
1671 4144 4874 6422 7041
7377 7541 7739 8765 9206
5th Prize Rs.100/-
0334 1008 4452 4581 4603
6395 7542 7675 7744 8234
6th Prize Rs.50/-
0152 1626 3544 5333 7026 8618
0369 1894 3587 5413 7133 8691
0420 2118 3670 5490 7354 8872
0457 2185 3703 5622 7476 8882
0517 2228 3815 5917 7516 8899
0553 2232 3851 5970 7520 8925
0617 2294 4014 6068 7523 9009
0627 2397 4450 6315 7737 9019
0829 2410 4515 6323 7796 9071
0939 2608 4726 6335 8001 9435
0967 2824 4791 6398 8157 9560
1050 2968 4892 6441 8164 9623
1093 3087 4934 6487 8257 9630
1251 3137 5009 6581 8291 9696
1262 3163 5229 6784 8387 9824
1445 3378 5240 6813 8448
1609 3463 5293 7019 8578

# 2.46 లక్షల ఇళ్ల నిర్మాణం

>> తెలిపారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ - 1.0 పథకం క్రింద 2.46 లక్షల గృహాలు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం క్రింద 21 లక్షల గృహాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంజూరు చేయడం జరిగిందని, వాటిలో చాలా వరకూ పూర్తి చేయడం జరిగిందన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి పథకాలను మరింత మెరుగ్గా అమలు పర్చేందుకు అవసరమైన సూచనలు, సలహాలను అన్ని రాష్ట్రాలకు చెందిన సంబందిత మంత్రులు, ఉన్నతాధికారుల నుండి పొందేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఢిల్లీ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారన్నారు. ఆ సమావేశంలో తాము పాల్గొని గృహనిర్మాణాలు,పేదలకు అందజేత తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. మంత్రి పార్థసారథి మీడియాకు ఈ విషయాలను వివరిస్తూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ - 2.0 పథకం లబ్దిదారులను గుర్తించే విషయంలో కేంద్రం పది పారామీటర్లను తెలియజేస్తూ, వాటి పరిధిలోకి వచ్చిన వారిని ఆటోమేటిక్‌గా అనర్హులుగా ప్రకటించడం జరిగిందన్నారు. అయితే వాటిలో మూడు పారామీటర్లు ప్రస్తుత సామాజిక పరిస్థితులకు విరుద్దంగా ఉన్నాయని, వాటి నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. మూడు నాలుగు చక్రాల వాహనాలు కలిగి ఉన్నవారు, మూడు నాలుగు చక్రాల వాహనాల వ్యవసాయ యంత్ర పరికరాలు కలిగి ఉన్నవారు మరియు రూ.50 వేలు, అంతకు పైబడిన క్రెడిట్ లిమిట్ కలిగిన కిసాన్ క్రెడిట్ కార్డులు కలిగిన వారు గృహ లబ్దిదారులుగా ఎంపిక చేసేందుకు అనర్హులుగా ప్రకటించడం జరిగిందన్నారు. అయితే ఎంతో మంది నిరుపేదలకు పలు ఆర్థిక సంస్థలు అందజేసే ఋణ సహాయంతో ఆటోలు, టాక్సీలను పొంది, వాటినే జీవనాధారంగా తమ జీవితాన్ని కొనిసాగిస్తున్నారన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుపేద రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేయడం జరుగుచున్నదని మరియు నేటి రోజుల్లో ప్రతి కూలీ ఎంతో కష్టపడి రోజుకు రూ.600/ నుండి రూ.1,000/ ల వరకూ కూలీ సొమ్మును సంపాదించుకుంటున్న నేపథ్యంలో రూ.50 వేల క్రెడిట్ లిమిట్ కారణంగా అనర్హులుగా ప్రకటించడం సరికాదని ఆయన తెలిపారు. ఈ మూడు పాయింట్లపై మినహాయింపు ఇవ్వాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిని కోరినట్లు తెలిపారు.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ - 2.0 పథకం క్రింద 2014 లో ప్రకటించిన యూనిట్ కాస్టు రూ.1.20 లక్షలనే ఇప్పటికీ కొనసాగించడం జరుగుచున్నదని, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నిర్ణీత యూనిట్ కాస్టుతో గృహ నిర్మాణాలు ఎంతో కష్టమని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఈ యూనిట్ కాస్టును పెంచాలని ఆయన కోరారు. రాష్ట్రంలో దాదాపు 25 లక్షల మందికి లబ్దిచేకూర్చే విధంగా 11 వేల లే అవుట్లను నిర్మించడం జరుగుచున్నదని, ఆ లే అవుట్లలో రోడ్లు, త్రాగు నీరు తదితర మౌలిక వసతుల కల్పనకు అదనంగా నిధులను కేంద్రం మంజూరు చేయాలని ఆయన కోరారు.

# విజయసాయికి ఇడి నోటీసులు

>> వేశాలు జరుగుతున్నాయని.. అందుకే తాను విచారణకు హాజరుకాలేనని తెలిపారు. ఇక అనారోగ్య కారణాలతో విచారణకు రాలేనట్టు విక్రాంత్ రెడ్డి తెలుపగా ప్రస్తుత పరిస్థితుల్లో విచారణకు రాలేనని శరత్ చంద్రారెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ఇడి మరోసారి నోటీసులు జారీ చేసింది.

ఇక ఈ కేసులో అరబిందో రియాల్టీ అండ్ ఇంఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ బలవంతంగా వాటాలు లాగేసుకుందని ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. దీంతో ఆ సంస్థ డైరెక్టర్లను విచారించేందుకు ఇడి సిద్ధమవుతుంది. తదుపరి చర్యలను ముమ్మరం చేసే దిశగా చర్యలు తీసుకుంటుంది. ఇక ఈ కేసులో ఎపి సిఐడి సైతం తన చర్యలు ముమ్మరం చేసింది. విచారణకు హాజరు కావాలని చంద్ర రెడ్డికి ఇప్పటికే ఎపి సిఐడి నోటీసులు ఇచ్చింది. కాకినాడ పోర్ట్ లోని రూ.2,500 కోట్ల విలువైన వాటాలను రూ.494 కోట్లకు, కాకినాడ సెజ్‌లోని రూ.1,109 కోట్ల విలువైన వాటాలను రూ.12 కోట్లకు బలవంతంగా అరబిందో సంస్థకు బదలాయించుకున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి.

ఈ కేసులో ప్రధాన పాత్రధారిగా ఉన్న కర్నాటి వెంకటేశ్వరరావు.. కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని వాటాలను కొట్టేసేందుకు మాజీ సిఎం జగన్ పక్కా ప్రణాళిక రూపొందించారని ఆరోపిస్తూ సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఈ ప్రణాళికను విక్రాంత్‌రెడ్డి, శరత్‌చంద్రారెడ్డి అమలు చేశారని.. అందులో భాగంగా కేఎస్‌పీఎల్‌లో స్పెషల్ ఆడిట్ చేయించారని పేర్కొన్నారు. లేని ఆదాయం ఉన్నట్లు తప్పుడు దస్త్రాలు సైతం సృష్టించారని తెలిపారు. కేఎస్‌పీఎల్ ప్రభుత్వానికి రూ.965.65 కోట్ల వాటా చెల్లించాలంటూ ఆడిట్ సంస్థతో నివేదిక ఇప్పించారని.. వాటా కొనుగోలు ఒప్పందాలపై మోసపూరితంగా సంతకాలు చేయించుకున్నారని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 05-01-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి రా.8.15
పూర్వాభాద్ర రా.8.17
వర్జ్యం : తె.5.24 - 0.6.56
దు.సా.4.21-5.05
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.00-6.50
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** మీ జీవిత భాగస్వామితో చర్చించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు.

**వృషభం :** వృత్తి, ఉద్యోగాలపరంగా పురోగతిని సాధించడానికి మార్గాలను అన్వేషిస్తారు.

**మిథునం:** మీకు గౌరవ ప్రతిష్ఠలు పెంపొందుతాయి. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**కర్కాటకం:** మీ క్రింద పనిచేసే సహోద్యోగుల విషయాలలో మీ దృష్టిని కేంద్రీకరించవలసి ఉంటుంది.

**సింహం:** ఎన్ని విఘ్నాలు ఎదురైనా ఒక ముఖ్య విషయంలో మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారు.

**కన్య :** మీలో నున్న నైతిక ధర్మం మీకు మరింత ఆత్మతృప్తిని ఇస్తుంది. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**తుల :** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. నిరాడంబరంగా వ్యవహరిస్తారు.

**వృశ్చికం:** ఆత్మస్థైర్యం, మనోబలం చెక్కు చెదరవు సెంటిమెంట్ వస్తుభద్రత పట్ల జాగ్రత్తలు అవసరం.

**ధనుస్సు:** ఆర్థిక వ్యవహారాలలో ముడిపడిన పనులను ఈరోజు వాయిదా వేయడం ఉత్తమం.

**మకరం:** మీరు చేయాలనుకున్న పనులు పూర్తి చేసే వరకు ఇతరులకు చెప్పకండి.

**కుంభం:** నిందను మోయడం కన్నా కొండను మోయడం తేలికని భావిస్తారు. శుభవార్తలు వింటారు.

**మీనం :** పిల్లల విద్యా విషయాలపైన దృష్టిని కేంద్రీకరించండి. మంచి రోజుల కోసం వేచి ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

5-1Pg3exHMNWJQE.qxd:5-1Pg3exHMNWJQE.qxd 1/1/02 7:19 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం
fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

5-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 338 పేజీలు: 14 వెల: 8.00

ప్రముఖ అణుశాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం కన్నుమూత
బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు, ఆరుగురి మృతి 4లో



# త్వరలోనే 'తల్లికి వందనం'

## వచ్చే విద్యాసంవత్సరం నాటికి మెగా డిఎస్సీ నిర్వహణ

## నేరుగా కళాశాలలకే ఫీజు రీయింబర్స్‌మెంట్: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలోపే 'తల్లికివందనం' సొమ్ములు సంబంధిత ఖాతాల్లో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ మేరకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. 'ఎక్' వేదికగా సిఎం చంద్రబాబు ఈ పథకంతో పాటు పలు అంశాలపై కీలక సమాచారాన్ని వెల్లడించారు. 'తల్లికి వందనం' కార్యక్రమాన్ని ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా అమలు చేస్తామని ఆయన చెప్పారు. ఎన్నికల హామీ మేరకు ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం ఇస్తామన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నేరుగా కళాశాలలకు చెల్లించాలని నిర్ణయించినందున విద్యార్థుల చదువుకు ఇబ్బంది కలగకుండా కలెక్టర్లకు బాధ్యత అప్పగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. హాజరు శాతం ఆధారంగా వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోపు తల్లికి వందనం ఇవ్వాలని సిఎం ఆదేశించామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోపు మెగా డిఎస్సీలో ప్రకటించిన ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని అధికారులకు నిర్దేశించినట్లు తెలిపారు. ఒక్కో పథకంపై అధ్యయనం చేస్తూ వాటిని అమలు చేస్తున్నామన్నారు. ఏ పథకాన్ని నిర్లక్ష్యం చేసేది లేదన్నారు.

పిఎం కిసాన్ పథకం నిధులు విడుదల చేయగానే రాష్ట్ర వాటాగా రూ.10 వేలు జోడించి అన్నదాత సుఖీభవ సాయం అందిస్తామన్నారు. ఆ దిశలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. త్వరలో ఈ నిధులు రైతుల ఖాతాలకు జమచేస్తామన్నారు. గత ప్రభుత్వ పాపాలతో ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా ఒక్కొక్కటిగా ఎన్నికల హామీలన్నింటినీ ఈ ఏడాది అమల్లోకి తెస్తామని వెల్లడించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తంచేసిన సిఎం మంత్రివర్గ ఉప >>2

# విద్యావ్యవస్థకు పూర్వ వైభవం



విజయవాడలో శనివారం మధ్యాహ్న భోజనపథకం ప్రారంభించి విద్యార్థులతో పంక్తి భోజనం చేస్తున్న మంత్రి లోకేష్

## విజయవాడలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకం ప్రారంభించిన మంత్రి లోకేష్

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులు బాగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలి. రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చే దిశగా కృషి చేస్తున్నామని విద్యా మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. బాగా చదువుకుంటే మంచి ఉద్యోగం వస్తుందని తద్వారా మీ కుటుంబాన్ని బాగా చూసుకోవచ్చు. తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావడం మీ చేతుల్లోనే ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభమైంది. విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఈ పథకాన్ని విద్యాశాఖ మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ క్రమంలోనే కళాశాలలో కెమిస్ట్రీ, ఫిజిక్స్ ల్యాబ్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థుల పుస్తకాలు పరిశీలించిన లోకేష్ పలు ప్రశ్నలు అడిగారు. మీలో ఒక్కడిగా తనను భావించి ఏం చేస్తే బాగుంటుందో సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. జీవితమనే పరీక్షను జయించటమే విద్యార్థులకు అసలైన సవాల్ కావాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. విద్యార్థులు పరీక్షలకోసం జీవితాల్ని పణంగా పెట్టొద్దని ఆయన పిలుపునిచ్చారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం హామీ ఎన్నికల ముందు ఇవ్వకపోయినా అమలు చేశామని తెలిపారు. తాము రోడ్లు బాగుచేస్తున్నాం కాబట్టే ఇప్పుడు పులివెందుల ఎమ్మెల్యే రోడ్డెక్కుతానంటున్నాడని ఎద్దేవాచేశారు. ప్రభుత్వ కళాశాలల్లో ప్రజల్లో నమ్మకాన్ని పెంచి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌తో విద్యావ్యవస్థకు గత వైభవం తెస్తామని లోకేశ్ స్పష్టంచేశారు. విద్యార్థులకు ఈ సమయం ఎంతో కీలక దశని మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి చెడు వ్యసనాలకు ఇప్పటి నుంచే దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ వాతావరణం మీ పరిసరాల్లో ఎక్కడ ఉన్నా వెంటనే ప్రభుత్వాన్ని అప్రమత్తం చేయాలని లోకేశ్ వివరించారు.

మంగళగిరిలో 2019లో నేను ఓడిపోయాను. పట్టుదలతో మంగళగిరిలో రికార్డుస్థాయి మెజారిటీతో గెలిచాను. జీవితంలో గెలుపు ఓటములు సహజం. పరీక్షలు తప్పినందుకే చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. విద్యార్థులు ధైర్యంతో ముందడుగు వేయాలి. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా >>2



# టవర్ల రాజధాని!

## రూ. 5814 కోట్లకు చేరిన టెండర్లు

## రూ. 594 కోట్ల వ్యయంతో భారీ ప్రభుత్వ కాంప్లెక్స్‌లు

**అమరావతి, జనవరి 4 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అభివృద్ధికి ముందే సంక్రాంతి వచ్చింది. ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో రాజధాని అభివృద్ధికి మహర్దశ పట్టింది. తాజాగా శనివారం రాజధానిలో గెజిటెడ్ అధికారులకు, నాలుగో తరగతి ఉద్యోగులకు 27 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మించేందుకు 594.94 కోట్ల వ్యయంతో సిఆర్డిఏ టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గత నాలుగు రోజుల్లో సిఆర్‌డిఏ 5814.70 వ్యయంతో రాజధాని అభివృద్ధికి టెండర్లు పిలిచినట్లయింది. రాష్ట్ర రాజధానిలో జోన్ 1ఎ లో 448.32 కోట్లు, జోన్ 1బిలో 588.02 కోట్లు, జోన్ 2ఎలో 542.84 కోట్లు, జోన్ 2బి లో 542.84 కోట్లు,జోన్ 3ఎ లో 505.53 కోట్లు, జోన్ 3బిలో 420.65 కోట్లు, జోన్ 5బిలో 603.14కోట్లు, జోన్ 5డి లో 603.65 కోట్లతో రాజధాని గ్రామాలైన నేలపాడు, కొండూరు రాజుపాలెం, రాయపాడు, నేలపాడు, శాఖ మూరు, నెక్కల్లు, తుళ్లూరు, అనంతవరం గ్రామాలలో అభివృద్ధి పనులు జరగ >>2

## ఏప్రిల్ నుంచి బీమా విధానంలో

# ఆరోగ్య సేవలు



### ప్రతి కుటుంబానికి రూ. 2,500 ప్రీమియం ప్రభుత్వం చెల్లింపు

### నగదురహిత చికిత్సలో హైబ్రిడ్ విధానం: రాష్ట్ర వైద్య మంత్రి సత్యకుమార్

**విజయవాడ, జనవరి4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏప్రిల్ 1 నుంచి బీమా విధానంలో ఆరోగ్య సేవలు కొనసాగుతాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పునరుద్ఘాటించారు. ఆరోగ్యశ్రీ కార్యక్రమం ఎక్కడికి పోలేదని ఎన్టీఆర్ వైద్య సేవపేరుతో మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా రూపాంతరం చెందినట్లు తెలిపారు. ఇకపై ఆరోగ్యసేవలు నగదు రహిత చికిత్సల్లో హైబ్రిడ్ విధానం అమలవుతుందన్నారు. దీనివల్ల, 1 కోటి 43 లక్షల కుటుంబాల్లోని 4 కోట్ల 30 లక్షల మంది పేదలకు ఉచితంగా రూ.25 లక్షల వరకు వైద్య సాయం అందుతుందని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు, ఎన్టీఆర్ వైద్య సేవ అధికారిణీ డాక్టర్ మంజులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎపిలో కూడా హైబ్రిడ్ మోడ్ తీసుకొచ్చినట్లు తెలిపారు. వైద్య సేవల్లో 90 శాతం క్లెయిమ్స్ రూ.2.5 లక్షల లోపే ఉంటున్నాయని చెప్పిన మంత్రి, రూ.2.5 లక్షల వరకు బీమా సంస్థలు, ఆపై రూ.25 లక్షల వరకు ట్రస్ట్ భరించేలా నిర్ణయించామన్నారు.

**ముందుగానే ప్రీమియం చెల్లింపు వల్ల మెరుగైన సేవలు**

1.43 కోట్ల కుటుంబాలకు ముందుగానే ప్రీమియం చెల్లించి కూటమి ప్రభుత్వం పేదలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు వైద్య సేవలు అందించిన తర్వాత ఆసుపత్రులకు బిల్లులు చెల్లించేవాళ్లని, ముందుగానే బీమా ప్రీమియం చెల్లించడంవల్ల నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లులు పెండింగ్‌లో ఉంటాయన్న భయం కూడా ఉండదన్నారు. ప్రస్తుతం ప్రిఆథరైజేషన్ కోసం 24 గంటలు పడుతోందని, దీనిని 6గంటలకు కుదించేలా బీమా కంపెనీలతో మాట్లాడినట్లు వెల్లడించారు.

**కృత్రిమ మేధ సాయంతో జవాబుదారీతనం**

గత ప్రభుత్వ హయాంలో, ఆసుపత్రుల్లో అనేక రకాల మోసాలు జరిగాయన్న మంత్రి, ఈసారి ఆ అవకాశం ఇవ్వకుండా, కృత్రిమ మేథ సాయంతో ఆసుపత్రుల్లో జవాబుదారీతనం పెంచుతాన్నారు. గత ప్రభుత్వంలో, అక్రమాలు చేసిన ఆసుపత్రులకు ఐదేళ్లలో రూ.16 కోట్ల పెనాల్టీలు వేసి కనీసం 1శాతం రికవరీకూడా చేయలేదన్న మంత్రి, ప్రస్తుతం రూ.22.70 కోట్ల జరిమానాలు >>2

# నేవీ ధైర్య సాహసాలకు హ్యాట్సాఫ్

## వారి సేవలను ఎంత కీర్తించినా తక్కువే: సిఎం చంద్రబాబు

## మనవడు దేవాన్ష్‌తో కలిసి నేవీ డే వేడుకలు తిలకించిన సిఎం




శనివారం విశాఖలో జరిగిన నేవీ డే వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న సిఎం చంద్రబాబు



వేడుకల్లో హెలికాప్టర్ విన్యాసాల దృశ్యం

**విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త:** భారత నౌకాదళ ధైర్యసహసాలు అత్యద్భుతమైనవని, వారి సేవలను ఎంత కీర్తించినా తక్కువేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం విశాఖలో జరిగిన నేవీ డేలో చంద్రబాబు నాయుడు అతని సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ తో కలిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపెన్ డెమో స్టేజి మీద నుంచి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తాను విశాఖకు అనేకసార్లు వచ్చానని, కానీ ఈ పర్యటన జీవితంలో మరిచిపోలేనిదని అన్నారు. తూర్పు నౌకాదళం నిర్వహించిన ఆపరేషన్ డెమో విజయవంతమైందని అన్నారు. 1971 యూత్ సమయంలో తూర్పు నౌకాదళం ముఖ్య భూమిక పోషించిందని చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హుద్‌హుద్ సమయంలో నౌకాదళ సిబ్బంది అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. తూర్పు నావికా దళం సముద్ర >>2

# విజయసాయికి ఇడి నోటీసులు

## 6వ తేదీన విచారణకు హాజరవ్వాలని ఆదేశం

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ హయాంలో కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులపై ఇడి ఉచ్చు బిగిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఎంపీ వైవి సుబ్బారెడ్డి తనయుడు వై. విక్రాంత్‌రెడ్డి, వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఆయన అల్లుడి సోదరుడు శరత్ చంద్రారెడ్డి, విజయసాయిరెడ్డి నామినీ సంస్థగా చెప్పుకొస్తున్న పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్‌పీ ప్రతినిధులకు సైతం ఇడి ఇటీవలే నోటీసులు జారీ చేసింది. పలు కారణాలతో వీరంతా విచారణకు హాజరుకాకపోవటంతో మరోసారి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి ఇడి నోటీసులు పంపింది. కాకినాడ సీ పోర్టు లిమిటెడ్, కాకినాడ సెజ్ లోని వాటాలను బలవంతంగా లాగేసుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి. ఇడి మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 6 తేదీన ఇడి కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని పేర్కొంది. అయితే ఇప్పటికే ఇడి ఈ కేసులో నోటీసులు జారీ చేయగా పలు కారణాలతో విచారణకు రాలేమంటూ విజయసాయిరెడ్డి తెలిపారు. గత నెలలో పంపిన నోటీసులకు ప్రస్తుతం పార్లమెంటు సమా >>2

## 9,10 తరగతుల్లో

# అంతర్గత మార్కులు!

## వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు

**విజయవాడ జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి తొమ్మిది, పదో తరగతి పరీక్షల్లో అంతర్గత మార్కుల విధానం తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.. ప్రస్తుతం వంద మార్కులకు నిర్వహిస్తున్న పరీక్షలను 80 మార్కులకు కుదిస్తారు. మిగతా 20 అంతర్గత మార్కులుగా ఉంటాయి. అంతర్గత మార్కులను ప్రైవేటు పాఠశాలలు ఇష్టారాజ్యంగా వేసుకోకుండా ఉండేందుకు పకడ్బందీ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఫార్మెటివ్ పరీక్షల విధానంలో మార్పు చేసి, రాతపరీక్షకు మార్కులు పెంచింది. ఫార్మెటివ్-3 వరకు రాత పరీక్ష 20, ప్రాజెక్టుకు 10, తరగతిలో విద్యార్థి స్పందనలకు 10, నోటుబుక్స్ ఇతరత్ర వాటికి 10 మార్కులు చొప్పు ఉండేవి. ఇప్పుడు వీటిని వరుసగా 35,5, >>2

# 2.46 లక్షల ఇళ్ల నిర్మాణం

## 'ప్రధాని ఆవాస్ యోజన గ్రామీణ్' కింద లబ్ధిదారులను గుర్తిస్తున్నాం

## ఆవాస్ యోజన లబ్ధిదారుల గుర్తింపులో 10 పారామీటర్లు పాటిస్తున్నట్లు మంత్రి పార్థసారథి వెల్లడి

## అర్బన్ పథకం కింద 21 లక్షల ఇళ్లు మంజూరు

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని నిరుపేదలు అందరికీ వచ్చే ఐదేళ్లలో శాశ్వత గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబు నాయుడు కృషిచేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ఆ ఆశయ సాధనకు అనుగుణంగా లబ్దిదారుల ఎంపికలో కొన్ని మినహాయింపులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ - 2.0 పథకం క్రింద 2024-25 నుండి 2028-29 మధ్యకాలంలో దాదాపు 2.00 కోట్లకు పైబడి గృహాలను రాష్ట్రంలో నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెల్పిందని, అందుకు అర్హులైన లబ్దిదారులను గుర్తించే కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంనుండి అర్హులైన లబ్దిదారులను గుర్తించేందుకు ఇంజనీరింగ్ సహాయకులుగా ఇప్పటికే 14,298 మంది సర్వేయర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని, 13,101 మంది సర్వేయర్ల ఇకెవైసి సర్వేను కూడా పూర్తి చేయడం జరిగిందని >>2



మంత్రి పార్థసారథి

5-1Pg7.qxd:5-1Pg7.qxd 1/1/02 7:32 AM Page 1



# గ్రామాల అభివృద్ధిని విస్మరించిన గత ప్రభుత్వాలు

## ఢిల్లీసదస్సులో ప్రధాని నరేంద్రమోడీ



**న్యూఢిల్లీ, జనవరి 4:** దేశ అభివృద్ధికి గ్రామసీమలే పట్టుకొమ్మలని అలాంటి గ్రామాల అభివృద్ధిని గతంలోని ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ ఒబిసిలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందని వాపోయారు. సమాజంలో ఎన్నిమార్పులు వస్తున్నా గ్రామాలకు పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేసారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలుప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని అన్నారు.

సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్తశక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగంచేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషిచేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతంచేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచదేశాలు అనుమానం వ్యక్తంచేసాయని, కానీ తమ ప్రభుత్వం సంక్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని తెలిపారు.

గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలిమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు మౌలిక వసతులు అందిస్తున్నామని మోడీ తెలిపారు. పీఎం కిసాన్‌పథకం కింద కేంద్రం రైతులకు రూ.3 లక్షలకోట్ల ఆర్థికసాయం అందిస్తోందన్నారు. తమ ప్రభుత్వంచేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతంనుంచి ఐదుశాతానికి తగ్గిందని తెలిపారు.



## బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు

### ఆరుగురి మృతి, ఏడుగురికి తీవ్ర గాయాలు

**చెన్నై, జనవరి 4:** తమిళనాడులోని విరుద్‌నగర్‌జిల్లాలో భారీ పేలుడుసంభవించింది. సత్తూరు సమీపంలోపి బాణాసంచా తయారీ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు సంభవించి ఆరుగురు కార్మికులు మృతిచెందారు. మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పటాకుల పేలుడు ధాటికి కార్మికులు కొన్ని మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. సమీపంలోని ఆరు ఇళ్లు ధ్వంసం అయ్యాయి. ఘటనా స్థలానికిచేరుకున్న పోలీ సులు సహాయక చర్యలుచేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ముగ్గురి మృతదేహాలను వెలికి తీసామన్నారు. గత ఏడాది అక్టోబరులో కూడా తిరువూరు జిల్లాలోని ఒక పటాకుల గోడౌన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. వారిలో తొమ్మిదినెలల చిన్నారి కూడా ఉంది. మరో నలుగురు తీవ్రంగా గాయ పడ్డారు. పేలుడుధాటికి పది ఇళ్లకుపైగా ధ్వంసం అయ్యాయి. పేలుడు శబ్దానికి ప్రజలు భయంతోపరుగులుతీసారు.

## అప్పుడే పని మొదలుపెట్టిన స్పేడెక్స్ ఉపగ్రహాలు



స్పేడెక్స్ ఉపగ్రహాలు తీసిన సెల్ఫీ ఫొటో

**శ్రీహరికోట (తడ), జనవరి 4 ప్రభాతవార్త:** అంతరిక్షంలో ఒకదానికొకటి అనుసంధానం కాక ముందే స్పేడెక్స్ ఉపగ్రహాలు తన పనితీరు ప్రారంభించాయి. సెల్ఫీ వీడియో తీసి అంతరిక్ష రహస్యాలను ఇస్రో శాస్త్రవేత్తలకు అందించాయి. ఈ వీడియో ప్రస్తుతం ఇస్రో అధికారిక ఎక్స్‌లో పలువురు చూసి స్పేడెక్స్ పనితీరును ప్రశంసిస్తున్నారు. గతనెల 30న పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ద్వారా రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కొంచెం దూరపు కక్ష్యలో ఉన్న ఈ ఉపగ్రహాలు ఈ నెల 7 తర్వాత క్రమేణా ఒక్కచోటికి చేరాల్సి ఉంది. అంతకుముందే ఇవి తమ పనితీరును ప్రారంభించి వీడియో సందేశం అందించాయి.

# రష్యా నుంచి 1,358 మంది ఉక్రెయిన్ పౌరుల విడుదల

**కీవ్, జనవరి 4:** ఉక్రెయిన్-రష్యాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక విషయాలు వెల్లడించారు. తమ దేశానికి చెందిన 1,358 మంది సైనికులు, పౌరులు రష్యా నుంచి సురక్షితంగా తిరిగొచ్చారని తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

'2024లో రష్యన్ చెర నుంచి 1,358 మంది సైనికులు, పౌరులను సురక్షితంగా తిరిగి తీసుకొచ్చాము. ఇందుకు మా సైనికుల బృందం తీవ్రంగా శ్రమించింది. 2025లోనూ ఇలాంటి శుభవార్తలు వినాలని ఉంది' అని జెలెన్‌స్కీ రాసుకొచ్చారు. ఈ సందర్భంగా రష్యాతో యుద్ధం ముగియాలనే తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

2022 ప్రారంభం నుంచి రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం నడుస్తోంది. ఈ ఘర్షణల నేపథ్యంలో కీవ్‌లో 39వేల మంది పౌరులు



ప్రాణాలు కోల్పోవడమో, గాయపడటమో జరిగిందని ఐరాసలోని ఉక్రెయిన్ మానవతావాద సమన్వయకర్త మథియాస్ ష్మాలే గతంలో పేర్కొన్నారు. అంతేకాక 3,400 కంటే ఎక్కువ పాఠశాలలు, ఆస్పత్రులు దెబ్బతిన్నాయన్నారు. 10 మిలియన్ల మంది పౌరులు తమ ఇళ్లను వీడినట్లు వెల్లడించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో ఉత్తరకొరియా సైనికులు మాస్కో తరఫున పోరాడుతున్నారు. తొలుత వీరికి ప్రత్యేక శిక్షణ ఇప్పించి యుద్ధరంగంలోకి దింపినప్పటికీ.. భాష సమస్య కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కీవ్ బలగాల చేతుల్లో హతమవుతున్నారని కథనాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌లోని మౌలిక సదుపాయాలపై భారీ దాడులు చేస్తోంది. క్రిస్మస్ పర్వదినాన కూడా కీవ్‌లోని పలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని రష్యా దళాలు విరుచుకుపడ్డాయి. కొత్త సంవత్సరం వేళ ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసింది. కాగా.. రష్యా దాడుల్లో తమ దేశంలోని దాదాపు సగం మౌలిక సదుపాయాలు నాశనమైనట్లు అధికారులు తెలిపారు.

## అణుశాస్త్రవేత్త చిదంబరం కన్నుమూత



**ముంబయి, జనవరి 4:** ప్రముఖ అణుశాస్త్రవేత్త డాక్టర్ రాజగోపాల చిదంబరం (88) కన్నుమూసారు. గత కొన్నిరోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ముంబయిలోని జసలోక్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. పోఖ్రాన్ అణుపరీక్షల్లో ఆయన కీలక పాత్రపోషించారు. చెన్నైలో జన్మించినరాజగోపాల చిదంబరం మద్రాస్ వర్సిటీ నుంచి ఫిజిక్స్‌తో బిఎస్సీ పూర్తిచేసారు. 1962లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌నుంచి పిహెచ్‌డి సాధించారు. 1974లో జరిపిన పోఖ్రాన్‌వన్ అంటే ఆపరేషన్‌స్మైలింగ్ బుద్ధ, 1998లో నిర్వహించిన పోఖ్రాన్2 వంటి ఆపరేషన్‌శక్తి అణుపరీక్షల్లో కీలకంగాపనిచేసారు.

ఈ రెండుపరీక్షల్లో పాలుపంచుకున్న అణుశాస్త్రవేత్తగా రాజగోపాల చిదంబరం అరుదైన ఘనత సాధించారు. బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డైరెక్టర్‌గా వ్యవహరించినరాజగోపాల చిదంబరం అణుశక్తి కమిషన్‌కు ఛైర్మన్‌గాను సేవలందించారు. ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం 1975లో పద్మశ్రీ, 1999లో పద్మవిభూషణ్ పురస్కారాలతో సత్కరించింది. రాజగోపాల మృతిపై ప్రధానిమోడీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. ఈ దేశం మొత్తం ఆయనకు ఎంతో రుణపడి ఉంటుందని, ఆయన సేవలు రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకమని ప్రధాని అన్నారు.

శాస్త్రవేత్త మరణం పట్ల ఎపి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు విచారం వ్యక్తం చేసారు. దేశ అణుశక్తి విభాగానికినాయకత్వం వహించి ఆయుధ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ప్రముఖ అణుశాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం మరణం విచారకరమని, దేశం నిర్వ హించిన రెండు అణుపరీక్షల్లో ఆయన పాత్ర చిరస్మరణీయం అని చెబుతూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలుపుతూ సీఎం చంద్రబాబుప్రకటన విడుదలచేసారు.

## ఇస్రో మరో ఘనత

### రోబోటిక్ ఆర్మ్ పరీక్ష సక్సెస్

**శ్రీహరికోట (తడ), జనవరి 4 ప్రభాతవార్త:** గత నెల 30న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన పిఎస్ఎల్వి-సి60 రాకెట్లోని పోయం పరీక్ష విజయవంతంగా నిర్వహించారు. నాలుగవ దశ ఏర్పాటు చేసుకున్న ఈ ప్లాట్‌ఫారంలో రోబోటిక్ ఆర్మ్‌ను విజయవంతంగా పరీక్షించినట్లు ఇస్రో శనివారం ప్రకటించింది. అంతరిక్షంలో మన దేశం తొలిసారి రోబోటిక్ ఆర్మ్‌ను ఈ నాలుగవ దశలో ఉపయోగించారు. భూకేంద్రాల నుంచి దీన్ని పరీక్షించారు. భవిష్యత్ ప్రయోగాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మొత్తం 34 నిమిషాల పాటు ఈ పరీక్ష నిర్వహించినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు.

## ప్రతిజ్ఞలో కమలాహారిస్ తడబాటు.. నెట్టింట

**వాషింగ్టన్, జనవరి 4:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ ఓడిపోయిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా కాంగ్రెస్ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన విధేయత ప్రతిజ్ఞలో హారిస్ తడబడ్డారు. ఇందుకు సంబంధించిన విడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీంతో ఆమెపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 119వ కాంగ్రెస్ ప్రారంభం సందర్భంగా సభ్యులు విధేయ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రతిజ్ఞలో 'నేను యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా జెండాకు విధేయత చూపుతాను' అని అభ్యర్థులు వ్యాఖ్యానించాలి. అయితే, హారిస్ జెండాను విస్మరించి ప్రతిజ్ఞ చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన విడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు



కొడుతోంది. ఈ క్రమంలోనే పలువురు నెటిజన్లు హారిస్ తీరుపై విమర్శలు చేస్తున్నారు. కమలా హారిస్ విధేయత ప్రతిజ్ఞను సలాడ్ చేసేశారని ఒకరు కామెంట్ చేయగా.. 'సెనేట్ ఫ్లోర్‌లో విధేయత ప్రతిజ్ఞను తప్పుగు పలికి హారిస్ దేశాన్ని అవమానించారు' అని మరొకరు రాసుకొచ్చారు. 'చరిత్రలో అత్యల్ప ఐక్యూ కలిగిన అధ్యక్ష అభ్యర్థి కమలాహారిస్' అని మరో నెటిజన్ విమర్శించారు.

ఇదిలా ఉండగా.. కమలాహారిస్‌కు సంబంధించిన మరో విడియో సైతం వైరల్‌గా మారింది. అందులో సెనేట్‌లో కొత్తగా ఎన్నికైన సభ్యులతో కమలాహారిస్ ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న అమెరికాకు కాబోయే ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఇతర సభ్యులతో కలిసి నవ్వుతూ కనిపించారు.

ఈ సందర్భంగా అధ్యక్ష ఎన్నికల్లో ఆమె ఓడిపోయిన విషయాన్ని గుర్తుచేస్తూ.. 'అమెరికా ఓ బుల్లెట్‌ను తప్పించుకుంది' అని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచార బృందం మాజీ సహాయకుడు చెస్టర్ టామ్ వ్యాఖ్యానించారు. ఇది నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది.

## గప్‌చుప్‌గా.. కోటీశ్వరుడు

**చెన్నై:** ఏదో అనుకుంటాం కానీ... ఇప్పుడు పానీపూరీకి గిరాకీ పెరిగింది. పానీపూరీ విక్రేతకూ ఓ బిజినెస్ మేన్ హోదా వచ్చేసింది. ఆయన ఎవరో కాదు తమిళనాడుకు చెందిన ఒక మామూలు సాదా సీదా పానీ పూరీ వ్యాపారి. ఏదో 'గప్ చుప్'గా పానీపూరి అమ్ముకుని బతికేస్తున్నాడని అనుకుంటుంటాం. ఆయనకు ఈ ఏడాది వచ్చిన యుపిఐ చెల్లింపులు వచ్చాక కానీ అతని సత్తా తెలియలేదు. ఏడాదికి రెజర్ పే, ఫోన్ పే ద్వారా 40 లక్షల చెల్లింపులు పొందారని జిఎస్‌టి అధికారులు గుర్తించారు. గత మూడేళ్ల సంపాదన చూసి వామ్మో! గప్ చిప్‌ల మహిమ అనుకున్నారో ఏమో..ఒక్క నోటీసు పంపారు. పానీపూరీతో ఏకంగా కోటీశ్వరులు అవ్వవచ్చని ఆ లెక్కలే తేల్చి చెబుతున్నాయి. ఈ బిజినెస్ ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.40,11,019 టర్నోవర్‌ను జీఎస్టీ అధికారులు గుర్తించారు. చట్ట ప్రకారం జీఎస్టీ తప్పనిసరి చేస్తే ఏదైనా ఒక ఎంటిటీ కనిష్ట మొత్తం కన్నా ఇది రెండు రెట్లు ఎక్కువ. డిసెంబరు 17, 2024 నాటి నోటీసుల ప్రకారం ఆ విక్రేతను వ్యక్తిగతంగా హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఆయన అమ్మిన గప్ చుప్‌ల లెక్క తేలుస్తారన్నమాట. ఇవన్నీ చూస్తే పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసినా రాని సంపాదనతో హాయిగా బతికేయచ్చన్నమాట. పానీపూరీ వ్యాపారా! మజాకానా!?

## మరోసారి అమెరికా హౌస్ స్పీకర్‌గా మైక్ జాన్సన్ ఎన్నిక

**వాషింగ్టన్, జనవరి 4:** అమెరికా ప్రతినిధుల సభ స్పీకరుగా మైక్ జాన్సన్ మరోసారి ఎన్నికయ్యారు. అగ్ర రాజ్యానికి కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మైక్‌కు పూర్తి మద్దతిచ్చారు. అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ పదవికి శుక్రవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున మైక్‌కు అనుకూలంగా 218 ఓట్లు పోలయ్యాయి. వ్యతిరేకంగా 215 ఓట్లు పడ్డాయి. దాదాపు రెండు గంటలపాటు ఎన్నికల ప్రక్రియ ఉత్కంఠగా సాగింది. ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు సైతం ఆయనకే మద్దతుగా ఓటు వేశారు. అయితే తాను వారికి ఎలాంటి ముందస్తు హామీలు ఇవ్వలేదని మైక్ తెలిపారు. 'ఇది నా జీవితంలో దక్కిన గొప్ప గౌరవం. మన దేశ చరిత్రలో ఇది ఒక చిరస్మరణీయ సమయం' అని ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాత స్పీకర్‌గా ఆయన ప్రమాణస్వీకారం చేశారు.

## కేజ్రీవాల్‌పై బిజెపి నుంచి మాజీ ఎంపి పోటీ!



**న్యూఢిల్లీ, జనవరి 4:** దేశ రాజధాని ఢిల్లీలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూలు ప్రకటించనప్పటికీ రాజకీయ వేడిమాత్రం రాజుకుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు అభ్యర్థుల పేర్లను ఖరారుచేస్తున్నాయి. తాజాగా భారతీయ జనతాపార్టీ ఢిల్లీ ఎన్నికలకు అభ్యర్థుల తొలి జాబితాను విడుదలచేసింది. ఆప్‌జాతీయ కన్వీనర్ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీని బరిలోకి దింపింది. తొలిజాబితాలో 29 స్థానాలకు బిజెపి అభ్యర్థులను ప్రకటించింది. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి మాజీ ఎంపి పర్వేశ్‌శర్మ పేరును ఖరారుచేసింది. ఇదేస్థానంనుంచి ఆప్ నేత కేజ్రీవాల్ పోటీచేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ కూడా ఈ స్థానానికి మాజీ సిఎం షీలా దీక్షిత్‌కుమారుడు సందీప్‌దీక్షిత్ పేరును ప్రకటించింది. దీనితో ఈసారి ఎన్నికల్లోన్యూఢిల్లీ నియోజకవర్గపోరు ఆసక్తిగా మారింది. ఢిల్లీ మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడైన పర్వేశ్ వర్మ 2014నుంచి 2024వరకూ పశ్చిమ ఢిల్లీనుంచి లోక్‌సభ సభ్యుడిగా కొనసాగారు. 2019 ఎన్నికల్లో ఆయన రికార్డుస్థాయిలో 5.78 లక్షలఓట్లమెజార్టీతో గెలుపొందారు. ఢిల్లీచరిత్రలో ఒక లోక్‌సభ అభ్యర్థి సాధించిన అత్యధిక మెజార్టీ ఇదే కావడం విశేషం. ఇక ఢిల్లీసీఎం అతిశికి పోటీగా కల్కాజీ స్థానంనుంచి మరో మాజీ ఎంపి రమేశ్‌బిధూడీని నిలిపింది. ఇటీవలే ఆమ్ ఆద్మీపార్టీనుంచి బిజెపిలోచేరిన మాజీ మంత్రికైలాశ్ గెహ్లోత్‌కు ఈ ఎన్నికల్లో టికెట్ దక్కింది. బిజ్వాసన్‌నుంచి ఆయన పోటీచేస్తున్నట్లు బిజెపి వెల్లడించింది.

ఢిల్లీ కాంగ్రెస్ మాజీ చీఫ్ అరవింద్ సింగ్లీలవ్లీ కూడా గత ఏడాది కమలంపార్టీలోచేరారు. 70 శాసనసభ స్థానాలున్న ఢిల్లీప్రస్తుత అసెంబ్లీ గడువు ఈ ఏడాది ఫిబ్రవరితో ముగియనుంది. మరికొన్ని రోజుల్లో ఈసీ ఎన్నికల షెడ్యూలు ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే ఆమ్ ఆద్మీపార్టీ మొత్తం అభ్యర్థులపేర్లను ఖరారు చేసింది. కాంగ్రెస్‌కూడా కొంతమందిని ప్రకటించింది.

## పికె నిరవధిక దీక్ష, పక్కనే ఆయన లగ్జరీ వాన్!



**పాట్నా,జనవరి 4:** బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త జన్‌సురాజ్‌పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్‌కిశోర్ ఆమరణ నిరాహార దీక్షచేస్తున్న సంగతి తెలిసిందే. పాట్నాలోని గాంధీ మైదాన్‌లో మహాత్ముడి విగ్రహం వద్ద ఈ నిరసన చేస్తున్నారు. ఈ సమయంలో అక్కడ ఒక లగ్జరీవ్యాన్ కనిపించింది. ఆ వ్యాన్ ప్రశాంత్ కిశోర్‌కు చెందినదే. అందులో ఏసీ, కిచెన్, బెడ్రూం వంటి సకల సదుపాయాలున్నాయి. కోట్లరూపాయల విలువైన వాహనం వేదిక పక్కనే ఉండటంతో నెట్టింట్లో పలు వ్యాఖ్యలు వెల్లువలా వచ్చాయి. రాజకీయ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. దీనిపై జన్‌సురాజ్ పార్టీ ప్రతినిధి స్పందిస్తూ ఆ వ్యాన్ అక్కడ ఉండటం అసలు సమస్య కానేకాదని, ఇక్కడ పట్టించుకోవాల్సిన అంశంవిద్యార్థుల భవిష్యత్తు అని అన్నారు. పీకే ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకే ఆవ్యాన్‌ను మధ్యలోకి లాగుతున్నారన్నారు. గతనెల 13న నిర్వహించిన బిపిఎస్సీ కంబైన్డ్ కాంపిటీటివ్‌పరీక్షప్రశ్నాపత్రం లీకైనట్లుఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన కొనసాగిస్తున్నారు. పరీక్షను రద్దుచేసి కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్‌చేస్తున్నారు. పరీక్షను రద్దుచేసే ప్రసక్తేలేదని అధికారులు కూడా తెగేసి చెప్పారు. దీనితో అభ్యర్థులు తమ ఆందోళనలను ఉధృతంచేయడంతో ప్రశాంత్ కిశోర్‌కూడా వారికి మద్దతుగానిలిచారు. విద్యార్థుల సమస్య పరిష్కారం అయేనయవరకూ తన నిరసన కొనసాగుతుందనిప్రశాంత్‌కిశోర్ స్పష్టం చేసారు.

## డల్లాస్ షాపులో అగ్నిప్రమాదం

### 579కిపైగా జంతువుల దుర్మరణం

**డల్లాస్(అమెరికా), జనవరి 4:** అమెరికాలోని వాయవ్య డల్లాస్‌ప్రాంతంలో ఉన్న ఒక షాపింగ్‌సెంటర్‌లోజరిగిన అగ్నిప్రమాదంలో సుమారు 579 జంతువులు చనిపోయినట్లు తేలింది. ప్లాజా లాటినా బజార్‌లోజరిగిన ఈప్రమాదంలో జంతువుల మరణాలన్నీ కూడా దట్టమైన పొగ కారణంగా ఊపిరాడక చనిపోయినట్లు అధికారులు తెలిపారు.

ఒక పెంపుడు జాగిలాల స్టోర్‌లో వీటిని ఉంచారు. చిన్న చిన్న పక్షులు, చిన్నపాటి కోడిపెట్టలు, రెండుశునకాలు, మరో రెండు పిల్లులు కూడా వీటిలో ఉన్నాయని డల్లాస్ అగ్నిమాపక అధికారి రాబర్ట్ బోర్స్ తెలిపారు. వీటిలో కొన్నింటిని రక్షించామని ఎక్కువ సంఖ్యలో చనిపోయా యన్నారు. ఈ పొగ పెంపుడు శునకాల షాపులోకి రాకపోవడంవల్ల మరికొంతప్రమాదం తప్పిందన్నారు.

# తప్పులతడకలుగా వచ్చిన నీటిబిల్లులన్నీ రద్దుచేస్తాం

## ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలకు కేజ్రీవాల్ మరో హామీ

**న్యూఢిల్లీ, జనవరి 4:** ఢిల్లీప్రజలకు ఆప్ ప్రభుత్వం అందించిన జీరో నీటిబిల్లుల స్థానంలోప్రజలకు వేలు లక్షల్లో మంచినీటి బిల్లులు పంపించారని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇలాంటి లోపాలతో వచ్చిన బిల్లులన్నింటినీ రద్దుచేస్తామని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరో హామీ ఇచ్చారు. ఢిల్లీలోని సుమారు 12 లక్షలకుటుంబాలకు తాము జీరో నీటిబిల్లులు జారీచేసామని, ప్రజలందరూ ఎంతో సంతోషించారని,సురక్షిత మంచినీటిని సాధించుకున్నారని, అయితే తాను జైలుకువెళ్లిన తర్వాత అధికారయంత్రాంగంలో మార్పులు వచ్చాయని, వేలాది కుటుంబాలకు వేలు లక్షల్లో బిల్లులు పంపించినట్లు తనకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని,అధికారంలోకి వచ్చీరాగానే ఇలాంటి తప్పుడు మంచినీటిబిల్లులు అన్నింటినీరద్దుచేస్తామని కేజ్రీవాల్‌ప్రకటించారు. ఇలా తప్పులు తడకలుగా వచ్చిన నీటిబిల్లులను చెల్లించవద్దని ఆయన ఢిల్లీ వాసులకు పిలుపునిచ్చారు. పదేళ్లప్రగతిని ఆధారంగానే మేం మళ్లీ ఓట్లు అడుగుతున్నామని, ఢిల్లీవాసులు ఎలాంటి తప్పుడు మంచినీటిబిల్లులకు జవాబుదారీ కాదని ఆయన అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు రోజులు సమీపిస్తున్నకొద్దీ ఆప్ బిజెపిలమధ్య మాటలయుద్ధం పెరుగుతోంది. సాక్షాత్తూ ప్రధాన మంత్రి కూడా ఆప్‌పై పరోక్ష విమర్శలుచేస్తే అందుకు ప్రతిగా ఆమ్ ఆద్మీ అధినేత కూడా ఘాటైన విమర్శలుచేసారు. ఢిల్లీలో ఎన్నికల ప్రచారం ముమ్మరంచేస్తున్న కేజ్రీవాల్ ప్రతిపక్షాల ఐక్యత, కాంగ్రెస్ పార్టీ వైఖరిపైనా తీవ్రస్థాయిలో విమర్శలుచేసారు. కాంగ్రెస్ పార్టీ అయితే పూర్తిగా ప్రజలతో డిస్కనెక్ట్ అయిపోయిందని, ప్రజాసమస్యలపై ప్రధాన దృష్టిపెట్టాలన్న ధ్యాస ఆ పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్, బిజెపిలు ఒక కూటమిగా ఏర్పాటయితే శ్రేయస్కరమని, ఈ రెండుపార్టీలుకూడా ఓటర్లలో ప్రాధాన్యతను కోల్పోయాయన్నారు. బిజెపికి ఢిల్లీలో ఆప్ వచ్చిందని, ఎందుకంటే ఇప్పటికీ ఆపార్టీకి ఢిల్లీలో సిఎం అభ్యర్థి కరువ య్యారని ఎద్దేవాచేసారు. ఇదిలా ఉంటే కేజ్రీవాల్ నివాసం వద్ద మహిళలునిరసనలు తెలిపారు. పంజాబ్ నుంచివచ్చిన ఈమహిళలు ఆప్ ఆధ్వ ర్యంలోని పంజాబ్‌ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. అంత కాకుండా అదే హామీతో ఇపుడు ఢిల్లీలో మహిళల ఓట్లు లోబరుచుకోవాలని చూస్తోందంటూ నినాదాలు చేసారు. పంజాబ్‌ఎన్నికల్లో ఆప్ మహి ళలకు నెలవారీ రూ.2100ఆర్థికసాయం ఇస్తామని ప్రకటించారు. ఇపుడు ఢిల్లీలో కూడా అదే హామీని అమలుచేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు.

## వివిధ రంగాల ప్రముఖులకు అత్యున్నత పౌరపురస్కారాలు

**వాషింగ్టన్, జనవరి 4:** అమెరికా దేశ అత్యున్నత పౌరపురస్కారం ది ప్రెసిడెన్షియల్‌మెడల్ ఆఫ్ ఫ్రీడమ్‌కు ఎంపికయిన వారి జాబితాను అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ విడుదల చేసారు. ఈ జాబితాలో అమెరికా విదేశాంగశాఖ మాజీ మంత్రి హిల్లరీ క్లింటన్; స్టార్ ఫుట్‌బాలర్ దిగ్గజంలియోనెల్‌మెస్సీ, ప్రముఖ బిలియనీర్ జార్జి సోరోస్‌లతో మొత్తం 19 మందిపేర్లు ఉన్నాయి. వీరంతా అమెరికా ఉన్నతికి ప్రపంచ శాంతికోసం వారివారం రంగాల్లో విశేష కృషిచేసారని బైడెన్ ఈసంద ర్భంగా కొనియాడారు. ప్రముఖ అమెరికన్ హంగేరీ జాతీయుడు జార్జ్‌సోరోస్ ప్రపంచ కుబేరుల్లో ఒకరు. అత్యంత విజయవంతమైన ఇన్వెస్టర్‌గా ఎదిగారు. ప్రజాస్వామ్యం పారద ర్శకత, భావప్రకటనా స్వేచ్ఛనుప్రోత్సహించే వ్యక్తులు సంస్థలకు నిధులు అందిస్తున్నారు. ఓపెన్ సొసైటీ ఫౌండేషన్స్ ద్వారా మానవ హక్కుల పరిరక్షణకోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రస్తుతం 70కిపైగా దేశాల్లో ఈసంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు సమా చారం. బరాక్ ఒబామా, హిల్లరీ క్లింటన్, జో బైడెన్ విధానాలకు ఆయన మద్దతిస్తారు. ట్రంప్ జిన్‌పింగ్ వంటివారితోపాటు భారతప్రధాని నరేంద్రమోడీపైనా జార్జ్‌సోరోస్ విమర్శలు చేసారు. 2023లో ఆదానిగ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని అమెరికా పెట్టుబడుల పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక స్టాక్ మార్కెట్లను కుదిపేసింది. దానిపై సోరోస్ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వివాదాస్పదమయ్యాయి. ఆదాని వ్యవహారం భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు దారితీస్తుందని చేసిన వ్యాఖ్యలను బిజెపి ఇతర పార్టీలు తీవ్రంగా ఖండించాయి. అర్జెంటీనాకు చెందిన ఫుట్‌బాల్ ఆటగాడు లియోనెల్ మెస్సీ స్టార్ ఆటగాడు., బరాక్ ఒబామా అధ్యక్షుడుగా ఉన్న సమయంలో హిల్లరీక్లింటన్ విదేశాంగమంత్రిగా బాధ్యతలునిర్వర్తించారు.

# తెలుగులో ఉత్తర్వుల నిర్ణయానికి ప్రపంచ తెలుగు రచయితల సంఘం హర్షం

**విజయవాడ జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్ని ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలు, ఉత్తర్వులూ ఇకనుండి తెలుగులో ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయిస్తూ ఆదేశాలివ్వటం పట్ల ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు డాక్టర్ జి.వి పూర్ణచందు హర్షం ప్రకటించారు. ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభల వేదిక విజ్ఞాపనను మన్నిస్తూ మహాసభలు జరిగిన మూడు రోజులకే ప్రభుత్వం సానుకూలంగా స్పందించటం గర్వకారణంగా ఉందన్నారు. నిన్నటి మహాసభలు మొత్తం 18 తీర్మానాలు చేసింది. వాటిలో పాలనాపరంగా చేపట్టవలసిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు సహకరిస్తామని రాష్ట్రమంత్రులు కందుల దుర్గేష్ సత్యప్రకాశ్ యాదవ్ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# ఉద్యోగుల మంచి కాంక్షించే ప్రభుత్వం మాది: మంత్రి సవిత



మంత్రి సవితను సత్కరిస్తున్న బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**విజయవాడ, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల సంక్షేమంతో పాటు వాళ్ల మంచి కోరుకునే ప్రభుత్వం తమదని రాష్ట్ర బీసీ, ఈ డబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏపీ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తుంటారన్నారు. 2014లో రాష్ట్రం విడిపోయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా ఉద్యోగులకు సీఎం చంద్రబాబు నాయుడు 43 శాతం ఫిట్ మెంట్ ఇచ్చారన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఉద్యోగులకు షెల్టర్ వంటి సౌకర్యాలు కల్పించారన్నారు. తరువాతవచ్చిన జగన్ ఉద్యోగులకు అన్ని విధాలా అన్యాయం చేశారన్నారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవితను ఏపీ బీసీ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్వీఆర్ విఠల్, ఆ సంఘ ప్రతినిధులు పామర్తి ఏసురాజు ప్రసాద్ శ్రీని వాసరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## 7న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం: విఐపి బ్రేక్‌దర్శనాలు రద్దు

**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం 7వతేదీ మంగళవారం ఉదయం నిర్వహిస్తు న్నారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆనందనిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహద్వారంవరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనం తరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివే దనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. రేపు సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.

## పాదాలమండపం శ్రీవేంకటేశ్వరునికి వెండి ఆభరణాలు విరాళం

**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో శనివారంరోజు టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు తిరుపతి అలిపిరిలోని పాదాలమండపంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి వెండి ఆభరణాలు విరాళమిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేబుల్‌టివి ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా తయారుచేయించిన సుమారు 5లక్షలు రూపాయులు విలువైన వెండి పాదుకలు, వెండి కిరీటం, వరద హస్తం, కఠి హస్తం మరికొన్ని ఆభరణాలను ఛైర్మన్ నాయుడు చేతుల మీదుగా టిటిడి ఆలయానికి అందించారు. ఈ సందర్భంగా అలిపిరి పాదాలమండపంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు



దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ గౌతమి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## వైకుంఠ ద్వార దర్శనానికి విస్తృతంగా ఏర్పాట్లు

### భక్తులు టోకెన్లు అందుకోవాలి: టిటిడి ఛైర్మన్ నాయుడు

**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జనవరి 10వ తేదీ నుండి 19వరకు పదిరోజులు పాటు తెరచివుంచే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు. భక్తులు పదిరోజులు సంయమనంతో ,ప్రశాంతంగా మూలవిరాట్టుతో బాటు వైకుంఠద్వార దర్శనం చేసుకోవాలని కోరారు. తిరుమలలో ఆలయంతోబాటు మాఢ వీధుల్లో సకల సౌకర్యాలు కల్పించామని, భక్తులు చలికి,వానకు ఇబ్బంది లేకుండా జర్మన్‌షెడ్లు నిర్మించడం జరిగిందన్నారు. సామాన్యభక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పించేందుకు తిరుపతిలోని 9చోట్ల 90 కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు 9వతేదీ ఉదయం 5గంటలకు జారీచేస్తారన్నారు. ఈ టోకెన్లు కౌంటర్ల వద్ద భక్తులకు సౌకర్యాలు, ఏర్పాట్లపై శనివారం ఉదయం తిరుపతిలోని రామచంద్రపుష్కరిణి వద్ద ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధికారులతో కలసి పరిశీలించారు. టోకెన్లు జారీచేసే అన్ని ప్రాంతాల్లో భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, క్యూలైన్ల



నిర్వహణ వంటివి చేపట్టారన్నారు. భక్తులు కూడా ప్రశాంతంగా టోకెన్లు అందుకోవాలని, తోపులాట, రద్దీతో ఉన్నచోటునుండి ముందుకు కదలడం చేయొద్దన్నారు. ప్రవేశ,నిష్క్రమణ మార్గాలను ఆయన గమనించారు. అనంతరం కౌంటర్లు నిర్వహణ, క్యూలైన్ల నియంత్రణను ఆయన జెఇఒ గౌతమి నుండి అడిగి తెలుసుకున్నారు. ఛైర్మన్ నాయుడుతోబాటు టిటిడి జెఇఒ గౌతమి, సిఇ సత్యనారాయణ, సివిఎస్ఒ శ్రీధర్,శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, నగరపాలకసంస్థ కమిషనర్ మౌర్య,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, డిఎస్పీలు జొన్నలగడ్డ వెంకటనారాయణ, ప్రసాద్, రామకృష్ణ మాచారి, టిటిడి సిబ్బంది పాల్గొన్నారు.

## సంప్రదాయదుస్తుల్లో శ్రీవారిసేవలో జాన్వీకపూర్

**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** బాలీవుడ్ నటి జాన్వీకపూర్ అచ్చతెలుగు ఆడపడచులా సాంప్రదాయదుస్తులు ధరించి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం ఆమె తన స్నేహితులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకుని, కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన జాన్వీని చూడటానికి, సెల్ఫీలు తీసుకునేందుకు



అభిమానులు, భక్తులు ఆసక్తిచూపినా ఆమె ముందుకు కదిలారు.

# విశిష్ట వ్యక్తుల జాబితాలో అనిల్‌చంద్ర పునేఠా



**శ్రీకాకుళం, జనవరి 4 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పూర్వ కలెక్టర్‌గా నంద్ఘో ర్ఘకాలం పనిచేసి విశిష్ట మైన సేవలం దించిన అనిల్ చంద్ర పునేఠా ఉత్త రాఖండ్ రాష్ట్రం నుంచి ప్రచురితమైన ప్రఖ్యాత హిల్ మెయిల్ సంచిక ప్రచురించిన 50 మంది విశిష్ట వ్యక్తుల జాబితాలో 41వ వ్యక్తిగా స్థానం సంపాదిం చుకున్నారు. ఈ ఎంపిక చేసిన 50 మంది విశిష్ట వ్యక్తులు భారత దేశంలో వివిధ రంగాలకు చెందిన వివిధ ప్రాంతాల వారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంతో పాటు భారతదేశానికి వీరంతా ఎనలేని సేవలందించినట్లు సంచిక పేర్కొంది. ప్రచురిం చిన 50 మంది జాబితాలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దాస్ ప్రథమస్థానంలో ఉండగా అనిల్ చంద్ర పునేఠా 41వ స్థానంలో వున్నారు. పునేఠా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా దాదాపు మూడున్నరేళ్లపాటు విశేషమైన సేవలందించారు. మారుమూల ప్రాంతాల్లో కూడా పునేఠా పేరు తెలియని వారుండరంటే అతిశ యోక్తి కాదు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఉన్నతమైన పదవులు నిర్వర్తిం చిన పునేఠా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, అనంతరం ఉత్తరాఖండ్ రాష్ట్రంలో సమాచార హక్కు చీఫ్ కమీషనర్‌గా గణనీయ మైన సేవలందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పునేఠాను విజిలెన్స్ కమిషనర్‌గా ఎంపిక య్యారు. భవిష్యత్తులో పునేఠా మరిన్ని ఉన్నత స్థానాలు పొందగలరని డెప్యూటీ కలెక్టర్ బి.దయానిధి, విశ్రాంత జెసి పి.రజనీకాం తరావు, ఇంటాక్ ప్రతినిధి కె.విజి రాధా ప్రసాద్ తదితరులు ఆకాక్షించారు.

# 'నవమల్లెతీగ' ఆవిష్కరణ

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** నవమల్లెతీగ సాహిత్య మాసపత్రిక తొలిసంచిక ఆవిష్కరణ విజయవాడ, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ పుస్తక మహోత్సవం 125వ స్టాలులో జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, యేమినేని వెంకటరమణ, సుప్రసిద్ధకవి బంగారాజు కంఠ, 64 కళలు డాట్ కామ్ సంపాదకులు కళాసాగర్, చిత్రకారులు ఉప్పరాపల్లి వేణుగోపాల్, రచయిత డా వి.శ్యామ్, సంపాదకుడు కలిమిశ్రీ పాల్గొన్నారు. అలాగే సాహితీవేత్తల కోసం రైటర్స్ కార్నర్ పేరుతో ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతో సాహితీవేత్తల్లో ఉత్సాహం కనిపిస్తుంది.అయితే ఈసారి పుస్తక మహోత్సవం లో వస్త్రదుకాణాలు కూడా వుండటంతో పుస్తకప్రియులు కాస్త గుర్రుగానే ఉన్నారు.

# కూటమి నేతలపై 420 కేసులు పెట్టాలి

## వైఎస్సార్సీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల



**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసిన కూటమి నేతలపై 420 కేసులు పెట్టాలని వైయస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల డిమాండ్ చేశారు. హామీల అమలులో విఫలమైన చంద్రబాబు రాష్ట్రంలోని మహిళలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. తాడేపల్లి వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అధికారం కోసం ప్రజలను నమ్మించి నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వ నయవంచనను భరించే స్థితిలో మహిళలు లేరని అన్నారు. ఎన్డీఏ కూటమి ఎన్నికల వాగ్దాన పత్రాన్ని ఆమె మీడియాకు ప్రదర్శించారు. ఎన్నికల సమయంలో అధికారమే పరమావధిగా చంద్రబాబు అమలు చేయలేని హామీలతో ప్రజలను నమ్మించాడు. రాజకీయాలలో శుష్కవాగ్ధానాలు చేయకూడదు అనే విషయాన్ని ఏనాడు చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరుతో పెద్ద ఎత్తున బ్రాండింగ్ చేసుకున్నారు. పవన్ కళ్యాణ్ తో సహా కూటమి నేతలు ఈ హామీలను ఒక పేపర్ లో రాసి, సంతకాలు చేసి మరీ ప్రజలకు వాగ్దానం చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత వీటి ఊసే లేదు. ఆరోజు మీరు పెట్టిన సంతకాల విలువ ఇదేనా? అని ఆమె అన్నారు.

# 6న రాయగడ రైల్వే డివిజన్ ప్రారంభం

## డివిజనల్ కార్యాలయానికి ప్రధానిచే శంకుస్థాపన

**గుంతకల్లు రైల్వే,జనవరి 4,ప్రభాతవార్త:** దాదాపు 130సం॥ల వాల్తేరు డివిజన్ భవితవ్యం నేడు ప్రశ్నార్థకమైంది. వాల్తేరు(విశాఖ)రైల్వే డివిజన్‌ను కుదించి,తూర్పు తీర రైల్వేజోన్‌లో కొత్తగా రాయగడ రైల్వే డివిజన్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 6న రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రారంభిం చనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను రైల్వే శాఖ రాయగడ రైల్వే స్టేడియంలో నిర్వహించేందుకు తూర్పుతీర రైల్వే అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రాయగడ డివిజన్ ఏర్పాటు వెనుక : ఆగ్నేయ రైల్వేజోన్‌లోని వాల్తేరు డివిజన్‌ను 2003ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చిన రైల్వే పునర్ వ్యవస్థీకరణలో భువనేశ్వర్ కేంద్రంగా ఏర్పడిన తూర్పుతీర రైల్వే జోన్‌లో 1106రూట్ కి.మీ గల విశాఖ డివిజన్‌ను విలీనం చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం-2014,చాప్టర్-8,సెక్షన్ 13 మేరకు విశాఖపట్నం కేంద్రం దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు 2019ఫిబ్రవరిలో నాటి రైల్వే మంత్రి పియూష్ గోయల్ 2019ఫిబ్రవరి 27న ప్రకటన చేశారు. దురదృష్టం ఏమిటంటే భారతీయ రైల్వే చరిత్రలో ఎన్నడూ,ఎక్కడా లేని విధంగా ఒక డివిజన్(విశాఖ)ను రద్దు చేసి(రెండుగా విభజించి)ఒడిశా ప్రాంతంతో కొత్తగా రాయగడ డివిజన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు అధికార వర్గాల సమాచారం. దీంతో తూర్పు తీర రైల్వే జోన్ పరిధిలో కొత్తగా ఏర్పడబోయే రాయగడ డివిజన్‌లో విశాఖ డివిజన్ పరిధిలోని 541కి.మీలు ఖుర్దారోడ్ డివిజన్‌కు చెందిన మరో 114రూట్ కి.మీలతో కలిపి రాయగడ డివిజన్ ఏర్పాటు కానుంది. విశాఖ డివిజన్‌లో ఇక మిగిలిన 450రూట్ కి.మీను దక్షిణ కోస్తా రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో విలీనం చేసి విశాఖ రైల్వే డివిజన్‌ను పూర్తిగా ఎత్తివేయాలని(రద్దు) చేయాలనేది రైల్వే పాలకుల నిర్ణయంగా తెలుస్తోంది. రాయగడ డివిజన్‌లో సాధా రణ పరిపాలన విభాగంలో రెండు సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ పోస్టులతో పాటు మరో 37అధికారుల పోస్టులు కొత్తగా అవసరం కానున్నాయి. సిబ ్బందిని ఆప్షన్స్, బదిలీల రూపంలో సర్దుబాటు చేసుకోవచ్చు. మొత్తానికి డివిజనల్ హెడ్‌క్వార్టర్స్‌లేని రైల్వే జోనల్ కేంద్రంగా విశాఖ రైల్వే చరిత్రలో ఎక్కనుంది.

# హంపి విజయం తెలుగుజాతికి గర్వకారణం

## శాప్ ఛైర్మన్ రవినాయుడు

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ మహిళా చెస్ విజేత, తెలుగుతేజం కోనేరు హంపి కొలనుకొండలోని ఆమె నివా సంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత డిసెంబర్ 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకూ న్యూయార్క్‌లోని వాల్‌స్ట్రీ ట్‌లో జరిగిన వరల్డ్ ర్యాపిడ్ ఉమెన్ చెస్ ఛాంపియన్‌షిప్2024లో కోనేరు హంపిప్రపంచ విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ ఆమెను కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రపంచ మహిళా చెస్ విజేతగా నిలిచి తెలుగుజాతి కీర్తిప్రతిష్టతలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేశారని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి యువ తకు స్ఫూర్తిని వ్వాలని కోరుతూ శాప్ తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనం తరం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్పోర్ట్స్ పాలసీలను శాప్ ఛైర్మన్ ఆమెకు వివ రించారు. ఏపీ క్రీడాభివృద్ధికి మీ సూచనలు, సల హాలు అందజేయాలని ఆయన ఆకాం క్షించారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పం దిస్తూ త్వరలోనే సీఎం చంద్రబాబు నాయుడుని కలుస్తానని, ఏపీ క్రీడాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

# విద్యలో నం.1 నా ఆకాంక్ష

## స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



శనివారం నర్సీపట్నం కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని నప్రారంభిస్తున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**నర్సీపట్నం, జనవరి 4, ప్రభాతవార్త:** ఎడ్యుకేషన్‌లో ఆంధ్రా నెంబర్ వన్‌గా ఉండాలన్నది నా కోరిక అని రాష్ట్ర స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. రాష్ట్రా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో నర్సీపట్నం యువకులుండాలి నర్సీపట్నం ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించిన అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ సమక్షంలో ఈ పథకానికి రూపకల్పన చేసి విషయాన్ని గుర్తు చేశారు. ఈ పథకం పేరును ఆంధ్రా అన్నపూర్ణగా పేరు గాంచిన డొక్కా సీతమ్మ పేరు మీద పెట్టినందుకు ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రాంలోని 475 జూనియర్ కాలేజీలలో 1.48లక్షల మంది విద్యార్థులు ఈ పథకంతో లబ్దిపొందుతుండగా పథకం నిర్వహణకు యేడాదికి రూ.85 కోట్ల వ్యయమవుతుందని తెలిపారు. ప్రారంభ దశలో ఇబ్బందులు ఉండవచ్చని వాటిని పరిష్కరించే దుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కాలేజీల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ హాయాంలో మంజూరు చేసిన ప్రాజెక్టులను గుర్తుచేసుకున్నారు. మహిళలకు ప్రత్యేకంగా భీమునిపట్నంలో ఏర్పాటు చేసిన పాడేరు పాలిటెక్నిక్ కళాశాల అంశాలను ప్రస్తావించారు. ఉగాది పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో జరపాలని చంద్రబాబు కోరిన విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, ప్రిన్సిపాల్ పద్మావతి జనసేన నియోజకవర్గం ఇంచార్జి సూర్యచంద్ర 28వవార్డు కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆటోను ఢీకొన్న ఆర్టీసి బస్సు

## భార్య భర్తలు మృతి

**సంగం (నెల్లూరు), జనవరి 4, ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం వద్ద వేకోజామున ఆర్టీసి బస్సు ఆటోని ఢీకున్న సంఘటనలో భార్యభర్తలు మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్ఐ రాజేష్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

అనసూయనగర్‌కి చెందిన వెంకటశేషయ్య మృతి చెందాడు. భార్య వరలక్ష్మి నెల్లూరులోకి చికిత్స పొందుతు మృతి చెందింది. అనసూయనగర్ నుండి సంగంకి ఆటోలో కూరగాయలు వేసుకొని వెళుతుండగా ఆత్మకూరు వైపు నుండి వస్తున్న ఆర్టీసు బస్సు పొగమంచులో కనబడక ఆటోను ఢీకొనడంతో వెంకట శేషయ్య అక్కడిక్కడే మృతి చెందాడు.

భార్య వరలక్ష్మిని నెల్లూరు వైద్యశాలకు తరలించగా ఆమె అక్కడ వైద్యం పొందుతు మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బ్యాడ్మింటన్‌లో ఆంధ్రప్రదేశ ఆణిముత్యాలు

## జాతీయ టోర్నీలో రన్నర్స్‌గా కవలలు యఘశ్రీ, యఘదత్



తల్లిదండ్రులతో యఘ శ్రీ, యఘ దత్

**హిందూపురం, జనవరి 4 ప్రభాతవార్త:** పట్టుదల, కఠిన శిక్షణతో 13 ఏళ్ల బాల్య వయసులోనే నేషనల్ లెవెల్ బాడ్మింటన్ క్రీడలో సత్తా చాటి హిందూపురానికే కాకుండా యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టారు కవల లైన యఘ శ్రీ, యఘదత్. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త డి.వి. రాందాస్, పద్మావ తమ్మల ఏకైక కుమారుడు డి.ఆర్. వెంకటేష్, అశ్విని దంపతులకు కవల పిల్లలైన యఘ శ్రీ, యఘ దత్ స్థానిక లోటస్ విద్యా సంస్థలో 8 వ తరగతి చదువు తున్నారు. వెంకటేష్ బాడ్మింటన్ క్రీడాకారుడు కావడంతో తన పిల్లల్ని కూడా క్రీడల్లో ప్రోత్స హించేందుకు స్థానిక దండురోడ్డులో ఏకంగా ఒక ఇండోర్ స్టేడియంను నిర్మించారు. అంతేకాకుండా కదిరికి చెందిన రాజేష్ ఇక్కడే ఉంటూ నాలుగేళ్లుగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. పోటీలు ఎక్కడ జరిగినా గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగి విజయకేతనం ఎగురవేస్తున్నారు ఈ చిన్నారులు. నాలుగేళ్లలో అనేక ఈవెంట్లలో పాల్గొని 100 కు పైగా కప్‌లను సాధించారంటే ఈ ఇద్దరు చిచ్చర పిడుగుల ఘనత ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి అనంతపురం జిల్లా లో బాలురు, బాలికల విభాగంలో, డబుల్స్ లో యఘశ్రీ, యఘ దత్ లు ఐదు సార్లు విజేతలుగా నిలవడం విశేషం. శాప్ ఆధ్వర్యంలో జరిగిన రాయలసీమ జోన్ పోటీల్లో కూడా వీరిద్దరే విజేతలుగా నిలిచారు. అదే జోరుతో 2023 సంవత్సరంలో బాల, బాలికల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో కూడా స్టేట్ చాంపియన్లు గా గెలుపొంది సంచలనం సృష్టించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల తండ్రి వెంకటేష్ మాట్లాడుతూ తను బాడ్మింటన్ రోజూ ఆడటం చూసిన తన పిల్లలు కూడా ఎంతో ఆసక్తి చూపారన్నారు. వారిద్దరిని అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నానని చెప్పారు. యఘశ్రీ మాట్లాడుతూ భారతదేశ ప్రఖ్యాత క్రీడాకారిణి పి.వి. సింధు స్ఫూర్తితో ఒలంపిక్స్‌కు ఆడాలన్నదే తన కల అని చెప్పారు. భారత్ తరపున ప్రాతినిధ్యం వహించి గోల్డ్ మెడల్ సాధించాలన్నది తన గోల్ అని ఉద్వేగంగా పేర్కొంది. యఘ దత్ కూడా ఇదే ధీమాని వ్యక్తం చేయడం విశేషం. రానున్న రోజుల్లో చిన్నారుల కలలు సాకారం కావాలని హిందూపురం ప్రజలు, క్రీడాకారులు ఆకాంక్షిస్తున్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత'ల చిరునామా: మెస్సర్స్ శ్రీ విష్ణు అపరెల్ & ఫర్నీచర్ ఎంటర్‌ప్రైజెస్, వడ్లపూడి రోడ్డు, డి.నెం.15-16, ఇ-బ్లాక్, అపరెల్ పార్క్ ఆటోనగర్, విశాఖపట్నం - 530046. శ్రీ జంపన కారుణ్య సాయి వర్మ, తండ్రి : సత్యనారాయణ రాజు, డి.నెం. 31-41-1/41, ఫ్లాట్ నెం.402, వశిష్ఠ, వుడా ఫేజ్-1, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530046. శ్రీ చెన్నుపాటి మారుతి శివసాయి, తండ్రి : లేటు జ్యోతి శ్రీనివాస, డి.నెం.31-27-17, ఫ్లాట్ నెం.101, వైజాగ్ ప్రొఫైల్ టవర్స్, అన్నపూర్ణ థియేటర్ ప్రక్కన, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530046. శ్రీ వైష్ణవ శ్రీనివాస, తండ్రి : వైష్ణవ ముకుంద్ చంద్, సూర్య టవర్స్, ఫ్లాట్ నెం.508, నాల్గవ అంతస్తు, ఫ్లాట్ నెం.10,11 & 12, డి.నెం.3-299/13/40, హాస్పిటల్ రోడ్డు, ప్రశాంతి నగర్, వార్డు నెం.56, గల్లావానిపాలెం, అగనంపూడి గ్రామం, గాజువాక, విశాఖపట్నం - 530046. శ్రీ వైష్ణవ్ శివం, తండ్రి : వైష్ణవ్ శ్రీనివాస, సూర్య టవర్స్, ఫ్లాట్ నెం.508, నాల్గవ అంతస్తు, ఫ్లాట్ నెం.10,11 & 12, డి.నెం.2-299/13/40, హాస్పిటల్ రోడ్డు, ప్రశాంతి నగర్, వార్డు నెం.56, గల్లావానిపాలెం, అగనంపూడి గ్రామం, గాజువాక, విశాఖపట్నం - 530046. శ్రీ జంపన సత్యనారాయణ రాజు, డి.నెం.31-41-1/41, ఫ్లాట్ నెం.402, వశిష్ఠ, వుడా ఫేజ్-1, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530046.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికార తేది.08-02-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.08-02-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.99,72,077/- (అక్షరాల తొంభై తొమ్మిది లక్షల డెబ్భై రెండు వేల డెబ్భై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.09.02.2023 నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.15.04.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.19-04-2023న (ఆంధ్రప్రభ : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.08-02-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**ఆస్తి నెం.1:** విశాఖపట్నం, గాజువాక, కూర్మన్నపాలెం గ్రామం, ఎస్.నెం.120/8లోని 1088 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 73 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో వైజాగ్ ప్రొఫైల్ టవర్స్‌లోని క్రింది అంతస్తు నందు 1535 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల ఫ్లాట్ నెం.101 యావత్తు ఆస్తి రిజిస్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.3694/2019 ప్రకారం ఎమ్. చెన్నుపాటి మారుతి శివసాయి, తండ్రి : లేటు జ్యోతి శ్రీనివాస గారి పేరున కలదు. **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ స్పేస్, **పడమర:** ఓపెన్ స్పేస్, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.102. **మొత్తం భవనంనకు హద్దులు : తూర్పు:** కెవిఎన్ గణేష్ బాబు గారి స్థలం, **దక్షిణం:** నంద్రాన అప్పలస్వామి గారి స్థలం, **పడమర:** నంద్రాన అప్పలస్వామి గారి స్థలం, **ఉత్తరం:** బైర్రాజు వెంకటరమణ రాజు గారి స్థలం & దారి.

**ఆస్తి నెం.2:** విశాఖపట్నం, గాజువాక, వడ్లపూడి గ్రామం, వడ్లపూడి పునరావాస కాలనీ, లక్ష్మీపురం కాలనీ, ఫ్లాట్ నెం.1193 లో 107 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అందు డి.నెం.30-27-21తో గల నివాస ఇల్లు యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.2727/2002 ప్రకారం శ్రీ జంపన సత్యనారాయణ రాజు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు:** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఫ్లాట్ నెం.1192, **పడమర:** ఫ్లాట్ నెం.1182, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.1194.

తేది: 02-01-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

5-1Pg6exHMNWJQE.qxd:5-1Pg6exHMNWJQE.qxd 1/1/02 7:24 AM Page 1



## చీకటి పనులకు నిలయంగా అతిథి గృహం



అతిధిగృహంలో మద్యం బాటిల్స్

**శ్రీకాళహస్తి,జనవరి 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పట్టణంలోని నడిబొడ్డులోని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న వరదరాజస్వామి అతిధిగృహం నిత్యం విమర్శలు, ఆరోపణలు గందరగోళం చోటు చేసుకుంటుంది. శనివారం ఈ అతిధి గృహంలో ఓ ఘనుడు తన సహచరులతో కలసి చక్కగా మద్యం సేవించి మాంసాహారాలు భోజనం చేసాడు, పర్యవేక్షణ లోపం చీకటి పనులకు నిలయంగా మారింది. ఐదుగురు యువకులు 2వ తేది ఉదయం 7గంటలకు మోహన్‌రెడ్డి పేరుతో గదిని అద్దెకు తీసుకున్నారు. గది అద్దెకు ఇచ్చినపుడు ఆలయానికి చెందిన మాధవరెడ్డి డ్యూటీలో ఉన్నారు. మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల సమయంలో ఓ యువకుడు తూలుతూ కనబడ్డారు. అయితే తప్పతాగిన మోహన్‌రెడ్డి మీడియా మీద తిరగబడ్డారు. పోలీసులకు చెబుతామంటూ ఏం అవుతుందని? ప్రశ్నించటం గమనించదగ్గ విషయం. అతనితో పాటు ఐదుగురుయువకులు గదిలో మద్యం సేవించినట్లు గుర్తించారు. మీడియా మీద తిరగబడ్డ యువకుని పోలీసులు అదుపులో తీసుకున్నారు. పోలీసు స్టేషన్‌కు తరలించారు. మిగిలిన వారు పరారయ్యారు.

**ఇద్దరు సస్పెషన్:** శ్రీకాళహస్తీశ్వరాయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న వరదరాజస్వామి అతిధి గృహంలో శనివారం చోటు చేసుకున్న సంఘటన బాధాకరమని ఆలయ కార్యనిర్వహాణాధికారి డి. బాపిరెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. బాధ్యతా రాహిత్యంగా వ్యవహారించిన సిబ్బంది మాధవరెడ్డి, లక్ష్మణరెడ్డిలను సస్పెండ్ చేసినట్లు ఇఓ తెలిపారు.



శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్

## టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలు

### ఐఐటి సదస్సుల్లో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరన్

**శ్రీకాళహస్తి,జనవరి 4 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి జిల్లాలో టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. శనివారం తిరుపతి ఐఐటిలో ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అథారిటి, జిల్లా పర్యాటక కౌన్సిల్ సారధ్యంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సభలో కలెక్టర్ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు, ప్రోత్సహాక అవకాశాలను, ట్రెండ్స్, ఛాలెంజెస్ వంటి అంశాలపై ఒక్క రోజు సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దేశ నలుమూలల నుంచి పలు యూనివర్శిటీల వైస్ ఛాన్సలర్లు, విద్యావేత్తలు, మేధావులు, పారిశ్రా మికవేత్తలు, కార్పొరేట్ రంగ నిపుణులు, ఆతిధ్య రంగ అసోసియేషన్ ప్రతినిధులు ట్రావెల్ అసోసియేషన్ ప్రతినిధులు, శ్రీసిటి ప్రతినిధులు హాజరయ్యారు. ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్ సత్యనారాయణ సారధ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, జిల్లాపారెస్టు అధికారి సెల్వం, ప్రాంతీయ పర్యాటక సంచాలకులు డాక్టర్ రమణ ప్రసాద్ పద్మావతి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత 'పెనుగొండ'కు అజోవిభో పురస్కారం ప్రదానం



పెనుగొండ లక్ష్మీనారాయణకు అజో- విభో- కందాళం,జాషువా సాంస్కృతిక వేదిక సాహితీమూర్తి జీవిత కాల సాధన పురస్కారం ప్రదానం చేస్తున్న దృశ్యం

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత. అరసం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణకు అజో- విభో- కందాళం, జాషువా సాంస్కృతి వేదిక సంయుక్తంగా విశిష్ట సాహితీమూర్తి జీవిత కాల సాధన పురస్కారం లభించింది. విజయవాడలో మాకినేని బసవ పున్నయ్య భవనంలో అజో- విభో- కందాళం, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త సంయుక్త నిర్వహణలో విశిష్ట పురస్కారాలు, సాహితీ సాంస్కృతిక సదస్సులు గత మూడు రోజులుగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం సాయంత్రంఅరసం ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెనుగొండకు సాహితీమూర్తి జీవిత కాల సాధన పురస్కారంతో పాటు రూ.50వేల నగదును అందజేసారు. పెనుగొండ అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్త స్థాయి నుంచి ఆ సంస్థలో జాతీయ స్థాయికి ఎదిగారు. కవిగా, రచయితగా, సాహిత్య విమర్శకునిగా ఆయన ప్రసిద్దులు, పలు కవితా సంకలనాలు, అనువాద రచనలు, సాహిత్య వ్యాస సంకలనాలు, సంపుటలను ప్రచురించారు. పెను గొండకు అవార్డు ప్రధానం సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, వికాస విద్యావనం చైర్మన్ ఎస్ఆర్‌పరిమి, జాషువా కళావేదిక సాంస్కృతిక వేదిక అధ్యక్షులు ఎ.సునీల్ కుమార్, సాహితీవేత్త గోటేటి లలితాశేఖర్ తది తరులు ప్రసంగించారు. అభ్యుదయ ఆలోచన విధానంలో, సమకాలీనంశాలను పెనుగొండ తన సాహిత్యంలో అత్యంత సమర్ధవంతంగా నిక్షిప్తం చేసారని వారు తమ ఉపన్యాసాల్లో వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి ముందు నేటి ఉదయం పెనుగొండ లక్ష్మీనారాయణ కృషి సమాలోచన సదస్సు నిర్వహించారు. పెనుగొండ సాహిత్యవ్యాస సంపుటి "అనేక"పై పాపినేని శివశంకర్, సిహెచ్ సుశీలమ్మ, గుంటూరు సీమ సాహిత్య చరిత్ర ఆచార్య ఈశ్వరరెడ్డి, పెనుగొండ విదిత, దీపిక వ్యాస సంపుటిపై జీవిస్ చలం, పెను గొండ సాహిత్య రచనల సమన్వయంపై కె, సత్యరంజన్‌లు ప్రసం గించారు. భవిష్యత్తు తరాలకు పెనుగొండ రచనలు మార్గ దర్శనాలని వారు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు.

## కుప్పంలో అభివృద్ధి పనులకు 92.20కోట్లు మంజూరు

### తొలివిడతగా 42.20కోట్లు కడ ఖాతాకు విడుదల

**కుప్పం, జనవరి 4 ప్రభాతవార్త:** కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం 92.20కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధుల్లో 42.20 కోట్లను తొలివిడతగా కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకి విడుదల చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి పీయూష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. మంజూరైన 92.20కోట్ల నిధుల్లో కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 25వార్డుల్లో 13.65కి.మీ.ల మేర సిసి డ్రైన్ల నిర్మాణంకు 19.50కోట్లు మంజూరు చేశారు. అలాగే కుప్పం మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్లలో సుందరీకరణ పనులకు 10కోట్లు, కుప్పం స్మశాన వాటికలో ఎల్‌పిజి బర్నింగ్ యూనిట్‌కు 3కోట్లు, 25వార్డుల్లో వీధిలైట్ల ఏర్పాటుకు 3కోట్లు మంజూరయ్యాయి. అలాగే డికెపల్లి చెరువుపార్కు, కుప్పం బస్టాండ్ ఏరియా పార్కు అభివృద్ధికి 19కోట్లు, అధికారుల అతిథిగృహం, కమాండ్ కంట్రోల్‌రూం కోసం రెండు అంతస్తుల్లో భవన నిర్మాణాలకు 10కోట్లు, కుప్పం ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి 22కోట్లు మంజూరు చేశారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టళ్ల మరమ్మత్తులకు 70లక్షలు, కడ కార్యాలయం ఎస్టాబ్లిష్‌మెంట్‌తో పాటు ప్రైవేట్ కన్సల్టెన్సీల సర్వీసులకోస ం మరో 5కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ అభివృద్ధి పనులకు 5,6 తేదీల్లో కుప్పంలో పర్యటించనున్న సిఎం చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేయనున్నారు.

## డిఎస్‌సి 98లో మిగిలిన అభ్యర్థులకు న్యాయం చేయండి

**విజయవాడ, జనవరి 4, ప్రభాతవార్త :** డిఎస్‌సి 1998లో మిగిలిన అభ్యర్థులకు న్యాయం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణకు వినతిపత్రం సమర్పించారు. శనివారం అఖిల భారత ఓబిసి సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, 1998 మిగిలిన అభ్యర్థుల కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ శ్రీనివాస్‌ల నేతృత్వంలో మంత్రికి వినతిపత్రం అందించిన అనంతరం మాట్లాడుతూ 1998లో జరిగిన డిఎస్‌సి నియామక ప్రక్రియలో బిసి, ఎస్సీ మహిళా అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, వారికి న్యాయం చేయాలని కోరారు. సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.



## కాలేజీ విద్యార్థులకు పౌష్టికాహారం..!

### కర్నూలులో విద్యార్థులతో సిఎస్ విజయానంద్ సహపంక్తి భోజనం

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభం

**కర్నూలు, జనవరి4, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తూ ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు బి.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడి యేట్ విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం.. కార్యక్రమంలో తాను భాగస్వామి అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి వరకు అమలు చేయడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల రూపాయలను, వచ్చే ఆర్థిక విద్యా సంవత్సరం నుండి 86 కోట్ల రూపాయలను ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఖర్చు చేయనుం దన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే 1,63,750 మంది విద్యార్థినీ, విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద పౌష్టికా హారం అందించనున్నారు. కర్నూలు జిల్లాలో ఉన్న 23 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 8678 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్నా రన్నారు. సీ ఎస్ తో పాటు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి విద్యార్థిని , విద్యార్థులతో కలిసి స్వీట్ పొంగల్, అన్నం, పప్పుచారు తో కూడిన భోజనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, డిఎస్పీ మహబూబ్ బాషా, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి, డివిఈఓ వై.పరమేశ్వర రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరళ దేవి, ఒకేషనల్ కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగస్వామి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



శనివారం కర్నూలులో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభ కారక్రమంలో మాట్లాడుతున్న సిఎస్ విజయానంద్




మీడియాతో మాట్లాడుతున్న ఏపి స్పెషాలిటీ హాస్పటల్ అసోసియేషన్ ప్రతినిధులు

## ఎన్‌టిఆర్ వైద్యసేవల ఇన్‌పేషంట్ సేవలు నిలిపేస్తాం

### ఏపి స్పెషాలిటీ హాస్పటల్ అసోసియేషన్ అల్టిమేటం

**విజయవాడ, జనవరి 4, ప్రభాతవార్త:** తమకు రు. 2250 కోట్ల బకాయిలు చెల్లించకపోతే ఎన్‌టిఆర్ వైద్య సేవలకు సంబంధించిన ఇన్‌పేషంట్స్ సేవలను నిలిపేస్తామని ఏపి ప్రభుత్వానికి ఏపి స్పెషాలిటీ హాస్పటల్ అసోసియేషన్ ప్రతినిధులు అల్టిమేటం జారీ చేశారు. శనివారం విజయవాడలో వారు మీడియాతో మాట్లాడుతూ తాజాగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 6నుండి క్యాష్‌లెస్ సేవలు ఇవ్వలేమని తాము నోటీసులిచ్చామన్నారు. ప్రభుత్వం సోమవారం చర్చిద్దామని హామీ ఇచ్చిందన్నారు. తమకు ఆర్థికంగా వున్న ఇబ్బందులవల్ల ఈహెచ్‌ఎస్ సేవలు నిలిపేస్తామని, కనీసం 50శాతం బకాయిలు చెల్లించాలని ఆశా ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

## హైందవ శంఖారావానికి భారీ ఏర్పాట్లు

### పెద్దసంఖ్యలో హాజరు కానున్న స్వామీజీలు

**గన్నవరం, జనవరి 4, ప్రభాతవార్త :** ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని కోరుతూ చేపట్టిన హైందవశంఖారవం కార్యక్రమానికి నిర్వాహకులు బారిస్థాయిలో ఏర్పాట్లు చేసారు. గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి గ్రామపరిధిలో ఆదివారం జరిగే హైందవశంఖారావం కార్యక్రమానికి సువిశాల ప్రాంగణంలో 35ఎకరాల్లో బహిరంగసభను నిర్వహించటంతో పాటు, 150 ఎకరాల విస్తీర్ణంలో వాహనాల పారి కింగ్‌కు ఏర్పాట్లు చేసారు. పార్కింగ్ నుండి సభా ప్రాంగణానికి చేరుకునే మార్గంలో భోజన వసతి ఏర్పాట్లు చేసారు. కార్యక్రమానికి హాజరయ్యేవారికి ఏలోటూ రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈకార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న 150 మందికి ప్రముఖ స్వామీజీలు హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గన్నవరం పరిసర ప్రాంతాలన్ని కాషాయ జెండాలతో నింపేసారు. విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈకార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ జాతీయ, అంతర్జాతీయ అధ్యక్షులతో పాటు పలువురు కేంద్రమంత్రులు హాజరుకానున్నట్లు సమాచారం. కాగా సభా ఏర్పాట్లను పరిశీలించేందుకు పలువురు విశ్వహిందూపరిషత్ అగ్రనేతలతోపాటు, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు శనివారం సభా ప్రాంగణానికి చేరుకున్నారు.

**భారీభద్రత :** శంఖారావం కార్యక్రమానికి ప్రముఖులు హాజరు కానుండటంతో భారీభద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ముగ్గురు ఎస్పీలు, ఆరుగురు అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, ఎస్ఐలు సిబ్బంది కలిపి మొత్తం 3087మంది బందోబస్తు ఏర్పాట్లలో నియమించారు. కార్యక్రమంలో ఆవాంచనీయ సంఘటలను నివారించేందుకు ముందస్తు తనిఖీలు చేపట్టారు.

**ట్రాఫిక్ మళ్లింపు :** గన్నవరంలో ఆదివారం జరుగనున్న హైందవశంఖారావం కార్యక్రమానికి భారీ స్థాయిలో హిందువులు హాజరవుతారన్న అంచనాల మేరకు ఈమార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్ళించారు. విజయవాడ-ఏలూరు మార్గంలో సాదారణ ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్ళించి కేవలం సభకు వెళ్ళేవారి వాహానాలను మాత్రమే ఈమార్గంలో అనుమతిస్తారు. ఈమేరకు శనివారం రాత్రి నుండి ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్ళించారు.

## భువన్ మృతికి పలువురు సంతాపం

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రసిద్ధ రచయిత, కార్టూనిస్టు భువన్ (ఎం.వి.జె.భువనేశ్వరరావు) మరణ వార్త విని కార్టూనిస్టు మిత్రులు విజయవాడలో జరుగుతున్న 35వ పుస్తక మహోత్సవం బాలల వేదికపై తమ సంతాపాన్ని తెలియజేశారు. రచయితగా, కార్టూనిస్టుగా, కాలమిస్టుగా సాహిత్యరంగంలో కృషి చేస్తున్న భువన్ వృత్తిరీత్యా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్లో మేనేజర్ హోదాలో సేవలందిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు వున్నారు. భువన్ కథలు, కార్టూన్లు అన్ని తెలుగు పత్రికల్లో అచ్చయ్యాయి. ఆయన కథల పుస్తకం ఇటీవలే కన్నడంలోకి అనువాదమయ్యింది. తండ్రిగారి పేరుతో కథలు, కార్టూన్లపోటీ ప్రతి యేటా నిర్వహిస్తూ ఎంతోమందిని ప్రోత్సహిస్తున్నారు. కార్టూనిస్టులు కలిమిశ్రీ, బాచి, రావెళ్ళ, కళాసాగర్, నాగిశెట్టి, పద్మదాసు, వేణుగోపాల్ వారి సేవల్ని, వారి జ్ఞాపకాల్ని గుర్తు చేసుకుని సంతాపాన్ని తెలియజేశారు.

## మహిళ హత్యకేసులో నిందితుడు అరెస్ట్: డిఎస్పీ శ్రీధర్

**కావలి (నెల్లూరు), జనవరి 4 ప్రభాతవార్త :** కావలి పట్టణం మహేంద్ర లేఔట్‌లో అత్యాచారానికి గురై హత్యగావింపబడిన మహిళ సంఘటనలో నిందుతుడిని అరెస్ట్ చేసినట్లు కావలి డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. శనివారం కావలి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ శ్రీధర్ మహిళ అత్యాచార హత్యోదంతంపై వివరాలు వెల్లడించారు. కావలి మహేంద్ర లేఔట్ సమీపంలో అర్పిత బిస్వాస్ మృతదేహాన్ని జనవరి 1వ తేదీ పంటకాలువలో గుర్తించడం జరిగిందన్నారు. సంఘటన ప్రదేశానికి కావలి వన్‌టౌన్ సిఐ ఎండి.ఫిరోజ్ పోలీసు సిబ్బందితో వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదుచేశారన్నారు. మృతురాలి భర్త శ్రీకాంత్ బిస్వాస్ ఫిర్యాదును పురస్కరించుకుని హత్యచేసిన నిందుతుడిపై నిఘావేశారన్నారు. శ్రీకాంత్ బిస్వాస్ ఇంటిలో నివసించే సహాయకుడు నయన్ బిస్వాస్ గతంలో మృతురాలితో అసభ్యంగా ప్రవర్తించాడన్నారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రినుండి నయన్ బిస్వాస్ అదృశ్యమవడంతో అతనిపై అను మానం పెరిగిందన్నారు. దర్యాప్తులో భాగంగా నిందుతుడు నయన్ బిస్వాస్‌ను 3వ తేదీ మధ్యాహ్నం కావలి రైల్వే అండర్‌బ్రిడ్జి కింద అదుపులోకి తీసుకుని విచారణ చేయగా ముద్దాయి నేరాన్ని అంగీకరించాడని డీఎస్పీ తెలిపారు.

ఈ సమావేశంలో వన్‌టౌన్ సిఐ ఎండి.ఫిరోజ్ పాల్గొన్నారు.




వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శ్రీధర్

## దేవాలయాల ఆధునీకరణకు ప్రాధాన్యం





శనివారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, దాతకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఇంద్రకీలాద్రి, జనవరి 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని దేవాలయాల ఆధునీకరణకు ప్రాధాన్యత కల్పిస్తామని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విజయవాడ దుర్గమ్మవారిని దర్శించుకుని మహామండపంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు అసౌకర్యం కలుగకుండా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను అధికారులనడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన క్యూలైన్లలో భక్తులతో సౌకర్యాలపై ముచ్చటించి సంతృప్తి వ్యక్తం చేశారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్షను జై దేవ్ బెహరా పేరిట విరాళంగా విజయవాడకు చెందిన బెహరా సుదం శనివారం డిప్యూటిఇఓ ఎం రత్నరాజుకు విరాళం అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**అలరించిన నృత్యనీరాజనం :** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం జరిగిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. తిరుపతి లోని లీలా మహల్ సర్కిల్ కు చెందిన శ్రీ రాధిక కూచిపూడి నృత్యాలయం ఆచార్యులు రాధిక అశోక్ నేతృత్వంలో 12 మంది శిష్యబృందం పాల్గొని చేరి యశోదకు, అంబాష్టకం, గోవర్ధన, ముద్దుగారేయశోద, వినరోభాగ్యము, హిమగిరి తనయే, పుష్పాంజలి, భోశంభో, పలుకే బంగారమాయెనా, సతులారా చూడరే, అదివో అల్లదివో, అష్టలక్ష్మి స్తుతు లకు తమ కూచిపూడి నృత్యశైలితో అద్భుత ప్రదర్శనలిచ్చారు. అలాగే విజయవాడకు చెందిన శ్రీ సరస్వతి పీఠం కళాకారులు 13 మంది భక్తి కీర్తనలు ఆలపించి మన్ననలందుకున్నారు.

## 10 వేల మందితో హనుమాన్ చాలీసా పారాయణం



**అనంతపురం కలెక్టరేట్, జనవరి 4 ప్రభాతవార్త:** శ్రీహనుమాన్ చాలీసా పారాయణ ప్రచార సమితి, శ్రీపవనసుత యువజన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో 10 వేల మంది భక్తులతో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్‌వి గంగాధరశాస్త్రి మాట్లాడుతూ యువతలో భక్తిబావాన్ని పెంపొందించే దిశగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. రామాయణం, భాగవతం, భగవద్గీత వంటి గొప్ప గ్రంథాలు ఉత్తమ మానవజీవనం గురించి చెబుతాయన్నారు. ప్రస్తుతం తీవ్ర మానసిక ఒత్తిళ్ల నేపథ్యంలో ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవడం ద్వారా ప్రశాంత జీవనం సాగించాలన్నారు. కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా చిన్నారుల నాట్య ప్రదర్శన ఆహుతులను అలరించింది. పలువురు భక్తులు ఆంజనేయస్వామి వేషదారణలో ఆకట్టుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య, జనసేన నాయకులు భవానీ రవికుమార్, కమిటీ సభ్యులు, నిర్వాహకులు, ప్రమోద్ స్వామి, సుంకు వేణుగోపాల్, ఆకుల రాఘవేంద్ర, ఎమ్రాల్డ్ రమణ, టీచర్ ప్రసాద్, సత్యనారాయణ, కామర్స్ రఘు, మురళి, రవి, హర్షద్‌జైన్, రామకృష్ణ, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ అటకెక్కినట్లేనా?

**ఒంగోలు, ప్రభాతవార్త :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక సూపర్‌సిక్స్ హామీల సంగతేమో గాని అందరికి చేరువైన ప్రతిష్ఠాత్మక ఆరోగ్యశ్రీ పథకం మాత్రం దూరమవుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ పథకం అమలు కావడం లేదు. ఆరోగ్యశ్రీ స్థానంలో కొత్త భీమా వైద్య విధానం అమల్లోకి తీసుకొస్తుంది కూటమి ప్రభుత్వం. ఏపీ నుంచి ప్రారంభమై దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ప్రతిష్టాత్మక ఆరోగ్యశ్రీ పథకం అటకెక్కనుంది. రాష్ట్రంలో 1.43 కోట్ల కుటుంబాల్లో 4కోట్ల30 లక్షల మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇటీవల తెలిపారు. 25లక్షల వరకు వైద్య సాయం అందుతుందని చెప్పారు. హైబ్రిడ్ విధానంలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఆయుష్మాన్ భారత్ ఏపీలోని ఎన్టీఆర్ వైద్యసేవ అనుసంధానం కానున్నాయి. కొత్త విధానంలో పేదలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందుతాయన్నారు. ఆరోగ్యభీమా పథకాన్ని వీలైనంత ఎక్కువ మందికి ప్రయోజనం కలిగేలా తీర్చిదిద్దుతామన్నారు మంత్రి సత్యకుమార్ యాదవ్. ఇందులో భాగంగా భీమా కంపెనీలతో కూడా చర్చిస్తున్నట్లు సమాచారం. 2.5 లక్షల్లోపు క్లైమ్ కోసం భీమా పద్ధతిలో మారనున్నామన్నారు. రాష్ట్రంలోని 61 లక్షల కుటుంబాలకు ఆయుష్మాన్ పథకం ద్వారా 5లక్షల వరకు ఇప్పటికే వైద్య సేవలు అందుతున్నాయి. ఇక దీనిని అనుసంధానం చేస్తూ 2.5లక్షల నుంచి రూ.25 లక్షల వరకు వైద్య సేవల ఖర్చులను ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు భరించనుంది. రాష్ట్రం లోని 1.43లక్షల కుటుంబాలకు ముందుగానే ప్రీమియం చెల్లించి ఆరోగ్య భద్రత కల్పించ నున్నారు. భీమా ప్రీమియం విధానం వల్ల ఆసు పత్రులకు పెండింగ్ భయం ఉండదన్నారు. ప్రస్తుతం ప్రీ ఆథరైజేషన్ కోసం 24 గంటలు పడుతున్న సమయాన్ని ఆరు గంటలకు కుదించేలా చర్చలు జరుగుతున్నాయి. ప్రతి కుటుంబానికి రూ.2500 భీమా ప్రీమియం చెల్లించనుంది ప్రభుత్వం.

**6 నుంచి ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్:** రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు వైద్యశాలలో ఎన్టీఆర్ ఆరోగ్యభీమా వైద్యసేవలను నిలిపివే స్తున్నట్లు ప్రభుత్వ ఆసుపత్రుల యాజ మాన్యాలు నిర్ణయించినట్లు తెలిసింది. పెండింగ్ బిల్లులు ఇస్తేనే ఎన్టీఆర్ ట్రస్టు వైద్య సేవలు నిర్వహిస్తామని, లేకపోతే 6వ తేదీ నుంచి సేవలను పూర్తిగా బంద్ చేస్తామని చెప్పినట్లు సమాచారం.



## నేడు విశాఖకు రానున్న ఐటీ మంత్రి లోకేష్

ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై సమీక్ష అనంతరం కూటమి నేతలతో భేటీ

వివరాలు 8లో..

## రాష్ట్ర వ్యాప్తంగా భూ రీసర్వే



- వార్త 8లో..



## ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత పీఏపై వేటు

వివరాలు 8లో..



# నౌకాదళ ధైర్య సాహసాలకు హేట్సాఫ్

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కితాబు

విశాఖపట్నం, జనవరి, 04, ప్రభాతవార్త

భారత నౌకాదళ ధైర్యసహసాలు అత్యద్భుతమైనవని, వారి సేవలను ఎంత కీర్తించినా తక్కువేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం విశాఖలో జరిగిన నేవీ డే లో చంద్రబాబు నాయుడు అతని సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ తో కలిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపెన్ డెమో స్టేజి మీద నుంచి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తాను విశాఖకు అనేకసార్లు వచ్చానని, కానీ ఈ పర్యటన జీవితంలో మరిచిపోలేనిదని అన్నారు. తూర్పు నౌకాదళం నిర్వహించిన ఆపరేషన్ డెమో విజయవంతమైందని అన్నారు. 1971 యూత్ సమయంలో తూర్పు నౌకాదళం ముఖ్య భూమిక పోషించిందని చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హుద్ హుద్ సమయంలో నౌకాదళ సిబ్బంది అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. తూర్పు నావికా దళం సముద్ర రవాణా కు రక్షణగా నిలిచి ఆర్థిక ప్రగతికి దోహదపడుతోందని అన్నారు. విశాఖ ఆంధ్ర ప్రదేశ్ కు ఆర్థిక రాజధాని కానుందని, రానున్న రోజుల్లో విశాఖ ఒక మేటి నగరం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. విశాఖను ఐటి హబ్ గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో గూగుల్ సంస్థ విశాఖకు రానున్నదని ఆయన తెలియజేశారు. కొద్ది రోజుల్లో భోగాపురం ఎయిర్ పోర్ట్ పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఈ ఏడాది గోదావరి నీళ్ళు అనకాపల్లికి తీసుకొస్తామని, వచ్చే ఏడాది విశాఖకు గోదావరి జలాల అందేలా ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ఇదిలా ఉండగా తొందర్లోనే విశాఖకు మెట్రో రైల్ వస్తుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. స్టీల్ ప్లాంట్ ను కాపాడుకునేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కాగా కురుసుర , టి.యూ 142 యుద్ధ విమానం మ్యూజియంలను విశాఖలో ఏర్పాటు చేశామని, ఐ.ఎన్.ఎస్.విరాట్ ను విశాఖ కు తెచ్చి ఒక మ్యూజియం చేయాలని ప్రయత్నంచేస్తే అది సాధ్యం కాలేదని మళ్ళీ ఆ ప్రయత్నం మొదలు పెడతానని చంద్రబాబు చెప్పారు. తూర్పు నౌకాదాల ప్రధాన అధికారి రాజేష్ పె%శీ%ధార్కర్ మాట్లాడుతూ తూర్పు నౌకాదళానికి విశాఖతో విడదీయలేని బంధం ఉందని అన్నారు. నౌకాదళంలో సేవలు ముగించుకున్న యుద్ధ విమానాలను మ్యూజియంలో ఉంచామని, వాటికి ఎనలేని ప్రజాదరణ లభిస్తోంది అంటే, నేవీ పట్ల వారికి ఉన్న అభిమానాన్ని చెప్పకనే చెబుతుందని అన్నారు. త్వరలోనే యుహెచ్3హెచ్ హెలికాప్టర్ కు మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే ప్రజల సందర్శనకు ఈ హెలికాప్టర్ అందుబాటులో ఉంటుందని ఆయన చెప్పారు.







# నేవీ డే విన్యాసాలు... అద్భుతం..

- కుటుంబ సమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు
- నేవీ విన్యాసాలను ఆసక్తిగా తిలకించిన చంద్రబాబు, భువనేశ్వరి, దేవాన్ష్

విశాఖపట్నం, జనవరి, 04, ప్రభాతవార్త

నేవీ డే సందర్భంగా విశాఖ ఆర్కే బీచ్ లో నిర్వహించిన నేవీ విన్యాసాల్లో యుద్ధ నౌకలు, అత్యాధునిక వ్యవస్థలతో కూడిన లాంగ్ రేంజి యాంటీ సబ్ మెరైన్ వార్ ఫేర్ ఎయిర్ క్రాఫ్ట్ పీ8ఐ, నేవీ డోర్నియర్ విమానాలు, హాక్ జెట్ విమానాలు, సీకింగ్ హెలికాప్టర్లు, ఏఎల్ హెచ్ హెలికాప్టర్లు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. నాలుగు జెమినీ బోర్డులు సముద్రం నుండి ఒడ్డుకు చేరుకొని ఆపదలో ఉన్న సైనికులను





వివరాలు 8లో..



## రాక్ పార్క్‌లో స్థలం ఆక్రమించిన రెస్టారెంట్ నిర్వాహకులపై విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ ప్రణవ్ గోపాల్

# ఆగ్రహం

నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు

రాక్ పార్క్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించిన చైర్మన్

విశాఖపట్నం, జనవరి, 04, ప్రభాతవార్త



శనివారం ఉదయం ఆయన రోప్ వే దగ్గర ఉన్న రెస్టో కేఫ్9 రెస్టారెంట్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా నిర్దేశిత స్థలం కంటే కూడా ఎక్కువ

వివరాలు 8లో..

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘన స్వాగతం

విశాఖపట్నం, జనవరి, 04, ప్రభాతవార్త



విశాఖలో జరుగు తున్న నేవీ డేకి ముఖ్యఅతిథిగా శనివారం విశాఖకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విశాఖ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ముఖ్యమంత్రి విశాఖకు చేరుకున్నారు. అంతర్జాతీయ చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్స్ వచ్చారు. ఈ క్రమంలో ఈస్టర్న్ నేవల్ కమాండ్, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండ్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్, జిల్లా ఇన్ ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ప్రభుత్వ విప్ పిజివిఆర్ నాయుడు(గణబాబు), విప్ వేపాడ చిరంజీవి, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, వెలగపూడి రామకృష్ణ బాబు, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషను చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఎ.పి. కొ-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గోవర్స్ ఫెడరేషను చైర్మన్ గండిబాబ్జి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, డీసీపీ డి. మేరీ ప్రశాంతి, ఆర్డీవో పి. శ్రీలేఖ, మాజీ శాసనసభ్యులు దాడి వీరభద్రరావు, రత్నాకర్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. విమానాశ్రయం బయట కార్యకర్తలను కలుసుకొని, వారి నుంచి ముఖ్యమంత్రి వినతులు స్వీకరించారు. అనంతరం నేవీ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు కాన్వాయ్ ద్వారా బయలుదేరి వెళ్లారు.







## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

- ప్రభుత్వ మహిళా జూనియర్ కలశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



విశాఖపట్నం, జనవరి, 04, ప్రభాతవార్త

రాష్ట్రంలోని పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసమే ఈ ప్రభుత్వం తపన పడుతోందని, అందులో భాగంగానే

8 లో..

# విద్యలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలన్నదే నా కోరిక



## స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

విశాఖపట్నం, జనవరి, 04, ప్రభాతవార్త

ఎడ్యుకేషన్‌లో ఆంధ్రా నెంబర్ వన్‌గా ఉండాలన్నది నా కోరిక. ఆని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో నర్సీపట్నం యువకులుండాలి. నర్సీపట్నం ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ సమక్షంలో ఈ పథకానికి రూపకల్పన చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ పథకం పేరును ఆంధ్రా అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మ పేరు మీద పెట్టినందుకు ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోని 475 జూనియర్ కాలేజీలలో 1.48 లక్షల మంది విద్యార్థులు ఈ పథకంతో లబ్ధి పొందుతుండగా, పథకం నిర్వహణకు ఏడాదికి రూ. 85 కోట్ల వ్యయం అవసరమని తెలిపారు. ప్రారంభ దశలో ఇబ్బందులు ఉండవచ్చని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ కాలేజీల అభివృద్ధికి అధ్యాపకులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నర్సీపట్నం కాలేజీ విద్యార్థులు దేశంలోని ఐఏఎస్, ఐపీఎస్ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాలిటెక్నిక్ కాలేజీల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ హయాంలో మంజూరు చేసిన ప్రాజెక్టులను గుర్తుచేసుకున్నారు. మహిళలకు ప్రత్యేకంగా భీమునిపట్నంలో ఏర్పాటు చేసిన కళాశాల, పాడేరు పాలిటెక్నిక్ కళాశాల మంజూరు అంశాలను ప్రస్తావించారు. నర్సీపట్నం పాలిటెక్నిక్ విద్యార్థులు ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఉద్యోగాలు పొందిన సందర్భాలు గుర్తుచేశారు. డ్రగ్స్, గంజాయి వ్యవహారాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, యువతను వీటి బారిన పడకుండా కాపాడే చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

వివరాలు 8లో..



## విశాఖ-సికింద్రాబాద్-విశాఖ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాని మోదీ

విశాఖపట్నం, జనవరి, 04, ప్రభాతవార్త

విశాఖ - సికింద్రాబాద్- విశాఖ మధ్య 20 బోగీల వందేభారత్ రైలు సిద్ధమైంది. ట్రయల్ రన్‌లో భాగంగా శుక్రవారం ఉదయం విశాఖ నుంచి శ్రీకాకుళం రోడ్ వెళ్లి, తిరిగి సాయంత్రానికి విశాఖ చేరుకుంది. 18 ఏసీ చైర్‌కార్ బోగీలతో పాటు, 2 ఎకానమీ చైర్ బోగీలు ఉన్నాయి. విశాఖలో ఈనెల 8వ తేదీన ప్రధాని మోదీ ఈ రైలుకు పచ్చజెండా ఊపనున్నట్లు సమాచారం.



## విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి

జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



అనకాపల్లి, జనవరి, 04, ప్రభాతవార్త

విద్యతోనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి ముడిపడి ఉందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. కసింకోటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం అనకాపల్లి జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాల నుండి ఏర్పాటు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అభివృద్ధి చెందాలన్నారు. విద్యతోనే

వివరాలు 8లో..

## మధ్యాహ్న భోజన పథకం సద్వినియోగం చేసుకోండి

విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం:

విద్యా ప్రమాణాలు మెరుగు పడతాయి:

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:

పాడేరు, జనవరి, 04, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజన పథకంతో ఇంటర్ కళాశాలల్లో

వివరాలు 8లో..



# నేడు విశాఖకు రానున్న ఐటీ మంత్రి లోకేష్

### ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై సమీక్ష - అనంతరం కూటమి నేతలతో భేటీ

విశాఖపట్నం, జనవరి, 04, ప్రభాతవార్త


రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదివారం విశాఖకు రానున్నారు. ఈనెల 8వ తేదీన విశాఖలో ప్రధాని పర్యటన ఉన్న సంగతి తెలిసిందే. ప్రధాని పర్యటన ఏర్పాట్లను లోకేష్ దగ్గర ఉండి సమీక్షించనున్నారు. ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులు అనధికారులు, ఉత్తరాంధ్ర జిల్లాల కూటమి నేతలతో లోకేష్ సమావేశమై మోదీ పర్యటన ఏర్పాట్లను సమీక్షిస్తారు. మధ్యాహ్నం పార్టీ కార్యాలయానికి వెళ్లి అక్కడ ఉత్తరాంధ్ర జిల్లాల కూటమి నాయకులతో సమావేశం అవుతారు.

# నేవీ డే విన్యాసాలు...అద్భుతం..









రక్షించే విన్యాసం, సముద్ర మధ్యలో ఆపదలో చెప్పుకున్న క్షతగాత్రులను హెలికాప్టర్లో రక్షించడం, పారాషుట్ ద్వారా ఆర్కే బీచ్ ఒడ్డున దిగి పారాషుట్ నుండి వచ్చిన ఒక సైనికుడు చంద్రబాబు నాయుడుకి జ్ఞాపకం కూడా అందజేశారు. ముంబై ఎటాక్ తర్వాత సముద్ర రక్షణ కోసం వీడు పోట్లు ఏర్పాటు చేశారు ఆ స్పీడ్ బోట్లు కూడా తమ ప్రతిభను కనబరిచాయి. ఓడలపై హెలికాప్టర్లు దిగడం వాడితోపాటు ప్రయాణించడం వంటి విన్యాసాలు కూడా చేశారు. చేతక్ హెలికాప్టర్లు నాలుగు అనేక రకాలుగా విన్యాసాలు చోపర్లను ఆకట్టుకున్నాయి. రిస్క్ హెలికాప్టర్లో రెండు వచ్చి సముద్రంలో చిక్కుకున్న వ్యక్తులను రక్షించే విన్యాసాన్ని కూడా చేసి చూపించారు. హెలికాప్టర్లు రకరకాలు ఆకృతుల్లో చేపట్టిన విన్యాసాలు అందరినీ అలరించాయి. చంద్రబాబు, భువనేశ్వరి, దేవాన్ష్ ఆ విన్యాసాలను ఆసక్తిగా తిలకించారు. మనవడు దేవాన్షుకు చంద్రబాబు ఒక్కొక్కటి వివరించారు. ఈ కార్యక్రమంలో నేవీ బ్యాండ్ బీటింగ్ రిట్రీట్ కూడా ప్రదర్శించింది. చీకటి పడ్డాక సముద్ర తీరానికి దగ్గరగా వచ్చిన యుద్ధ నౌకలు విద్యుత్ దీప కాంతులతో జిగేల్మన్నాయి. నేవీ పాఠశాల విద్యార్థులు హారన్ పైప్ డాన్స్ పలువురుని అరలించాయి. సాయం సంధ్య సమయంలో జెండాలను నిష్క్రమరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. లేజర్ షో , డ్రోన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## రాక్ పార్క్‌లో స్థలం ఆక్రమించిన రెస్టారెంట్ నిర్వాహకులపై వీఎంఆర్‌డిఏ చైర్‌పర్సన్ ప్రణవ్ గోపాల్ ఆగ్రహం

ఆక్రమించినట్టుగా గుర్తించారు. గతంలో నోటీసులు ఇచ్చినా కూడా రెస్టారెంట్ యాజమాన్యం నిబంధనలు పాటించని విషయాన్ని గుర్తించారు. ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. అక్కడ ఉన్న సిబ్బంది నిర్లక్ష్యం పై మండిపడ్డారు. సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. రెస్టారెంట్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పార్క్ ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఆదేశించారు. పార్క్ ఆవరణ లో పచ్చదనం పెంపొందించాలని అధికారులకు ఆదేశించారు. వి ఎం ఆర్ డి ఎ కేటాయించిన స్థలం కంటే ఎక్కువ ఆక్రమించి వ్యాపార కార్యకలాపాల జరిపితే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన తో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించుకున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక పాత జైల్ రోడ్ లోని ప్రభుత్వ మహిళా జూనియర్ కాళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర కృషి చేస్తోందని, దానిలో భాగంగానే జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చదువుపై పూర్తి శ్రద్ధ వహించి తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని హితవు పలికారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టిందని, విద్యార్థుల భవిత కోసం విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చి, విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో పేద విద్యార్థుల ఎన్రోల్ పెంచి, వారికి నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేలా ఈ పథకం అమలు జరుగుతుందని అన్నారు. విశాఖపట్నం జిల్లా వ్యాప్తంగా పది జూనియర్ కళాశాల్లో 5,600 మంది విద్యార్థులకు అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా భోజనం అందిస్తున్నామన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు వడ్డన చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో పి. శ్రీలేఖ, శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ రామారావు, డీఈఓ ప్రేమ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి రామారావు, మహిళా జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ జె. విజయ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలన్నదే నా కోరిక

గంజాయి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యావ్యవస్థలో నర్సీపట్నం నెంబర్ వన్ స్థానానికి చేరేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఉగాది పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో జరపాలని చంద్రబాబును కోరిన విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాసీనాయుడు, ప్రిన్సిపాల్ పద్మావతి, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, 28వ వార్డు కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి

అభివృద్ధి సాధ్యమని తెలిపారు. పది విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులు అవ్వాలని సూచించారు. పట్టుదలతో చదివితే సాధ్యం కానిది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ అప్పారావు, కసింకోట మండల విద్యాశాఖ అధికారులు పీవీ సురేష్, కేఎస్న్ మూర్తి, కసింకోట స్పెషల్ ఆఫీసర్ సుభాషిని, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, సర్పంచ్ మంత్రి జయ రజిని, వైస్ ఎంపీపీ పెంటపాడు జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుని స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత పీఏపై వేటు

విశాఖపట్నం, జనవరి, 04, ప్రభాతవార్త

ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత పీఏపై వేటు పడింది. అక్రమ వసూళ్లు,సెటిల్మెంట్లు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో జగదీష్‌ను తొలగించారు. పదేళ్లుగా వంగలపూడి అనిత దగ్గర ప్రైవేట్ పీఏగా జగదీష్ పనిచేస్తున్నారు. హోంమంత్రిగా అనిత బాధ్యతలు చేపట్టిన తర్వాత బదిలీలు, పోస్టింగులకు సిఫార్సు చేయడానికి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని జగదీష్ పై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి

## మధ్యాహ్న భోజన పథకం సద్వినియోగం చేసుకోండి

విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. విధ్యార్థులు లక్ష్యాలు నిర్దేశించుకుని ఉన్నతంగా చదువుకోవాలని చెప్పారు. డే స్కాలర్ల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 20 జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. 2900 మంది ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతోందన్నారు. కశాశాలలో ఖాళీలను భర్తీ వేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేస్తున్నారని అన్నారు. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణా, కేరళ రాష్ట్రాలతో పోలిస్తే బాలికల విద్యలో వెనుక బడి ఉన్నామన్నారు. తలిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ దిశా నిర్దేశం చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యార్దులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మధ్యాహ్నం భోజన సదుపాయం లేక డ్రాపౌట్లు పెరుగుతున్నాయని అన్నారు. డ్రాపౌట్లు నివారణకు, విద్యార్థులు ఉన్నత చదువులకు మధ్యాహ్నం పథకం దోహద పడుతుందన్నారు. ఇంటర్ విద్యార్థులకు మంచి పోషక ఆహారం లభిస్తుందన్నారు. మధ్యాహ్నం భోజనం చేసి చదువుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పథకం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. సమాజంలో ప్రతీ విద్యార్థి ఆదర్శంగా ఉండాలని అన్నారు. విద్యార్దులకు మధ్యాహ్నం భోజనాలు వడ్డించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి పి. బ్రహ్మాజీరావు, జన సేన నేత ప%శీ%పూరు గంగులయ్య, ఎంపిపి సోనారి రత్న కుమారి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా భూ రీసర్వే

### క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాస్ పుస్తకాలు!

### - రాష్ట్ర ప్రభుత్వ సంచలన నిర్ణయం

విశాఖపట్నం, జనవరి, 04, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఈనెల 20వ తేదీ నుంచి భూములను రీ సర్వే చేస్తామని ప్రకటించింది. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వం భూ సర్వే చేసి ప్రజల మధ్య గొడవలు పెట్టిందన్నారు. ఆ గొడవల వల్ల రాష్ట్రంలో ప్రశాంతత లేకుండా పోయిందన్నారు. అందుకే భూమలను రీ సర్వే చేసి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి సత్య ప్రసాద్ వివరించారు. ఈనెల 20 నుంచి భూ సమస్యలపై రీసర్వే చేస్తామన్నారు . మండలంలో ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని సర్వే చేపడుతామన్నారు. రోజుకు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేస్తామన్నారు. 200 ఎకరాలకు ముగ్గురు అధికారులను పెట్టి పకడ్బందీగా లెక్కలు తీస్తామన్నారు. పైలెట్ ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత గ్రామసభలు పెట్టి క్యూ ఆర్ కోడ్‌తో పాస్ బుక్ లు జారీ చేస్తామన్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్.

# సింహాద్రి అప్పన్న ఆలయంలో పగల్పత్ సేవ

### తిరువీధిలో ఊరేగుతున్న స్వామివారు



సింహాచలం, జనవరి, 04, ప్రభాతవార్త

శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం స్వామికి పగల్పత్ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవ, ప్రభాత ఆరాధనలు పూర్తిచేసి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవే రులతో సర్వాభరణాలతో శోభాయ మానంగా అలంకరించి బంగారు తొళ్ళక్కియాన్లో అధిష్ఠింపజేశారు. షోడశోపచారాలు సమ ర్పించిన తరువాత ఆస్థాన విద్వాంసుల నాదస్వరాలపనలు, పండితుల మంత్రోచ్ఛరణల నడుమ బేడామండప తిరువీధి ఉత్సవాన్ని జరిపారు. మార్గంలో దిక్పాలకులకు పూజలు చేశారు. భక్తుల హరినామస్మరణతో ఆలయం మార్మోగింది. తరువాత ఆస్థానమండపంలో ప్రత్యేక వేదికపై స్వామి అమ్మవార్లను అధిష్ఠింపజేసి స్థానాచార్యులు టి పి రాజగోపాల్ సారథ్యంలో అధ్యాపకులు నాలాయిర దివ్య ప్రబంధ పారాయణ చేశారు.

## రెడ్డిపల్లి జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించిన ఎంపీపీ.రాంబాబు



పద్మనాభం, జనవరి, 04, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న జూనియర్ కళాశాలలో అధికారులు ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకంను శనివారం ఎంపీపీ కె.రాంబాబు ప్రారంభించారు. ఈ భోజన పథకం పట్ల కళాశాల విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఒ బాబూలాల్, ప్రధాన ఉపాధ్యాయుడు ఎం.సన్యాసిరావు ,అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఎయిర్ పోర్టులో ఆత్మీయ వీడ్కోలు



విశాఖపట్నం, జనవరి, 04, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. శనివారం విశాఖ వేదికగా జరిగిన నావికాదళ విన్యాసాల్లో సతీసమేతంగా పాల్గొనేందుకు వచ్చిన ఆయన సాయంత్రం అంతర్జాతీయ విమానాశ్రయానికి తిరుగు పయనమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్ ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, హోం మంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ విప్ లు గణబాబు, చిరంజీవి రావు, రియల్ అడ్మిరల్ కె. శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ, జేసీ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, ఆర్డీవో పి. శ్రీలేఖ ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక విమానం ద్వారా హైదరాబాద్ పయనమయ్యారు.

### నగర పోలీస్ కమిషనర్

# స్వీయ పర్యవేక్షణ



విశాఖపట్నం, జనవరి, 04, ప్రభాతవార్త

ఒకపక్క నౌకాదళ విన్యాసాలు... ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా పలువురు ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారుల పర్యటనలతో విశాఖపట్నం ఉక్కిరి బిక్కిరి అవుతోంది. మరోపక్క ప్రధాని మోదీ ఈనెల ఎనిమిదో తేదీన విశాఖ నగరంలో జరిగే భారీ బహిరంగ సభతో పాటు, రోడ్ షో లో కూడా పాల్గొననున్నారు. దీంతో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి శాంతి భద్రత పర్యవేక్షణను స్వయంగా పరిశీలించటం గమనార్హం. విశాఖ బీచ్ రోడ్ లో శనివారం జరిగిన నౌకాదళ విన్యాసాలను ఆయన ఎక్కువ సేపు తిలకించలేదు. ఆయన స్వయంగా ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుంచి బీచ్ రోడ్డు వెంబడి నడుచుకుంటూ శాంతిభద్రతను పర్యవేక్షించడం అందరి దృష్టిని ఆకర్షించింది. నౌకాదళ విన్యాసాలు, ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## తర్లువాడలో కోళ్ల ఫారం దగ్ధం



ఆనందపురం, జనవరి, 04, ప్రభాతవార్త

మండలంలోని తర్లువాడలో స్థానిక సర్పంచ్ బి ఆర్ బి నాయుడు కోళ్లఫారం అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ వలన ప్రమాదం సంభవించినట్లు భావిస్తున్నారు. సకాలంలో అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తేవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లేదంటే పక్కన ఉన్న నివాస గృహాలకు మంటలు వ్యాపించేవి. ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలు నష్టం జరినట్టు అంచనా వేశారు.

## సీఎం చంద్రబాబుకు అప్పన్న క్షేత్ర మహాత్యం పుస్తకాలు

### అప్పన్న జ్ఞాపికతో సత్కరించిన గంట్ల



విశాఖపట్నం, జనవరి, 04, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేవీ విన్యాసాలు సందర్భంగా శనివారం సాయంత్రం నగరానికి వచ్చిన నేపథ్యంలో సింహాచలం& దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మార్యదపూర్వకంగా కలుసుకున్నారు. విశాఖ విమానాశ్రయములో సింహాచలం క్షేత్ర మహాత్యానికి సంబంధించిన పుస్తకాలు శ్రీను బాబు సీఎం చంద్రబాబుకు అందజేశారు. అలాగే సింహాద్రి నాదుడి జ్ఞాపిక కూడా ముఖ్యమంత్రి కి అందించి ఘనంగా సత్కరించారు. సింహాద్రి నాధుడు అత్యంత మహిమాన్వితులని స్వామి ని నిరంతరం భక్తుడుగా సేవించుకోవడం జరుగుతుందని శ్రీను బాబు ముఖ్యమంత్రికి తెలిపారు. సీఎం ను కలిసిన వారిలో టీడీపీ నేత పైలా ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



మధురవాడ, జనవరి, 04, ప్రభాతవార్త

బెస్ట ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మెడికల్ ట్రస్ట్ సంయుక్తంగా కృష్ణ రాజుంపేట భీమిలి పట్నం నూతన సంవత్సరం సందర్భంగా విశాఖ జిల్లాలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరముల , రక్తదాన శిబిరం లో ట్రస్ట్ ఫౌండర్ పల్లా సూర్యబాబు ట్రస్ట్ ప్రధాన వైద్యాధికారి సామాజిక వైద్యులు ప్రత్యేక అతిది డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు విశిష్టాధి జడ్పిటిసి గాడు వెంకటప్పడు పాల్గొన్నారు. డాక్టర& సురేష్ మాట్లాడుతూ శీతాకాలంలో వచ్చు వ్యాధుల్కైన ఆస్తమా బ్రోంక్సటీస్ మలేరియా , డెంగ్యూ, రొంప, దగ్గుల పై అవగాహణ కలిగిస్తూ తన ఉచిత వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో సంతోష్‌రాజా రమణ వెంకటరావు ఈ నియెఆజకవర్గం సభ్యులు , సర్పచులు అప్పలనాయుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. వందే భారత బ్లడ్ బ్యాంక్ సహాయ సహకారం అందించారు.

## డాక్టర్ రవిచరణ్ పర్యవేక్షణలో అరుదైన శస్త్ర చికిత్స



ఆరిలోవ, జనవరి, 04, ప్రభాతవార్త

పదేళ్లుగా తరచూ దగ్గు, జ్వరం, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, ఎడమ వైపు ఛాతి నొప్పి తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 24 ఏళ్ల యువకుడికి అపోలో చాతి విభాగ వైద్య నిపుణులు డాక్టర్ ఆవాల రవి చరణ్ పర్యవేక్షణలో విజయవంతంగా శస్త్ర చికిత్స చేశారు. ఆ యువకుడు అనారోగ్య సమస్యలతో ఎన్ని ఆసుపత్రులు తిరిగినా నయం కాకపోవడంతో అపోలో ఆసుపత్రికి వైద్యానికి వచ్చాడు. డాక్టర్ ఆవాల రవి చరణ్ ఆ రోగికి అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రోగి గత చరిత్రను తెలుసుకునే సమయంలో విద్యార్థిగా ఉన్నప్పుడు ఒక వస్తువు (పెన్సిల్ / పెన్ టిప్) ను లోపలకు తీసుకున్నట్లు అనుమానంగా చెప్పాడు. దీంతో రోగి కి సిటీ స్కాన్ చేశారు. ఎడమ కింద లోబ్ సెగ్మెంటల్ బ్రాంకస్ లో ఒకవైపు ఒక చిన్న వస్తువు ఉన్నట్లు గుర్తించారు. బ్రోన్కో స్కోపీ సూట్ లో అతనికి బ్రోన్కోస్కోపీ టిషష్య తొలగించారు. దీంతో రోగి ఆరోగ్యం కుదుటి పడింది. అత్యాధునిక వైద్య పరికరాలు పరిజ్ఞానం కలిగిన నిపుణులు ఉన్న అపోలో ఆసుపత్రి యాజమాన్యాన్ని రోగి కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి విఘాతం

### -జోనల్ కమిషనర్ శేషాద్రి



గాజువాక, జనవరి, 04, ప్రభాతవార్త

ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి విఘాతం కలుగుతుందని జోనల్ కమిషనర్ బి.ఆర్.యస్ శేషాద్రి అన్నారు. జెడి ఫౌండేషన్,జీవీఎంసీ ఆధ్వర్యంలో గాజువాక మహిళా రైతుబజార్ వద్ద నిర్వహించిన ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి.ఆర్.యస్ శేషాద్రి, ఏయంహెచ్ఓ కిరణ్ కుమార్,జెడి ఫౌండేషన్ విశాఖ జిల్లా కన్వీనర్ కృష్ణయ్య పాల్గొని మహిళా రైతు బజార్ కు వచ్చే వినియోగదారులకి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ వారి వద్ద నుంచి ప్లాస్టిక్ సంచిని తీసుకొని వారికి జెడి ఫౌండేషన్ వారి గుడ్డ సంచిని అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శేషాద్రి మాట్లాడుతూ మైక్రో ప్లాస్టిక్ వల్ల మానవజాతి మనగడకు ముప్పువాటిల్లుతుందని, భూమిపైన, నీటిలో ఉండే జీవరాసులు ఆ ప్లాస్టిక్ ని తినడం వల్ల మానవులపై కలిగే దుష్ప్రభావాలను వినియోగదారులకు వివరించారు. మైక్రో ప్లాస్టిక్ వల్ల మానవులకు క్యాన్సర్ మొదలైన రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు,సానిటరీ సూపర్వైజర్లు,జీవీఎంసీ సిబ్బంది జెడి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామిని కలిసిన డా"ఈతలపాక సుజాత



జగదాంబ, జనవరి, 04, ప్రభాతవార్త

నగరానికి విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని రాష్ట్ర మాదిగ సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ డైరెక్టర్ డా"ఈతలపాక సుజాత శనివారం సర్క్యూట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ మెమెంటో తొ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంచరపాలెం అరుంధతీ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఈ.ఈశ్వరరావు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ ముమ్మన

పెందుర్తి, జనవరి, 04, ప్రభాతవార్త



జీవీఎంసీ 95వ వార్డు సుజాతనగర్ రవీంద్ర భారతి స్కూల్ ఏరియాలో జీవీఎంసీ నిధులు 13.50 లక్షలతో జరుగుతున్న తారు రోడ్డు పనులను పరిశీలించిన లిబిజెపి నేత,స్థానిక జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు క్రమ పద్ధతిలో చేయాలని కాంట్రాక్టరుకు కార్పొరేటర్ సూచించారు, కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ భద్ర,కొమ్మాన సన్యాసిరావు, డి.పైడికొండ, ఎస్.రామకృష్ణ,జి.సూర్య ప్రకాష్,పాల్గొన్నారు

# ఆర్‌ఈసీఎస్‌పై కొణతాల కన్ను

- అసెంబ్లీలో తప్పుడు సమాచారం ఎందుకిచ్చినట్లు ?
- లాభాలలో నడుస్తున్న సంస్థను
- మళ్లీ నష్టాల బాట పట్టిస్తారా ?
- ఈపీడీసీఎల్ లోనే కొనసాగాలంటున్న మెజారిటీ శాతం ప్రజలు



అనకాపల్లి, జనవరి, 04, ప్రభాతవార్త

ఆర్‌ఈసీఎస్... ప్రభుత్వ విద్యుత్ ఛార్జీల కంటే తక్కువ ధరకు విద్యుత్ ను అందించడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి పీవీ రమణ, మరికొందరు పెద్దలు ఏర్పాటు చేసిన సంస్థ ఇది. నేడు రాజకీయ నాయకులకు ఏటీఎం కార్డుగా మారిపోయింది. కనుకనే లాభాల్లో నడిచే సంస్థ కాస్తా నష్టాల బాట పట్టింది. కనుకనే ప్రభుత్వం దీనిని విలీనం చేసి లాభాల బాట పట్టించింది. నష్టాల్లో ఉన్న ఆర్‌ఈసీఎస్ ను ఈపీడీసీఎల్ లో విలీనం చేయడం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు నచ్చలేదట. మళ్లీ వెనక్కి తీసుకురావాలనే ప్రయత్నాలు మొదలెట్టారు. ఇందుకు ఆయన చెబుతున్న కారణాలు కూడా హాస్యాస్పదంగా ఉంది. గత రెండు దశాబ్దాలుగా అధికార పార్టీ నాయకులకు ఆర్‌ఈసీఎస్ కామధేనువు లాంటిది. ఎన్ని కోట్లు దోచుకుతిన్నారో ప్రజలందరికీ తెలిసిందే. ఆర్‌ఈసీఎస్ లో ఉంటే విచ్చలవిడిగా దోచుకోవచ్చు. ఇపుడు బోర్డు లో విలీనమైంది రాబడి లేదు కనుక రాజకీయ నాయకులకు చేతులు కట్టేసినట్లుంది. విలీనం అయిన సంస్థ ను మళ్లీ వెనక్కి తీసుకురావడానికి ఎమ్మెల్యే కొణతాల అసెంబ్లీ సాక్షిగా కొన్ని నిజాలు సైతం దాచి పెట్టారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన ఆర్‌ఈసీఎస్ సంస్థ గురించి మాట్లాడారు. 2019 - 20 ఆర్థిక సంవత్సరంలో 1.83 కోట్లు, 2020 - 21 లో 1.93 కోట్లు లాభం వచ్చిందని చెప్పారు. కానీ 2018 - 19 లో 1.78 కోట్లు నష్టం వచ్చింది. ఈ విషయాన్ని అసెంబ్లీలో కొణతాల ఎందుకు ప్రస్తావించలేదు ? ఆర్‌ఈసీఎస్ ను బోర్డు లో విలీనం చేసాక 2023 జనవరి నుంచి డిసెంబర్ వరకూ అక్షరాలా 85 కోట్ల 68 లక్షల 65 వేల 135 రూపాయలు లాభం వచ్చింది. మరి ఆర్‌ఈసీఎస్ లో ఇంతకాలం ఈ లాభాలు ఎందుకు రాలేదన్న విషయం ఎమ్మెల్యే కొణతాల చెప్పగలరా ? ఇన్ని సంవత్సరాలు కోట్లాది రూపాయలు ఎవరి జేబులోకి వెళ్లాయి ? లాభాలలో నడుస్తున్న సంస్థ ను తిరిగి ఎందుకు వెనక్కి తీసుకువస్తున్నారు ? వెనక్కి తీసుకువచ్చి ఇంతకు మించి లాభాలు తీసుకురాగలరా ? ఆర్‌ఈసీఎస్ పరిధిలో నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. కొణతాల పెత్తనాన్ని మిగిలిన ఎమ్మెల్యే లు అంగీకరిస్తారా ? మూతపడ్డ తుమ్మపాల చక్కెర కర్మాగారం గురించి ఎందుకు మాట్లాడరు ? అసెంబ్లీలో ఆర్‌ఈసీఎస్ గురించే ఎందుకు ప్రస్తావించారు ? వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్‌ఈసీఎస్ ను బోర్డు లో విలీనం చేయాలని ఈ కూటమి నాయకులే డిమాండ్ చేసారు గా... ఇప్పుడెందుకు ఆ సంస్థ పై కొణతాల కు ప్రేమ కలిగింది ? ఆర్‌ఈసీఎస్ పరిధిలో ప్రజలు సంస్థ లో జరుగుతున్న అవినీతి ని చూసి బోర్డు లో విలీనం చేయాలని కోరుతున్నారు. మరి ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోరా ? ఆర్‌ఈసీఎస్ ను మళ్లీ వెనక్కి తీసుకువస్తే న్యాయ పోరాటం చేసి అయినా సంస్థను కాపాడుకుంటామని వినియోగదారులు భావిస్తున్నారు.

**కొణతాల చేతిలో అధికారం లేదా !!!**

ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తాను అధికార పార్టీ ప్రజా ప్రతినిధిననే విషయం మరిచిపోయారా ? ఆయన మాటలు చూసి ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌ఈసీఎస్ పరిధిలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగులకు కొన్ని నెలలుగా జీతాలు లేవట. ఇందుకోసం మళ్లీ ఆర్‌ఈసీఎస్ ను వెనక్కి తీసుకురావాలని చెబుతుండడం హాస్యాస్పదం. ఉన్నతాధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కారం చేయలేరా ? మీ ఆదేశాలు వారు బేఖాతరు చేస్తున్నారా ? జీవీఎంసీ అనకాపల్లి జోనల్ పరిధిలో పలు సమస్యలు పరిష్కారం కావడం లేదని మీరే చెబుతున్నారు. నల్లబెల్లం, రైవాడ సమస్యలపై ఏ అధికారం లేకున్ననూ పోరాడిన మీరు ఇపుడు అధికారంలో ఉండి కూడా సమస్యలు ఎందుకు పరిష్కరించలేకపోతున్నారు ? ఈ సమస్యలన్నీ వదలి మీరు ఆర్‌ఈసీఎస్ గురించి ఎందుకు మాట్లాడుతున్నారు ? ఇవన్నీ నియోజకవర్గ ప్రజలు కొణతాల తీరుపై ఆశక్తికరంగా చర్చించుకుంటున్నారు.

## పరిహారం తేల్చకుంటే భూములిచ్చేది లేదు..



అనకాపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

పోలవరం ఎడమ కాలువ భూసేకరణ కు పరిహారం విషయం తేల్చకుంటే భూమిలిచ్చేది లేదని రైతులు స్పష్టం చేశారు. నాగులాపల్లి శివారు జగ్గయ్యపేటలో భూముల పరిశీలనకు పోలవరం ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులు వచ్చారు. ఈ సందర్భంగా రైతులు తమ అభ్యంతరాలను అధికారులకు తెలిపారు. భూ సేకరణకు సంబంధించి గత ఏడాది నవంబర్ 21న పలు పత్రికల్లో నోటిఫికేషన్ ఇచ్చారని అన్నారు. వాస్తవానికి జగ్గయ్యపేట భూములను పోలవరం ఎడమ కాలువ భూ సేకరణలో భాగంగా 15 సంవత్సరాల క్రితమే అధికారులు తమ అధీనంలోకి తీసుకున్నారని అన్నారు. నాటి నుంచి పరిహారం కోసం ఎదురు చూస్తున్నామన్నారు. భూ సేకరణలో అంతా చిన్న చితక రైతులు ఉన్నారని, తమ అవసరాలకు భూములు అమ్ముకుందామన్నా, అప్పు తీసుకుందామన్నా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో బ్లాక్ చేసారని అన్నారు. 2023 డిసెంబర్ లో భూసేకరణ రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించి ఇపుడు మరలా భూసేకరణకు నోటిఫికేషన్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. భూ సేకరణకు తాము వ్యతిరేకం కాదని సరైన నష్టపరిహారం అందిస్తే నోటీసులు తీసుకుంటామని, అంతవరకూ తీసుకోమని చెప్పారు. పబ్లికేషన్ చేసిన నోటిఫికేషన్ కూడా తప్పుల తడకగా ఉందని, వాటిని సరిచేయాలని అన్నారు. ప్రధానంగా జగ్గయ్యపేట అగ్రహారం భూములు అటు జాతీయ రహదారికి, ఇటు రాష్ట్ర హైవే కు, అనకాపల్లి పట్టణానికి అతి దగ్గరగా ఉన్నాయని, ఈ భూముల మార్కెట్ విలువకు ప్రభుత్వం ప్రకటిస్తున్న ధరకు భారీ వ్యత్యాసం ఉందని అన్నారు. మార్కెట్ వాల్యూ గజం 30 వేల రూపాయలు, సెంట్ 15 లక్షలు ఉందని, మార్కెట్ వాల్యూ కు మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు యల్లపు వెంకట భాస్కర్, బొడ్డేడ నరేష్, డాక్టర్ దొరమ్మ నాయుడు, భీమరశెట్టి భాస్కరరావు, మహాలక్ష్మి నాయుడు, వరాహ, పెతకంశెట్టి సన్యాశినాయుడు, మళ్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ బ్రైలీ దినోత్సవ వేడుకలు

నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త



మండలంలోని గొడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం బ్రైలి దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు అప్పారావు ఆధ్వర్యంలో పాఠశాల ప్రత్యేక బోధనా ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ ఆధ్వర్యంలో జరిగాయి. అందులకు బ్రెయిలీ లిపిని కనిపెట్టిన లూయి స్ బ్రెయిలీ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ లూయిస్ బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలవేసి సత్కరించారు. పాఠశాల విద్యార్థులకు లూయిస్ బ్రెయిలి గొప్పదనం బ్రెయిలీ యొక్క గొప్పతనాన్ని బ్రైలీ లిపి ద్వారా ఉబెత్తుగా ఉండే అక్షరాలను తాకి చదవడం ద్వారా నేర్చు కుంటారని తద్వారా అందులకు విద్యాభ్యాసంలో ఎటువంటి ఆటంకులు లేకుండా విద్యను అభ్యసించ వచ్చునని పాఠశాల ప్రత్యేక బోధన ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ వివరించారు. పలువురు విద్యార్థులు బ్రెయిలీ గొప్పతనాన్ని ఆయన చుక్కల లిపి (బ్రైలీలిపి) కోసం ఎంత కృషి చేశారో విద్యార్థులకు తెలియజేశారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



అనకాపల్లి, జనవరి 4, ప్రభాతవార్త

మండలంలోని మామిడిపాలెం జెడ్పీపీ హైస్కూల్లో శనివారం పదవ తరగతి విద్యార్థులకు పౌర్ణమి సేవా సంస్థ చైర్మన్, డాక్టర్ కేకేవీఏ నారాయణరావు అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్రి రమేష్ జ్ఞాపకార్థం ఈ స్టడీ మెటీరియల్స్‌ను అందిస్తున్నామని, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తమ పౌర్ణమి సేవా సంస్థ ద్వారా గత 20 ఏళ్ల నుంచి నిరుపేద విద్యార్థులకు చేయూత అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల కోసం ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర్ణమి సేవా సంస్థ సభ్యులు బుద్ద సోమేశ్వరరావు, బొడ్డేడ కాశీ, మొల్లి నాగేశ్వరరావు, కర్రి త్రినాథ రావు, ఆడారి శివాజీ, కర్రి శివ, స్వాతి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి ప్రసాద్

నక్కపల్లి, జనవరి 4, ప్రభాతవార్త



నక్కపల్లి చేనేత కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీ లించారు. అంగన్వాడి కార్యకర్త దుర్గారాణి పనితీరు ను అభినందించారు. అంగన్వాడీ పిల్లలకు పిపి వన్, పిపి టు పుస్తకాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయనతోపాటు ఎండిఓ దెండుకూరు సీతారామరాజు, సూపర్వైజర్ లలిత,సత్య ఉన్నారు.

## వర్చువల్ సభ స్థల పరిశీలన..

నక్కపల్లి, జనవరి 4, ప్రభాతవార్త



ఈ నెల ఎనిమిదో తేదీన భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా బల్క్ సెంటర్ వర్చువల్ శంకుస్థాపనకు సంబంధించి సభ వేదిక స్థలాన్ని మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి ప్రసాద్, ఎండిఓ దెండుకూరు సీతారామరాజు, ఈఓపీఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, ఆర్ఐ కన్నబాబు తహశీల్దార్ పలు అధికారులు పరిశీలించారు. జన సమీకరణకు సంబంధించి జన సమీకరణకు సంబంధించి పలు సూచనలు చేశారు. అనంతరం రాజయ్యపేట సచివాలయాన్ని తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన విద్య

చోడవరం, జనవరి 4, ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటు మెరుగైన విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది అందులో భాగంగా పిల్లలకు ఆటపాటలతో పాటు కథల పుస్తకాలను కాపీ రైటింగ్ పుస్తకాలను స్థానిక పంచాయతీ సీనియర్ మెంబర్ టి.శ్రీనివాస్ చేతుల మీదుగా ద్వారకా నగర్ కోపరేటివ్ కాలనీ అంగన్వాడీ సెంటర్ల లో పుస్తకాలను పంపిణీ చేశారు. మెంబర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలకు పౌష్టిక హారంతో పాటు గర్భిణీలకు బాలింతలకు కిషోర్ బాలికలకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారని తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలు వారి నైపుణ్యాన్ని ప్రదర్శించడం చాలా ఆనందంగా ఉందని తెలి పారు. అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చక్కగా విద్యను బోధించడం చాలా సంతోషదాయకమని గుర్తు చేశారు. అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, ఈశ్వరమ్మ, మహిళా పోలీస్ మౌనిక, పిల్లల తల్లిదండ్రులు, ద్వారపూడి అరుణ శ్రీనివాసరావు, బాబీ బోయిన దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.



### ఇత్తడి గరుడ వాహనానికి 102 ఏళ్లు..

సరిగ్గా 1922 జనవరి 5న స్వామి వారి గరుడ వాహనాన్ని ప్రారంభించారు - రేపటికి 102 ఏళ్లు.

శతాబ్దం దాటినా చెక్కుచెదరని కళా నైపుణ్యం ఆ నాటి శిల్పుల సొంతం..

నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

## చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి ప్రసాద్





నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

మండలంలోని అమలాపురం రాజయ్యపేట పంచాయతీలను ఆకస్మికంగా మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. సచివాల సిబ్బందికి పలు ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మొక్కలు నాటే కార్య క్రమాన్ని చేపట్టారు. సర్పంచ్ శంకర్రావు, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈఓపిఆర్ డి.మజ్జి శ్రీనివాస రావు, కార్యదర్శి సత్యనారాయణ, సూరకాసుల పెద్ద గోవిందు, ఎరుపల్లి అప్పలరాజుతోపాటు ఉన్నారు.

## ఉన్నతంగా చదవండి .. మంచి భవిష్యత్తు నిర్మించుకోండి : కొప్పిశెట్టి





నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

తల్లిదండ్రులు ఆశించే రీతిలో ఉన్నతంగా చదవండి ఆ చదువు ఒక మంచి భవిష్యత్తును నిర్మించుకునే విధంగా జీవితానికి ఉపయోగపడుతుందని, ఆ విధంగా ప్రతి ఒక్క విద్యార్థి ముందడుగు వేయాలని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. నక్కపల్లి ప్రభుత్వ మహిళా కళాశాలలో డొక్కా సీతమ్మ, మధ్యాహ్న భోజన పథకం ను శనివారం ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యక్షతన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, సర్పంచ్ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగ సుధాకర్ తదితరుల చేతుల మీదుగా ప్రారంభించారు. నేరుగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు ముందుగా జరిగిన కార్యక్రమంలో డొక్కా సీతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నక్కపల్లి ప్రాంతం పరిశ్రమగా అభివృద్ధి చెందబోతుందని, అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కలగబోతుందని ఇది ఒక భాగమైతే ఉన్నత చదువులు చదివితే ఉన్నతమైన స్థితి వస్తుందని సమాజం గర్వపడే విధంగా చదవాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడానికి గల కారణం పేద విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదువుకోవాలని ఉద్దేశంతో ఏర్పాటు చేశారని అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రాధాన్యతను మండల బిజెపి అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా డ్రగ్స్ పై విద్యార్థులు స్కిట్ వేశారు. ఎంఈఓలు నరేష్, వేమగిరి నూకరాజు, ప్రధానోపాధ్యాయులు సుందర రావు, అధ్యాపకులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఉప సర్పంచ్ వీసం రాజు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్, టిడిపి పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, అల్లాడ సన్యాసిరావు, కొప్పిశెట్టి వీరబాబు, నగిరెడ్డి వెంకటరమణ తోపాటు పలువురు ఉన్నారు.

## భద్రాచలం శ్రీ రాముని సేవలో పాల్గొన్న కర్రి సాయికృష్ణ

అనకాపల్లి, జనవరి 4, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించి, శ్రీ సీతారామచంద్ర స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. భద్రాచలం పుణ్యక్షేత్రం భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని, ఇక్కడ స్వామి వారి ఆశీస్సులు పొందటం ఎంతో గొప్ప అనుభూతి నిచ్చిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సాయికృష్ణ రాష్ట్రానికి శాంతి, అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం స్వామివారిని ప్రార్థించారు. తెలుగు ప్రజల ఆధ్యాత్మిక సంప్రదాయాలను గౌరవిస్తూ, ప్రజలకు సేవ చేయడం ప్రతి నాయకుడి బాధ్యత అని అన్నారు. శ్రీ రాముని ఆశీస్సులు అందుకోవడం నాకు జీవితంలో మరపురాని సందర్భమని, భద్రాచలం పుణ్యక్షేత్ర సందర్శన ప్రతి ఒక్కరి జీవితంలో ప్రత్యేకమైన అనుభూతి కలిగిస్తుందని పేర్కొన్నారు. సాయికృష్ణ వెంట యలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్, సాయిరాం, సోము నాయుడు, రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో లూయి బ్రెయిలీ దినోత్సవ వేడుకలు

చోడవరం, జనవరి 4, ప్రభాతవార్త



చోడవరం భవిత కేంద్రంలో శనివారం లూయి బ్రెయిలీ దినోత్సవ వేడుకలు ఘన ఘన ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కే సింహాచలం ముఖ్య అతిథిగా హాజరై లూయి బ్రెయిలీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఐ.వి. రామిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పీ.వీ.రమణిలు కూడా లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఎంఈఓ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ జీవితం, వారి గొప్పతనాన్ని వివరిస్తూ అందులకు జ్ఞాన కవాటాలను ప్రసా దించిన మహనీయుడు అని శ్రీ లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు. బ్రెయిలీ గొప్పతనాన్ని బ్రెయిలీ లిపి ద్వారా అందులో చదవడం రాయడం అనేది ఆరు చుక్కల ద్వారా నేర్చుకుంటారని గుర్తు చేశారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.వి.రామిరెడ్డి మాట్లాడుతూ బ్రెయి లీ గొప్పతనాన్ని బ్రెయిలీ లిపి ద్వారా అందులో చదవడం రాయడం అనేది నేర్చుకుంటారని తెలిపారు. కాబట్టి దివ్యాంగులు అందరూ వారి దైనందిన జీవితంలో ఎన్నో ఎన్నో కష్టాలను, సవాళ్లను ఎదుర్కొ న్నవారే అని వివరిస్తూ హెలెన్ కెల్లర్, స్టీఫెన్ హాకిన్స్ వంటి గొప్ప వారిని ఒకసారి గుర్తు చేశారు. భవిత కేంద్రం ఉపాధ్యాయులు కే.సత్యనారాయణ దివ్యాంగ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ద్వారా అందిస్తున్న వివిధ రకాల సదుపాయాలు వివరిస్తూ ఆర్.పీ.డబ్ల్యు.డి.యాక్ట్ 2016 ప్రాముఖ్యత ను గురించి వివరించారు.ఐఈ ఆర్పి రమేష్, సి.ఆర్.ఎం.టి. కె.వి.ఎం నాయుడు, రవిశంకర్ పాల్గొన్నారు.

## వెంకన్నపాలెంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలు



చోడవరం, జనవరి 4, ప్రభాతవార్త

చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామంలో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్ర మంలో భాగంగా గ్రామంలో పలుచోట్ల కాలువలను శుభ్రం చేయడం జరిగింది. అలాగే అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలను క్లీన్ చేసి బ్లీచింగ్ కూడా చల్లారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి జే.గంగాధర్. సర్పంచ్ మొల్లి ఈశ్వర రావు, ఎంపీటీసీ మురిగితి రమణ, ఆశాకార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభం

గొలుగొండ జనవరి 4, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కృష్ణాదేవిపేట జూనియర్ కళాశాలలో శనివారం ప్రారంభించారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న యాదగిరి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందించాలని ఉద్దేశంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. స్థానిక సర్పంచ్ లోచుల సుజాత తో కలిసి ఎంపీపీ గజ్జలపు మణికుమారి, స్థానిక కూటమి నాయకులు బొడ్డు జమీలు, చిటికెల చిట్టిబాబు ప్రారంభించారు. విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తద్వారా విద్యపై మరింత మక్కువ పెంచుకొని ఎంపీపీ అన్నారు. ఉప సర్పంచ్ కుండల కొండమ్మ, టీడీపీ నాయకులు పెట్ల నారాయణ మూర్తి,బొడ్డు జమీలు, గాడి అప్పలనాయుడు, చిటికెల చిట్టిబాబు, పోతల రాజుల నాయుడు చైర్మన్లు స్వామినాయుడు, లగుడు రాజులునాయుడు, మువ్వల సత్యనారాయణ, కళాశాల ప్రిన్స్ పాల్ కె.శ్రీ హరి, అదనపు ప్రిన్స్ పాల్ రుత్తల గంగరాజు, అధ్యాపకులు, పాల్గొన్నారు.




## ఫిజికల్ టెస్ట్ సాధన కోసం రన్నింగ్ ట్రాక్ నిర్మాణం

గొలుగొండ జనవరి 4, ప్రభాతవార్త



నిరుద్యోగి యువతీ యువకులు ఉద్యోగ అవకాశాల కోసం నిత్యం ఫిజికల్ సాధన కోసం ఏఎల్ పురం హైస్కూల్లో 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ నిర్మాణం. కృష్ణదేవపేట ఎస్ఐ తారకేశ్వర రావు చొరవతో నిరుద్యోగ యువతీ యువకుల కోరిక మేరకు శనివారం రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులు చేపట్టారు. ప్రతినిత్యం రోడ్లు వెంట రన్నింగ్ ప్రాక్టీస్ ఫిజికల్ ఫిట్నెస్ కోసం పాటుపడుతున్న వారికి అందుబాటులో ఉండేలా ఈ ట్రాక్ నిర్మాణం చేపట్టినట్టు ఎస్సై తెలిపారు. ప్రతినిత్యం హైవేలు వెంట తారు రోడ్డుపై పరుగులు పెట్టే యువకులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండే విధంగా హై స్కూల్ లోనే ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో ప్రతినిత్యం రోడ్లపైకి వెళ్లే అవసరం ఉండదని ఉదయాన్నే హై స్కూల్ గ్రౌండ్ కి వచ్చి సాధన చేయవచ్చు అన్నారు. ట్రాక్ తో పాటు లాంగ్ జంప్ సాధనకు కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైవే కాంట్రాక్టర్ రంజిత్ ఎస్ఆర్సి కంపెనీ తోపాటు, సత్య నారాయణ ఇందుకు సహకరించాలని కోరగానే తక్షణమే సహాయం అందించి రాళీ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, పిడివెంకటరమణ ఇందుకు అణువుగా సహకరించాలని ఇకమీదట పోటీ పరీక్షలు హాజరై నిరుద్యోగులు ఈ ట్రాక్ను ఉపయోగించుకోవచ్చని అన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ప్రత్యేక అధికారి



మాకవరపాలెం జనవరి 4 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించిన ప్రత్యేక అధికారి రామ్మోహన్రావు పరిస్థితులను సమీక్షించారు. ఈ మేరకు శనివారం మండలంలోని జి. గంగవరం కొండల అగ్రహారం జి. నగరం లచ్చన్న పాలెం గ్రామాలలో ఎంపీడీవో సీతామహాలక్ష్మితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను నేరుగా పరిశీలించారు. జీ.గంగవరం పంచాయతీలో సంపద కేంద్రం సందర్శించి, తడి పొడి చెత్తను ఏ విధంగా వినియోగిస్తున్నది పరిశీలించారు. అదేవిధంగా లచ్చన్నపాలెంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులతో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని అధికారులు పరిశీలించారు. ప్రత్యేక అధికారి రామ్మోహన్ రావు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులపై పంచాయతీ కార్యదర్శి సర్పంచులు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేయాలని సూచించారు. జి.గంగవరంలో టిడిపి సీనియర్ నాయకులు సబ్బవరం వెంకటరమణ సర్పంచ్ సబ్బవరం సత్యవతి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

చోడవరం, జనవరి 4, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం చాలా ఆనందదాయక మని గతంలో పదవ తరగతి వరకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేశారని ఇప్పుడు ఇంటర్ విద్యార్థులకు కూడా అమలు చేయడం హర్షినియమని గుర్తు చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ పురందేశ్వరి, విద్యాశాఖ మినిస్టర్ లోకేష్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకుని కళాశాలకు మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఎమ్మెల్యే రాజు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు అనంతరం వడ్డాది, కొత్తకోట కళాశాలలో పాల్గొని మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, చోడవరం నియోజకవర్గం స్పెషలాఫీసర్, మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు, మండల విద్యాశాఖ అధికారి సింహాచలం, ఎంపీపీ గాడి కాసులమ్మ, అనకాపల్లి పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లిబాబు, పంచాయతీ సెక్రటరీ నారాయణరావు, మాజీ జెడ్పిటిసి మత్స్యరాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అడ్డూరు గోపి, పప్పు శ్రీనివాస్, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం



గొలుగొండ,జనవరి 4, ప్రభాతవార్త

మండల భవిత కేంద్రంలో బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయి బ్రెయిల్ జయంతి నిర్వహించారు. మొదట గా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జోగంపేట హై స్కూలు ప్రధానోపాధ్యాయాని వి.సరోజినీ మాట్లా డుతూ అంధులు స్పర్శ జ్ఞానంతో చదివేందుకు, రాసేందుకు వీలుగా లిపిని తయారు చేసిన మహనీ యుడు లూయిస్ బ్రెయిల్ అని అన్నారు. ఏఎల్ పురం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు నాగభూషణం ఆధ్వ ర్యంలో బ్రెయిలీ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం వికలాంగ విద్యార్థులకు నిర్వహించిన పలు పోటిల్లో గెలుపొందిన వారికీ బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీయుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రాజుబాబు, స్పెషల్ ఎడ్యూకెటర్ అప్పారావు, మాణిక్యం, ఐఆర్పి కె.రమణి, ఎస్ఆర్పిలు సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రణాళికపై గ్రామ సభలో చర్చ జరగాలి..

గొలుగొండ జనవరి 4, ప్రభాతవార్త




గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై గ్రామ సభల్లో విస్తృతంగా చర్చ జరగాలని సర్పంచ్ లోచుల సుజాత అన్నారు. ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీ, సిహెచ్ నాగపురంలో సర్పంచ్ల అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముందుగా గ్రామ సర్పంచులు లోచల సుజాత, రఘురామచంద్రరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఇప్పటివరకు తీసుకున్న చర్యలను, కార్యక్రమాలను గ్రామ ప్రజలకు వివరించి. ఇక ముందు గ్రామాభి వృద్ధికి చేయబోయో పనుల గురించి, కార్యక్రమాల గురించి గ్రామ ప్రజలు, పెద్దలు, ప్రజా ప్రతినిధులకు వివరిస్తూ వారి సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ఇటీవల జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతోపాటు రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని మీరు అన్నారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ గజ్జలపు మణికుమారి హాజరై మాట్లాడారు. ఈఓపిఆర్ డి శ్రీనివాస రావు, ఎంపీటీసీ మామిడి కృష్ణ, వైస్ సర్పంచ్ కుండల కొండ తల్లి, కూటమి నాయకులు బొడ్డు జమీలు,లగుడు రాజుల నాయుడు, బొప్పన ప్రసాద్, మాజీ సర్పంచ్ కొలగాన రామారావు, వివిధ శాఖల అధికారులు,పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు హాజరవడం జరిగింది.

## సంజాయిషీ అడగకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేశారు..

నర్సీపట్నం, జనవరి 4,ప్రభాతవార్త

సంజాయిషీ ఇవ్వకుండా తనను వైసీపీ నుంచి సస్పెండ్ చేశారని నర్సీపట్నం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, 17వ నార్డు కౌన్సిలర్ గుడబండి ఆదిలక్ష్మి అన్నారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సస్పెండ్ చేసే ముందు సంజాయిషి అడగాలని, నోటీసులు ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ అలా చేయకుండా తనను సస్పెండ్ చేయడం నర్సీపట్నం వైసీపీ అహంకార ధోరణికి నిదర్శనమన్నారు. డిసెంబరు 31 స్పీకర్ అయ్యన్న సమక్షంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంకు వెళ్లినందుకు తనను సస్పెండ్ చేశారని, ఆ కౌన్సిల్ సమావేశంకు తనతో పాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి కూడా వచ్చారని, కానీ తనను మాత్రమే సస్పెండ్ చేయటం ఏంటని ప్రశ్నించారు. 2011లో మాజీ సీఎం జగన్ వైసీపీని స్థాపించినప్పటికీ నుంచి పార్టీలో ఉన్నానన్నారు తనకు చైర్ పర్సన్ తప్పా మరే ఇతర పదవులు ఇవ్వలేదని చెప్పారు. చైర్‌పర్సన్ పదవి ఇచ్చి తనను ఒక పావులా వాడుకున్నారని ఎద్దేవా చేశారు. కేవలం కొబ్బరికాయలు కొట్టేందుకే తనను పరిమితం చేశారన్నారు. కోటిన్నర ఎంపీ ఫండ్ కోసం తనకు తెలియకుండా ఎంపీకి సంపారని, ఈ విషయమై గ్రాంటు మంజూరైనందని ఎంపీ తనకు చెప్పేంత వరకు ఈ విషయం తెలయలేదన్నారు. రెండేళ్ల చైర్పర్సన్ గడువు తర్వాత తనతో బలవంతంగా రాజీనామా చేయించారన్నారు. తనను సస్పెండ్ చేయడానికి గల కారణం ఎస్సీ మహిళననే అన్నారు. తమవెనుక ఉన్న ప్రజల నిర్ణయం మేరకు ముందుకు వెళతామని స్పష్టం చేశారు. గుడబండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సాగరలో ఘనంగా బలి పండుగ



డుంబ్రిగుడ రూరల్, జనవరి 4, ప్రభాతవార్త

మండలంలోని సాగర పంచాయతీ కేంద్రం వద్ద గిరిజన ఆచార సంప్రదాయ ప్రకారం నిర్వహిస్తున్న బలి పండగను మూడు రోజులుగా ఘనంగా నిర్వహించారు. బలిదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి శనివారం పంచాయతీ కేంద్రంలో వంగ రంగ వైభవంగా బలిదేవతకు ఊరేగింపు చేసి గిరిజన సంప్రదాయ ఆడ, మగ తేడా లేకుండా థింసా నృత్యాలతో ప్రజలందరూ ఆనందంగా ఆచార వ్యవహారాలను నిర్వహించుకున్నారు.

## మధ్యాహ్న భోజన పథకం సద్వినియోగం చేసుకోండి..

పాడేరు,జనవరి4, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజన పథకంతో ఇంటర్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పడతాయని అన్నారు. విద్యార్థుల లక్ష్యాలు నిర్దేశించుకుని ఉన్నతంగా చదువుకోవాలని చెప్పారు. డే స్కాలర్ల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 20 జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. 2900 మంది ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతోందన్నారు. కళాశాలలో ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వ చర్యలు చేపట్టిందన్నారు. విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేస్తున్నారని అన్నారు. తమిళనాడు, కర్నాటక, తెలంగాణా, కేరళ రాష్ట్రాలతో పోలిస్తే బాలికల విద్యలో వెనుక బడి ఉన్నా మన్నారు. తలిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ దిశా నిర్దేశం చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. మధ్యాహ్న భోజన పథకం సదుపాయం లేక డ్రాపౌట్లు పెరుగుతున్నాయని అన్నారు. డ్రాపౌట్లు నివారణకు, విద్యార్థులు ఉన్నత చదువులకు మధ్యాహ్న భోజనం దోహద పడుతుందన్నారు. ఇంటర్ విద్యార్థులకు మంచి పోషక ఆహారం లభిస్తుందన్నారు. మధ్యాహ్న భోజనం చేసి చదువుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పథకం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. సమాజంలో ప్రతీ విద్యార్థి ఆదర్శంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు భోజనాలు వడ్డించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, జనసేన నేత పంపూరు గంగులయ్య, ఎంపిపి సోనారి రత్న కుమారి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికి తీయడానికే వైజ్ఞానిక ప్రదర్శనలు..

పాడేరు,జనవరి4,ప్రభాతవార్త



విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మా తనూజా రాణితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మూడు నెలలకు ఒకసారి పాఠశాలలో నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు పర్యావరణం,, గ్లోబల్ వార్మింగ్, వరద హెచ్చరికలు, నీటి సద్వినియోగం, వర్షాల నిర్వహణపై ప్రదర్శనలు ఏర్పాటు చేసారని అన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేసిన ప్రదర్శన అద్భుతంగా ఉందన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలలో చదివిన అంశాలను ప్రదర్శించారని విద్యార్థులను అభినందించారు. అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మ తనూజా రాణి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో మరిన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సహించాలని చెప్పారు. గిరిజన విద్యార్థులు అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. క్రీడారంగంలో ఆసక్తి విద్యార్థులను జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ముందుగా అబ్దుల్ కలాం, సర్ సివిరామన్ సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన తిలకించి విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. గత నెల 30న విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసాపత్రాలు అందజేసారు. అరడకోట ఆశ్రమ పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఎం.శరత్ కుమార్ స్టాఫ్టర్ ప్రజెంటేషన్ విభాగంలో కన్సోలేషన్ బహుమతి గెలుచుకున్నారు. క్విజ్ టీం 1లో పి.ఈశ్వరమ్మ, కె. సింహాచలం, (అరడకోట) ఎస్.సుమాంజలి (కెజిబివి,హుకుంపేట), క్విజ్ టీం-2లో ఎస్.పర్వీన్ (ఉప్ప) జె.చాందిని (చింతపల్లి) మీర్షిని (గుత్తులపుట్టు) బహుమతులు గెలుచుకున్నారు. పోస్టర్ 1 విభాగంలో కె. విజయేంద్ర (అరడకోట) ఎం.అఖిల ప్రియ, (హుకుంపేట) పోస్టర్ 2లో కె.భాగ్యలక్ష్మి (హుకుంపేట) పి. అజిత్ కుమార్ (అరడకోట) రీల్స్ విభాగంలో పి.సందీప్, (అరడకోట) జి.రామా వెంకట విద్యాసాగర్ బాబు (జి.మాడుగుల) విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అతిథుల చేతుల మీదుగా అందజేసారు. జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, శేషగిరి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 28 పీసా గ్రామాలకు ప్రశాంతంగా ఎన్నికలు



గూడెంకొత్తవీధి, జనవరి 4, ప్రభాతవార్త

మండలంలో 28 పీసా గ్రామాలకు ప్రజా ప్రతినిధులు అధికారుల ఆధ్వర్యంలో శనివారం ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. 28 పీసా గ్రామాలకు ఉపాధ్యక్షులుగా కార్యదర్శులుగా పలువురు ఎన్నుకోబడ్డారని ఎన్నికైన అభ్యర్థులకు అధికారులు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు కృషి చేస్తున్నారన్నారు. మిగిలిన పీసా గ్రామాలకు ఆదివారం ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ప్రారంభం

చింతూరు, జనవరి 4, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే నడపబడుతున్న 498 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనవరి 4 నుండి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు. అందులో భాగంగానే చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి జగన్నాథం ఈ పథకాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం డేస్ కలర్ విద్యార్థుల పాలిట వరమని, ప్రతి ఒక్క డే స్కాలర్ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు దరా చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. తదనంతరం చింతూరు మండల విద్యాశాఖ అధికారి ఎంఈవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మధ్యాహ్నం ఆహారం తీసుకున్న వారిలో ఆరోగ్యం బాగుంటుందని, ఆరోగ్యం బాగుంటేనే విద్యార్థులు సజావుగా సాగుతుందని, తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఏవో రాజ్ కుమార్, టిడిపి,జనసేన మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న పథకంతో విద్యా ప్రమాణాలు మెరుగు..

చింతపల్లి జనవరి 4 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని అందులో భాగంగానే జూనియర్ కళాశాలలో డేస్ కాలర్ల కోసం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ స్పష్టం చేశారు. మధ్యాహ్నం భోజన పథకం ప్రవేశపెట్టడంతో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి ఆరో నుండి ప్రవేశపెట్టిన ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జెసి లాంచనం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకం అమలుతో విద్యార్థులు మధ్యాహ్న సమయం వృధా చేసుకునే అవకాశం లేకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. తద్వారా విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా భోజన సమయం అదనంగా మిగులుతున్నందున విద్యా ప్రమాణాలు కూడా మరింత మెరుగుపడి నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. అంతేకాకుండా డ్రాప్ అవుట్ సఖ్య తగ్గుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పథకం అమలుకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఉన్నత విద్యాశాఖ అధికారులకు జెసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెసి విద్యార్థులకు భోజన పదార్థాలను స్వయంగా వడ్డించారు. అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు, జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలతో కూడిన చదువే జీవితానికి బంగారు బాట

హుకుంపేట, జనవరి 4, ప్రభాతవార్త



నేటి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తే వారి జీవితం బంగారు బాట అవుతుం దని అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం విద్యా ర్థులకు సూచించారు. శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలకే పరిమితమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఇప్పుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు విస్తరింపజేయడం నిజంగా విద్యార్థుల అదృష్టంగానే తాను భావిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం లాంఛనంగా ప్రారంభించడం విద్యార్థుల పాలిట వరంగా భావించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతి విద్యార్థి ఉపయోగించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో విద్యా ర్థులంతా హాస్టల్లో ఉండేవారని ఇప్పుడు డేస్ కలర్స్ సంఖ్య భారీగా పెరిగిందన్నారు. అందువలన డేస్ కాలర్స్‌కి ఇచ్చే హాస్టల్ ఫెసిలిటీస్‌ని అందించలేకపోతుందని అందువలన జూనియర్ కళాశాల మధ్యాహ్న భోజన పథ కాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇది డేస్ కలర్స్‌కు ఎంతో ఉపయోగకరమన్నారు. ఇంటర్మీడి యట్ జంక్షన్ లాంటిదని ఎవరు ఏ దారిలోకి వెళ్ళాలో నిర్ణయించేది ఇంటర్మీడియటేనని ఆయన పేర్కొన్నారు. ఇంటర్ లో చదివిన చదువు, తీసుకున్న గ్రూపే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు. ఈరోజు అనేకమంది విద్యార్థులు చదువు ఆపేసి ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో తిరుగుతున్న వారిని ప్రతి ఒక్కరు గమనించాలని ఆయన సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈ వయసు లో చెడు వ్యసనాలకే ఎక్కువ ఆకర్షిస్తూ ఉంటారని ఏవైతే మన బలహీనతలు ఉన్నాయో దాని నుంచి బయట పడినప్పుడే ఉత్తమ జీవితాన్ని మనం పొందగలుగుతామన్నారు. తల్లిదండ్రులను విద్యను నేర్పే గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. మీరు బాగుండాలని కోరుకునేది కేవలం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మాత్రమేనని ఆయన అన్నారు. నా విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎప్పుడూ గురువు తప్పిస్తూ ఉంటాడన్నారు. అందుకే వారికి అగ్రస్థానం ఇవ్వాలని ఆయన సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈఓఎస్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ కొట్టగుల్లి సింహాచలం, విద్యార్థుల కమిటీ చైర్మన్ కించభూదేవి, వైస్ చైర్మన్ గోవిందరావు సర్పంచ్ సాంబశివరావు, వార్డ్ మెంబర్ అనిల్ పాల్గొన్నారు.

## వైద్యం అందించడమే లక్ష్యం - కాలినడకైనా సిద్ధం

గూడెంకొత్తవీధి జనవరి 4 ప్రభాతవార్త



గిరిజన మారుమూల ప్రాంతా ప్రజలకు వైద్యం అందించడమే లక్ష్యంగా దారకొండ వైద్యాధికారిని డీకే హిమబిందు విధులు నిర్వహిస్తున్నారు. కాలినడకన కిలోమీటర్ల మేర గ్రామాలకు చేరుకొని వైద్యాన్ని అందిస్తున్నారు. గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆమె ప్రజలకు సూచించారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పరమసింగవరం గ్రామంలో గిరిజనులు జ్వరాలతో బాధపడుతున్నారని ఆశా కార్యకర్త ఇచ్చిన సమాచారంతో వైద్యాధికారి డీకే హిమబిందు వైద్య సిబ్బంది ఎనిమిది కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి గ్రామానికి వెళ్లారు. గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 89 మంది గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పదిమంది జ్వర బాధితులకు రక్తపూతలు స్వీకరించి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, గ్రామంలో వైరల్ జ్వరాలతో బాధపడుతున్న గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించామన్నారు. జ్వర బాధితుల్లో మలేరియా నిర్ధారణ కాలేదన్నారు. ప్రస్తుతం వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల గిరిజన గ్రామాల్లో అతిసార, జ్వరాలు ప్రబలుతున్నాయని ఆమె తెలిపారు. జ్వరాలు ప్రబలిన వెంటనే బాధితులు ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. జ్వరాలను నిర్లక్ష్యం చేయరాదని, మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలని ఆమె సూచించారు. గిరిజనులు పసర మందులు, నాటు వైద్యానికి దూరంగా ఉండాలన్నారు. గిరిజనులు మంచులో తడవకుండా గా, చలి నుండి రక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాలింతలు, గర్భిణీలు క్రమంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలన్నారు. చిన్నారుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్రమంగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు సీతా , మత్స్య కొండ పారామెడికల్ సిబ్బంది బాలకృష్ణ, శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని ఛేదించిన డొంకరాయి జలవిద్యుత్ కేంద్రం..

మోతుగూడెం, జనవరి4, ప్రభాతవార్త



ఏ.పి జెన్ కో సీలేరు కాంప్లెక్స్ డొంకరాయి జలవిద్యుత్ కేంద్రం 2024–2025 సంవత్సా రానికి సంబందించి మార్చి 31వ తేదినాటికి 95.14 మిలియన్ల యూనిట్ల విద్యుత్ ఉత్పతి చేయలని ఏపి జెన్ కొ సంస్ద టార్గెట్ ను నిర్దేశించింది. అయితే మూడు నెలలు ముందుగానే (2024డిసెంబరు 26) తేది నాటికే నిర్దేశించిన లక్ష్యాన్ని చేదించారు. మరొ మూడు నెలలపాటు అదనపు విద్యుత్ ఉత్పత్తి అందించుటలో సంస్దను లాభాల బాటలో పరుగులు పెట్టించుటలో ఇక్కడ అధికారులు సిబ్బంది సంసిద్దంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు అధికారులకు సిబ్బందికి అభినందనలు తెలియచేసారు. డొంకరాయి పవర్ హౌసునందు శనివారం కేక్‌ను కట్ చేసి అదనపు విద్యుత్ అందించుటలొ సీలేరు కాంప్లెక్స్ ఉద్యోగుల శ్రమకు టార్గెట్‌ను అధిగమించిన ఆనందాన్ని అందరితో పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ చినకామేశ్వరరావు డిఈ భాస్కరరావు, ఏడిఈ చంద్రమోహన్ జెన్ కొ సిబ్బంది పాల్గోన్నారు.

## చింతూరు ఏఎస్పీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు మిలిషియా కమాండర్



చింతూరు, జనవరి 4, ప్రభాతవార్త

మా వోయిస్టు మలి షియా కమాండర్ తెల్లం బుద్రు శనివారం చింతూరు ఏఎస్‌పి ఎదుట లొంగి పోయాడు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ పంకజ్ కుమార్ మీనా మాట్లాడుతూ, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సిఆర్ క్యాంపులు పెరగడంతో మావోయిస్టు ప్రభావిత ప్రాం తాలు కుదించబడుతున్నాయని, లొంగుబాటు లేదా అరెస్ట్ కావడం లేదా ఎన్కౌంటర్ లో చనిపోవడం తప్ప మావోయిస్టులకు వేరే దారి లేదని, పోలీసుల కదలికలు పెరగడంతో లొంగుబాటు పడుతున్నట్టు ఆయన ప్రకటించారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డులు అందజేస్తామని, ప్రభుత్వపరంగా ఆదుకుంటామని జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంత జీవనం గడపాలి అనుకున్న వాళ్లు ప్రశాంతంగా వచ్చి లొంగిపోవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సిఆర్పిఎఫ్ కమాండెంట్ పి.దివాకర్ చింతూరు ఎస్ఐ రమేష్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతను చిత్త శుద్ధితో నిర్వహిస్తా..



అరకులోయ, జనవరి 4, ప్రభాతవార్త

ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, తన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని బొండాం గ్రామ పెసా కమిటీ ఉపాధ్యక్షుడు సుంకరి ఆనంద్ అన్నారు. ఆయన మాట్లాడుతూ పైసా కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందన్నారు. తనపై ఉంచిన బాధ్యతను చెత్త శుద్ధితో నిర్వర్తిస్తానన్నారు. పీసా కమిటీ విధివిధానాలు గురించి నేను చదివిన న్యాయ శాస్త్రంలో గిరిజన ప్రజల స్వా పరిపాలన విధి విధానాలను పీసా చట్టం గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని. అలాగే పిసా చట్టంలో గిరిజన సంఘాలు హక్కులు, చట్టబద్ధంగా గుర్తించి పంచాయతీ సమస్యలు రక్షింపబడే వాతావరణాన్ని పెంపొందిం చడానికి బలమైన శక్తిగా ఉపయోగపడుతుందని ఆయన గుర్తుచేశారు. కాగా బొండం పెసా కమిటీ ఎన్నికల్లో కార్యదర్శిగా బారికి శైలజ ను ఎన్నుకున్నారు.

## జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చెక్ అందజేసిన బొర్రా..



పాడేరు, జనవరి4, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కమిటీ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్,సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేనేజింగ్ కమిటీ సభ్యులు మెంబర్షిప్ డ్రైవ్ కృషి ఫలితంగా శనివారం కలక్టరేట్ లో జిసిసి డైరెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ లైఫ్ సభ్యులు బొర్రా నాగరాజు రూ.25 వేల చెక్కును పాటర్న్ సభ్యులుగా చేరి కలెక్టర్ దినేష్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎస్ గంగ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.గౌరీశంకర్రావు పాల్గొన్నారు. మరి కొంతమంది లైఫ్ సభ్యులను పాట్రన్ సభ్యులను చేర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

## 7న అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

రాజవొమ్మంగి, జనవరి 4, ప్రభాతవార్త

7 తేదీ మంగళవారం రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉదయం తొమ్మిది గంటలకు బోడ్లగొంది, లోతావారి వీధి గ్రామాలకు నిదానంగా మంజూరైన అంగన్వాడీ కేంద్రాల హెల్పర్ (ఆయా) పోస్టులకు దరకాస్తులు చేసుకున్న వారు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సి.డి.పి.ఓ ఎల్.దేవమణి టెకీయజేస్తున్నారు. దరకాస్తు చేసుకొన్న ఆరుగురు తమ, ఒరిజినల్ సర్టిఫికెట్లతో సకాలంలో హాజరు కావాలని వెల్లడించారు.




## యు.చీడిపాలెంలో ప్రశాంతంగా పీసా ఎన్నికలు

కొయ్యూరు, జనవరి 4, ప్రభాతవార్త



మండలంలోని అతిమారుమూల యు.చీడి పాలెం పంచాయతీ పరిధి 3 పీసా కమిటీల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. పంచా యతీలో గల మూడు క్లస్టర్లకుగాను ఈనెల 3,4 తేదీల్లో పిసాకమిటీ వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ ఎన్నికలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ దడాల రమేష్ ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారి సత్తిబాబు పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించగా ఇందులో భాగంగా యు.చీడిపాలెం, ఎర్రగొండల్లో ఏకగ్రీవం కాగా, పలకజీడి కమిటీ ఎలక్షన్స్‌లో వైస్ ప్రెసిడెంట్, కార్యదర్శికి నలుగురు పోటీ పడగా అందులో వైస్ ప్రెసిడెంట్, కార్యదర్శి ఇరువురు వారి ప్రత్యర్థుల మీద 75 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. స్థానిక సర్పంచ్ దడాల రమేష్ మాట్లాడుతూ– మూడు చోట్ల కూడా ఎన్నికలు ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని,రిటర్నింగ్ అధికార సత్తిబాబు పర్యవేక్షణ సంతృప్తికరంగా ఉందన్నారు. అలాగే పూర్తి సహకారాలు అందించినటువంటి సచివాల సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మనాభం, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్, మహిళా పోలీస్ జ్యోతి, డిజిటల్ అసిస్టెంట్ వరలక్ష్మి పూర్తిగా సహకరించారన్నారు. అలాగే 3.4 తేదీల్లో ఈ పీసా ఎలక్షన్స్ కి హాజరై తమ వంతు సహకరించిన పంచాయతి ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా యు.చీడిపాలెం వైస్ ప్రెసిడెంట్గా సిరిబాల సత్తిబాబు, సెక్రటరీగా బండి శ్రీనుబాబు, యర్రగొండ వైస్ ప్రెసిడెంట్‌గా గెమ్మెల రఘురాం, సెక్రటరీగా బోనంగి ఆనంద్, పలకజీడి వైస్ ప్రెసిడెంట్‌గా గెమ్మేల సింహాద్రి, సెక్రెటరీగా కొర్ర సింహాచలం ఎన్నికయ్యారు. కూటమి నాయకులు అబ్బాయిరెడ్డి, వీరారెడ్డి, వైసిపి నాయకులు శ్రీను, వెంకటరావు, గురుమూర్తి, దామోదర్, బుద్దు, వైస్ ప్రెసిడెంట్ చిరంజీవి పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు కిందపడి యువకుడు దుర్మరణం



అనంతగిరి, జనవరి 4, ప్రభాతవార్త

మండలంలోని దముకు–టైడా మద్యలోని హెయిర్ పిన్ బెండ్ 5 మలుపు సమీపంలోని శనివారం పల్లె వెలుగు బస్సువెనుక టైర్ కిందపడి యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు.. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. ఎస్ కోట రెల్లి వీధికి చెందిన పి.శంకర్ (దివాకర్) 20 అనంతగిరి నుంచి మైదాన ప్రాంతానికి స్కూటీపై వెళ్తుండగా.. హెయిర్ పిన్ బెండ్ 5 సమీపంలోగల మలుపు వద్దకు వచ్చేసరికి అరకు వైపుగా ఎదురుగా వస్తున్న పల్లె వెలుగు బస్సు వెనుక టైర్ కిందపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.. దీంతో అనంతగిరి ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎస్ కోట ఆసుపత్రికి తరలించి, బస్సును అనంతగిరి పోలీస్ స్టేషన్ తరలించారు.. మృతిచెందిన యువకుడు టెంట్ హౌస్ వద్ద పనిచేస్తున్నాడని తల్లి దండ్రులు చెబుతున్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించటానికే భోజన పథకం..

వి.ఆర్.పురం, జనవరి 4,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎంతో ముందు చూపుతో, డొక్కా. సీతమ్మ మద్యహాన్న భోజన పథకానికి శ్రీకారం చుట్టటం జరిగిందని జడ్.పి.టి.సి సభ్యులు వాళ్ళ రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం వి.ఆర్.పురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా.సీతమ్మ మధ్యహ్నం భోజన పథకాన్ని జడ్.పి.టి.సి సభ్యులు రంగారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఎంతో మానవత్వంతో మద్యహాన భోజన పథకం ఆలోచన చేసి, ఆచరణలో పెట్టిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల.పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి వాళ్ళ.వెంకటేశ్వరరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.రాజు, అధ్యాపకులు సాయిరమణ,శివప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ చిన్నబాబు, టిడిపి నేతలు బురకాకన్నారావు, బొర్రా నరేష్ కుమార్, బీరక.సూర్య ప్రకాష్ రావు, సవలం రాజేంద్ర ప్రసాద్, ముత్యాల చంద్రశేఖర్, ముత్యాల రామారావు, కోట్ల బాలయ్య, ఆకోజు భాగ్యలక్ష్మి, ఐ.టి.డి.పి కన్వీనర్ ముత్యాల.సిద్దు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకల సాయి కృష్ణ, బాగుల అంజన్ రావు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీకేవీధి ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్యశాఖాధికారి జమాల్ భాషా




గూడెంకొత్తవీధి, జనవరి 4, ప్రభాతవార్త

మండలంలో జీకేవీది ప్రభుత్వాసుపత్రిని అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్యశాఖ అధికారి జమాల్ భాషా ఆకస్మికంగా సందర్శించారు. రోగులకు అందిస్తున్న సేవలపై విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. సంబంధిత శాఖ సిబ్బంది ఏఎన్ఎంలతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఎన్సీడీసీడీ ఆర్బిఎస్కే ప్రోగ్రామ్స్ నిర్వహించి క్యాన్సర్ బీపి షుగర్ రుగ్మతలను గుర్తించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సిబ్బందికి సూచించారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించి హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు చేసి వ్యాధులను నిర్ధారించాలన్నారు.వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే పూర్తిస్థాయి వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.గర్భిణీలను పది రోజుల ముందుగానే బర్త్ హోముల‌లో చేర్పించి పలు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. గర్భిణీలకు అందుతున్న సేవలపై నేరుగా వారి వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణాలతో ఆంబులెన్స్ నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక వైద్యులు తెలపగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ప్రయత్నం చేస్తామన్నారు. వైద్య సిబ్బంది అన్నివేళలా రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. వైద్యులు అచ్యుత్, వినయ్ కుమార్, ఈవో, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పిలు, హెల్త్ అసిస్టెంట్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును కలిసి జిసిసి గిఫ్ట్ హంపర్ ఇస్తున్న కిడారి

పాడేరు,జనవరి4,ప్రభాతవార్త



నేవి డే సందర్భంగా విశాఖపట్నం విచ్చేసిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జిసిసి గిఫ్ట్ హంపర్‌ను సిఎం నారా చంద్రబాబు నాయుడుకు అందజేసిన చైర్మన్ కిడారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది అరకు కాఫీపై దృష్టి పెట్టి రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి అధిక మొత్తంలో జిసిసి ద్వారా కొనుగోలు జరిగే విధంగా చూడాలని అలాగే జిసిసి బలోపేతానికి కృషి చేయాలని జిసిసి మీద ప్రజలకు నమ్మకం కలిగించాలని జిసిసి ద్వారా ప్రజలకు ఆర్థిక అభివృద్ధి జరగాలని. జిసిసి అంటే ఒక బ్రాండ్‌గా తయారు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చైర్మెన్ కిడారి.శ్రావణ్ కుమార్‌ను సూచించారు.

## కళాశాలలో మధ్యాహ్న భోజన పధక మొదలు శుభ పరిణామం



రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాతవార్త

కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం ఒక శుభపరిణామని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. శనివారం రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభ కార్యక్రమం ప్రిన్సిపాల్ ఆర్.శిరీష అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ గొల్లపూడి రమణి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి వద్ద నుండి భోజనాలు తెచ్చుకొనే అవసరం లేకుండా కూటమి ప్రభుత్వంలో నూతన పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. తహసీల్దారు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ప్రణాళికా బద్దంగా చదివి ఉన్నత శిఖరాలను అదోరోహించాలని అన్నారు. విద్యార్థులు బోజనాలను సమయం వృధా కాకుండా ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజన పథకం ఒక మంచి కార్యక్రమమని ఎంపీడీఓ ఎల్.యాదగిరేశ్వరరావు అన్నారు. 150 మంది విద్యార్థులకు భోజనాలను ప్రజాప్రతినిధులు, అధికారులు వడ్డించారు. ప్రిన్సిపాల్ ఆర్.శిరీష, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపీటీసీలు కనిగిరి గంగదుర్గ, గొల్లపూడి పెద్దిరాజు, ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఎం.ఇఓ టి.సూరయ్యరెడ్డి, సి.ఆర్పీ డి.శ్రీనివాస్, లెక్చలర్లు వి.శివప్రసాద్, అప్పన్నబాబు, బి.సుబ్బారావు, కె. గోపాలకృష్ణ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపిఎన్‌జిజిఓస్ క్యాలెండర్ విడుదల



విజయనగరం, జనవరి 4, ప్రభాతవార్త

రాష్ట్ర ఏపిఎన్‌జిజిఓస్ అధ్యక్ష కార్యదర్శులు మాజీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి పురుషోత్తం నాయుడు రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో నిర్విహిస్తున్న పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నకు శ్రీకాకుళం వెళుతూ మార్గ మధ్యములో విజయ నగరం జిల్లా మీదుగా వెళుతూ భోగాపురం తాలూకా యూనిట్ లో ఏపిఎన్‌జిజిఓస్ జిల్లా వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ 2025ను ఆవిష్కరించిన గౌరవ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ ఏజ శివారెడ్డి మొట్ట మొదట బాధ్యతలుతీసుకున్న తరువాత జిల్లాకు వచ్చిన ప్రధాన కార్యదర్శి ఏ.విద్యాసాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డివి రమణ . ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ బాబు సురేష్ సహా వ్యక్తులు జివిఆర్ఎస్ కిశోర్ జిల్లా కార్యవర్గం సభ్యులు సురేష్ నీలాద్రి నాయుడు, విద్య, కే. బి శ్రీనివాసరావు, శ్రీప్రవ్య, బలరాం నాయుడు,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ కుమార్,కనక రాజు పట్టణ కార్యవర్గం సభ్యులు గోపీనాద్, సదాశివం పవన్ కుమ్మార్, ప్రసన్న కుమారి, భోగాపురం తాలూకా యూనిట్ అధ్యక్షులు కే.దుర్గారావు ఇతర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కార్యవర్గంనకు ఘన స్వాగతం పలికారు.

# పురస్కారం పొందిన రైతు తిరుపతిరావు

బలిజిపేట, జనవరి 4 ప్రభాతవార్త



మండలంలోని బర్లి గ్రామానికి చెందిన సిగడాపు తిరుపతిరావు అనే రైతుకు తను ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఇతర రైతులకు సేవలందిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌లో ఆయన రైతులకు, వినియోగదారులకు అందిస్తున్న సేవలను గుర్తించింది విజ్ఞాన్ యూనివర్సిటీ. రైతు నేస్తం ఫౌండేషన్ వారు సంయుక్తంగా గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహించిన అభ్యుదయ రైతులకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన అతిథి తిరుపతిరావుకు వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా సనా ్మనించి పురస్కారం అందించారు. ఈ సందర్భంగా రైతు తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి రైతు తన వినియోగం కోసం ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలన్నారు. ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. తాను నిరంతరం ప్రకృతి వ్యవసాయానికి సేవలందించడంలో అందుబాటులో ఉంటానన్నారు. రైతులు సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జి లక్ష్మి తిరపతిరావుకు అభినందనలు తెలియజేస్తూ నిజాయితీగా కష్టపడిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని అభినందనలు తెలిపారు.

# ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన గవిడి నాగరాజు

చీపురుపల్లి, జనవరి 4 ప్రభాతవార్త



పట్టణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్‌గా గవిడి నాగరాజును నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర దేవదాయశాఖ నుంచి గవిడి నాగరాజు ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎంపికైనట్లు టీడీపీ పార్టీ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు కూడా ప్రకటించడంతో ఆ పార్టీ వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతున్నాయి. గవిడి నాగరాజు గత ఇరవై సంవత్సరాలుగా తెలుగుదేశంపార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన గత కొంతకాలం నుంచి తెలుగుదేశంపార్టీ చీపురుపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. చీపురుపల్లిలో కిమిడి మృణాళిని ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, కిమిడి నాగార్జున ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టినప్పుడు నుంచి తెలుగుదేశం పట్టణ పార్టీలో ఆయన కీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో గత కొంతకాలంగా చీపురుపల్లి పట్టణంలో తెలుగుదేశంపార్టీకి విస్తృతమైన సేవలను అందిస్తు పార్టీలో గుర్తింపుని తీసుకున్నారు. కమిటీ చైర్మన్ పదవి వరించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చీపురుపల్లిలో గల టీడీపీ పార్టీ నాయకులు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దెబాబూరావు, పార్టీ సీనియర్ నాయకులు కుచ్చర్లపాటి త్రిమూర్తులురాజు, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడ, రౌతు నారాయణరావు, శానపతి శ్రీనివాసరావు, జనసేన నియోపకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు తదితరులు గవిడని అభినందించారు.

# పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తా : ఎమ్మెల్యే

రామభద్రపురం, జనవరి 4 ప్రభాతవార్త



రామభద్రపురం మేజర్ పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ప్రస్తుత పాలకవర్గానికి సహకరిస్తానని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన హామీ ఇచ్చారు. శనివారం ఉదయం ఆయన స్థానిక పంచాయతీ ఉప సర్పంచ్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణను పరామర్శించడానికి ఆయన స్వగృహానికి విచ్చేశారు. డిసెంబర్ 31 రాత్రి చిన్న ప్రమాద ఘటనలో గాయపడిన రామకృష్ణను పరామర్శించడానికి విచ్చేసిన ఆయనకు గ్రామ సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు చింతల వసుందరలు గ్రామంలో సమస్యలపైన ఎపు ్పడో నిర్మించిన వీధి కాలువలు, రహదారులు పాడైపోయినందున వాటి నిర్మాణానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం మంచినీటి సరఫరాలో భాగంగా ఇంటింటికి కొళాయి పథకం కోసం విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించి గ్రామ అభివృద్ధికి ప్రస్తుతం పాలకవర్గానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పథకం నిధులతో పాటు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కల్యాన్ దా ్వరా ఏమైనా నిధులుంటే ఆయనకు విజ్ఞప్తి చేసి మంజూరీకి కృషి చేస్తానని జలజవీన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి పథకం కోసం కృషి చేస్తానని, జూనియర్ కళాశాల ప్రస్తుత ఉన్నత పాఠశాలలో మంజూరైనందున మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు, స్థానిక టీడీపీ నాయకులు తూముల గోపాలకృష్ణ, రెల్లి సత్యనాయుడ, లచ్చి పాత్రుని అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే

శృంగవరపుకోట, జనవరి 4 ప్రభాతవార్త



విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శనివారం ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డొక్కా సీతమ్మ మద్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే కోళ్ళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నాన్యమైన విద్యతోపాటు మంచి పోషకవిలువలు కలిగిన ఆరోగ్యకరమైన మధ్యాహ్నా భోజనం పథకాన్ని ఆమలు చేయడం హర్షణీయమన్నారు. పేద విద్యార్థులకు మద్యాహ్నా భోజన పథకం ఎంతో ఉపయోగకరమన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబులకు విద్యార్థుల తరపున ప్రత్యేక దన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు విద్యారంగం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. ఇక విద్యార్థులు డ్రగ్స్ మాదకరదవ్యాలకుదూరంగా ఉండాలని ఉజ్వల భవిష్యత్ ఉన్నత స్థాయికి చేరాలంటే మంచి విద్య అవసరమన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోళ్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఇందుకూరి సుధారాజు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, ఎంపిపి ఎస్.సోమేశ్వరరావు, సర్పంచ్ ఎం.సంతోషికుమారి, ఎంపిడివో సతీష్, ఎంపిటిసిలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కారిగెడ్డపై కల్వర్టు నిర్మాణం చేపట్టాలి

పాచిపెంట, జనవరి 4 ప్రభాతవార్త



విద్యార్థులకు రైతులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యత ప్రమాణాలతో కూడుకున్న కల్వర్టు నిర్మాణం చేపట్టి రాకపోకలకు ఇబ్బంది లేకుండా రక్షణ తక్షణమే కర్రివలస కారిగడ్డపై కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు, గ్రామస్తులు కోరుతున్నారు. సిపిఎం జిల్లా నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ తాత్కాలికంగా నిర్మించిన కల్వర్టులో లారీ కూరిపోవడంతో రాకపోకలకు ప్రయాణీకులకు ఇబ్బంది పడుతున్నారన్నారు. సంబందిత అధికారులు ప్రజాప్రతినిధులు కలుగజేసుకుని కర్రివలస కారిగెడ్డపై కల్వర్టు నిర్మాణం పనులు చేపట్టాలని కోరుతున్నారు.

# రాష్ట్ర మంత్రికి ఆలయ సిబ్బంది ఆహ్వానం



మక్కువ, జనవరి 4 ప్రభాతవార్త

శంబర పోలమాంబ అమ్మవారి సిరిమాను ఉత్సవాల ఆహ్వాన పత్రికను గిరిజనశాఖ మంత్రి స్త్రీ, శిశు శాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణికి ఆలయ కార్యనిర్వాహఖ అధికారి వి.వి.సూర్యనారాయణ ఆహ్వానాన్ని అందించారు. రాష్ట్ర పండుగుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించినందున రా ష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు అమ్మవారికి సమర్పించడానికి రావాల్సిందిగా ఆలయ సిబ్బంది కోరారు.

# విద్యార్థులు ఉజ్వల భవిష్యత్‌కి నాణ్యమైన భోజనాన్ని అందించాలి



గుర్ల, జనవరి 4 ప్రభాతవార్త :

విద్యారు ్థలు ఉజ్వల భవిష్యత్ కోసం నాణ్యమైన భోజనాన్ని అందేవిధంగా చూడాలని మండల జడ్పీటీసీ శీర అప్పల నాయుడు తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు డొక్కా సీతమ్మ మద్యాహ్నా భోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాఠశాలల తరహాలోనే జూనియర్ కళాశాలల్లో కూడా విద్యార్థులకు ఉచిత మద్యాహ్నా భోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావడం హర్షణీయమన్నారు. ఈ పథకం వల్ల విద్యార్థులకు అదృష్టంగా బావించి విద్యారంగంలో అభివృద్ధి చెందాలని సూచించారు. తహశీల్దార్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మద్యాహ్నా భోజన పథకను అమలు ఏయడంతో విద్యార్థులంతా సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాలను చేరువకావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఒలు బాను ప్రకాష్, శ్రీనివాస్, కలవరచర్ల సర్పంచ్ గోపి, కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్, మాజీ ఎంపిటిసి స్వామినాయుడు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తాటిగూడ ఉన్నత పాఠశాలకు మెగాఫోన్ విరాళం

గరివిడి, జనవరి 4 ప్రభాతవార్త :



మండలంలోని తాటిగూడ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు దన్నాన లక్ష్మునాయుడు మెగా ఫోన్ కొనుగోలుకు 9,500 రూపాయలు విరాళాన్ని అందించారు. ఈ మేరకు పైకాన్ని పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఎ.సత్య శ్రీనివాస్‌కి అందించి తన దాతృత్వాన్ని ఆయన చాటుకున్నారు. గతంలో జరిగిన మెగా పేరెంట్స్ సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు నాయుడు పైకాన్ని అందించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గంట్యాడ సన్యాసిరావు, జి.పైడపునాయుడు, శనపతి సన్యాసి ఉపాధ్యాయులు దితరులు పాల్గొన్నారు. దాత లక్ష్మునాయుడుకు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు అభినదించారు.

# పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



దత్తిరాజేరు, జనవరి 4 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో 2025 నూతన సంవత్సర పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ క్యాలెండర్స్ ఉద్యోగుల సంఘం విజయనగరం క్యాలెంటర్లు నియోజకవర్గ యూనిట్ అధ్యక్షుడు గేదెల నాగేశ్వరరావు మండల ఇన్‌చార్జి ఎంపిడివో పి.ఎస్.శివాజీ చేతుల మీదుగా క్యాలెండర్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మినిస్టీరియల్ క్యాలెండర్లను పంచాయతీరాజ్ ఉద్యోగస్తుల అందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యోగస్తులు సమస్యలను జిల్లా అధికారులు సంఘం నాయకులకు రాష్ట్ర నాయకులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నవీన్, టైపిస్టు రవికుమార్, హై స్కూల్ జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, రికార్డు అసిస్టె ంట్ సురేష్, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వేతో రైతులకు తీవ్ర అన్యాయం

వేపాడ, జనవరి 4 ప్రభాతవార్త :



భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన రీ సర్వేలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని రెవెన్యూ సదస్సులో పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం నీలకంఠ రాజపురం పంచాయతీ పెదగుడిపాల రెవెన్యూ పరిధిలోని భర్తవానిపాలెం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. యాభై ఏళ్లుగా తమ సాగులో ఉంటూ అన్ని హక్కులతో ఉన్న భూములను రీ సర్వే అనంతరం వేరే వారి పేరుతో నమోదు చేశారని ప్రస్తుతం వన్‌బిలు రాక అనేక అవస్థలు పడుతున్నామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంపై విఆర్‌ఓ సత్యవతి స్పందిస్తూ, మీ దరఖాస్తు మేరకు సిబ్బంది మీ భూములను పరిశీలించిన అనంతరం సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏదిఏమైన సక్రమంగా ఉన్న మా భూములకు రీ సర్వే పేరు చెప్పి, గత విఆర్‌ఓ తాతారావు రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అనేక అవస్థలు పడుతున్నామని రైతులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. మండలంలో ముకుందపురం గ్రామంలో రీ సర్వే చేసేందుకు సంబంధించి అధిఆరులు శనివారం కృష్ణరాయుడుపేట గ్రామంలో గ్రామ సభ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.రాములమ్మ, ఆర్.ఐ రామలక్ష్మి, సర్వేయర్ గంగాధర్, స్థానిక సర్పంచ్ సి.హెచ్ ముసలినాయుడు, రెవెన్యూ సిబ ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వప్రాథమిక విద్యాదినోత్సవం

బొబ్బిలి, జనవరి 4 ప్రభాతవార్త

పూర్వ ప్రాథమిక విద్యాదినోత్సవం పట్టణపరిదిలో 1వార్డు అంగన్‌వాడీ సెంటర్‌లో ఘణంగా నిర్వహించారు.ఈకార్యక్రమం అంగన్‌వాడీ ప్రోజెక్టుఅధికారిని విజయలక్ష్మిఅదేశాలతో ఈకార్యక్రమం నిర్వహించామని అంగన్‌వాడీ కార్యకర్తులుమ, అరుణ,సుజాతలు, తల్లు, పిల్లలతో కార్యక్రమం గణంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాటశాల ఉపాద్యాయులు కూడా పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో జిల్లా విద్యార్థులు పోటీ పడాలి



పార్వతీపురం, జనవరి 4 ప్రభాతవార్త

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయస్థాయిలో జరిగే యువజన ఉత్సవాలో జిల్లా విద్యార్థులు పోటీపడాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు వెళ్ళే జిల్లా విద్యార్థులకు తాను నిధులు సమకూరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. యువజన సర్వీసులశాఖ, సెట్విజ్, నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా యువజన ఉత్సవాలు శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో యువత ఎక్కువ ఉన్నారని, వారిలోను ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఇక్కడ ప్రదర్శించిన విభాగాలలో విజేతలను ఎంపిక చేసేందుకు 19 మంది న్యాయ నిర్ణేతలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సెట్విజ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.రాంగోపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.రామారావు, జిల్లా సమాచార పౌర సంబందాల అధికారి ఎల్.రమేష్, తదతరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం : మంత్రి



సాలూరు, జనవరి 4 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మద్యాహ్న భోజన పథకం శనివారం ఉదయం మంత్రి సంద్యారాణి ప్రారంభించారు. అక్కడ విద్యార్థులకు మంత్రి సంద్యారాణి అలాగే కలెక్టర్ శ్యాంప్రసాద్ భోజన పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ మద్యాహ్న భోజనం పేద విద్యార్థులకు చాలా ఉపయోగం ప్రైవేటుకు ధీటుగా నాణ్యమైన విద్యనందించాలని మంత్రి లోకేష్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు భోజన పతకాన్ని అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, పరమేష్ గుల్లా వేణు, ఎంఈఓ రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు



గజపతినగరం, జనవరి 4 ప్రభాతవార్త :

ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉందని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలల డొక్కా సీతమ్మ మధ్యాహ్నా భోజన పథకాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులే రాష్ట్రానికి ఒక ఆస్తి అని, వారి భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర ్యలు చేపడుతుందన్నారు. ఇంటర్ స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే లక్ష్యంతో ఇంటర్ పాఠ్యాంశాల్లో మార్పులు వంటి చర్యలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ నాంది పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు దీటుగా ప్రభుత్వ కళాశాలలన్నీ తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఇంటర్మీడియట్లో విద్యార్థుల ప్రతిభ ఆధారంగానే వారి భవిష్యత్ నిర్ణయమవుతుందని పేర్కొన్నారు. అందువల్ల విద్యార్థులంతా తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదిగే ప్రయత్నం చేయాలన్నారు. తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోసం కాకుండా విద్యార్థులు తమ భవిష్యత్ కోసం చదవాలన్నారు. గజపతినగరం జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రమాణాలు మరింతగా మెరుగుపడాల్సి ఉందని అద్యాపకులకు స్పష్టం ఏశారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన నిధులను సమీకరించి కంప్యూటర్ ల్యాబ్, ఇతర వసతులను కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లికి కళాశాల అధ్యాపకులు సిబ ్బంది సన్మానించారు. అనంతరం మంత్రి విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఆ తరువాత మాజీ మంత్రి పడాల అరుణ విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ కె.మోహనరావు, ఎంఈవోలు ఎస్.విమలమ్మ, బి.సాచి చక్రదర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పి.వి.వి గోపాలరాజు, మాజీ ఎంపిపిలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, చప్ప చంద్రశేఖర్, జి.గోవింద శ్రీరామ్‌రెడ్డి, రామ్మూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ పి.ఎల్.ఎన్ ప్రకాశరావు పట్నాయక్, కళాశాల అద్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# హైందవ శంకరావం సభకు తరలిరావాలి

కురుపాం, జనవరి 4 ప్రభాతవార్త



విజయవాడలో జరగబోయే హైందవ శంకరావ సభకు గుమ్మలక్ష్మీపురం, జి.ఎం.వలస, కురుపాం, మండలాల నుంచి ప్రజలు తరలి వెళ్లారు. బుధవారం మూడు మండలాల నుంచి కురుపాం నుంచి బయలుదేరుతునన రెండు బస్సులపై సుమారు వంద మందికి పైగా విజయవాడ బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని మాజీ జడ్పీటీసీ అందవరపు కోటేశ్వరరావు, తాడంగి రామరావు పాటు పలువురు ఈ బస్సులను కురుపాం నుంచి పంపించారు.

# వందశాతం మహిళా సంఘాల ప్రగతి సాధించాలి



కొత్తవలస, జనవరి 4 ప్రభాతవార్త :

గ్రామంలో మహిళా సంఘాలు సెయింట్‌ఫిక్ పద్దతిలో లావాదేవీలు జరగాలని కొత్తవలస ఎపిఎం అక్కివరపు వెంకటరమణ అన్నారు. శనివారం కొత్తవలస మండలం సమాఖ్యలో గ్రామ సంఘం సహాయకులకు మహిళా సంఘాలను బలోపేతం చేయుటకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైంటిఫిక్ పద్దతిలో లావాదేవీలు అంతర్గత అప్పులు బ్యాంకు అప్పులు, స్త్రీనిధి అప్పులు ఉన్నత అప్పులు తదతర వాటిపై ఒక్క రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఒలు సిపిలు పాల్గొన్నారు.

# ఈ నెల 8న శంబరలో వేలం పాట



మక్కువ, జనవరి 4 ప్రభాతవార్త

పోలమాంబ అమ్మవారి జాతరకు సంబందించి ఈ నెల 8వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఈవోపిఆర్‌డి దేవకుమార్ తెలిపారు. పార్కింగ్, హోటల్స్, అంగడులకు సంబందించి వేలం పాట జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరావత్తు 20 వేలు రూపాయలు చెల్లించి మద్యాహ్నం 1.30 గంటలకు శంబర గ్రామ సచివాలయానికి హాజరు కావాల్సిందిగా ఆయన తెలిపారు. రెండు గంటలకు వేలంపాట ప్రారంభమవుతుందన్నారు.

# మోటారు వర్కర్స్‌కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



సాలూరు, జనవరి 4 ప్రభాతవార్త :

మోటారు రంగంలో ఉన్నటువంటి అన్ని వర్గాల కార్మికులకు కేంద్రం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించలని రోడ్డు ట్రాన్స్‌ర్డ్ ఫెడరేషన్ ఆల్ ఇండియా కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో లారీ ఓనర్స్ కార్యాలయంలో అధ్యక్షులు గొర్లె మాదవరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో లక్ష్మయ్య మాట్లాడుతూ దేశం బయట అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధర ప్రస్తుతం 73 డాలర్లకు తగ్గిన దేశంలో మాత్రం డీజిల్ ధర పెరిగిపోతూనే ఉందని 2017 నాటికి మోటారు రంగంపై చెస్ మూడు రూపాయలు ఉండగా నేడు ఎనిమిది రూపాయలకు పెరిగిందన్నారు. అలాగే దీనిపై ఆదారపడి జీవిస్తున్న ఆకర్మికులకు సరైనటువంటి షాపులు లేకపోవడం వల్ల ఎండకు ఎండి వానకు తడుస్తున్న పరిస్థితి ఉందన్నారు. అంతేకాకుండా వారి పరిస్థితి దయనీయంగా ఉంటుందని వాళ్లని ఆదుకునేందుకు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు కర్రి శ్రీను, వెంకటరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

కురుపాం, జనవరి 4 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు అందించే డొక్కా సీతమ్మ మద్యాహ్నా భోజన పథకాన్ని టీడీపీ మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్‌లు ప్రారంభించారు. శనివారం పథకాన్ని ప్రారంభించిన వారు మాట్లాడుతూ బయట ప్రాంతాల నుంచి వచ్చేవారికి దీనిని అందించారు. విద్యార్థులకు వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చందక రామకృష్ణ, కర్రి శ్రీను, కళాశాల ప్రిన్సిపాల్ ఎస.ఉషారాణి, అద్యాపకులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు టి.శంకరరావు, సిఆర్‌పీలు నరేష్ శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
బ్యాంక్ ఆఫ్ బడౌదా Bank of Baroda
రింగ్ రోడ్డు బ్రాంచ్, సాయిరామ్ టిఫిన్స్ ప్రక్కన, విజయనగరం - 535002.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీతలు: శ్రీ మధుసూదనరావు కాగితపు (ఋణగ్రహీత), తండ్రి : కె. రామచంద్రరావు, ఇ.నెం.1-3-1, మెయిన్ రోడ్డు, తెట్టంగి, గుర్ల, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535220. వేరొక చిరునామా: శ్రీ మధుసూదనరావు కాగితపు (ఋణగ్రహీత), తండ్రి : కె. రామచంద్రరావు, ఫ్లాట్ నెం.ఎఫ్-2, మొదటి అంతస్తు, శ్రీ గాయత్రి నిలయం, లక్ష్మీ గణపతి కాలనీ, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535002.

విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, రింగ్ రోడ్డు బ్రాంచ్, విజయనగరం, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - టెర్మ్‌లోన్ (హోమ్ లోన్) - 55880600012212, 55880600012265, ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా తేది.19-12-2024న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.09-12-2024 నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం తేది.15.12.2024 నాటికి రూ.51,16,626/- (అక్షరాల యాభై ఒక్క లక్షల పదహారు వేల ఆరు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) + అన్‌సర్వ్‌డ్ వడ్డీ రూ.1,24,296.46 పై + వర్తించని వడ్డీ రూ.51,895.05 పై తేది.16-12-2024 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తి వివరములు:

షెడ్యూలు-ఎ: విజయనగరం జిల్లా, విజయనగరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, విజయనగరం మున్సిపాలిటీ లోని 2వ బిట్‌తో కలిపి, విజయనగరం, విశాఖపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రొసీడింగ్స్ వారి ద్వారా ఆమోదం పొందిన ఆర్‌సి.నెం.1178/81, యు.డి.ఎ.ఆర్.నెం.110, డిసిసి మరియు ఎల్.పి.నెం.1/82 ప్రకారం లక్ష్మీ గణపతి కాలనీ రోడ్డు యొక్క పడమర శ్రేణి, డోర్ నెం.12-16-1, ప్లాట్ నెం.97 ఉత్తర భాగంలో ఉత్తర భాగం మరియు ప్లాట్ నెం.97 ఉత్తర భాగంలో దక్షిణం భాగం, ప్లాట్ నెం.96, సర్వే నెం.113/7 లో గల ఖాళీ భూమి యావత్తు ఆస్తి హద్దులు దిగువ తెలుపబడినవి.

1వ బిట్: ప్లాట్ నెం.96 కొలతలు : తూర్పు : 60 అ॥లు, పడమర : 60 అ॥లు, దక్షిణం: 40 అ॥లు, ఉత్తరం: 40 అ॥లు., విస్తీర్ణం : 266.66 చ॥గ॥లు., ప్లాట్ నెం.96 హద్దులు: తూర్పు : లే అవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం.103 యొక్క ఆస్తి, దక్షిణం : ప్లాట్ నెం.97 యొక్క ఆస్తి, ఉత్తరం : ప్లాట్ నెం.95 యొక్క ఆస్తి.

2వ బిట్: ప్లాట్ నెం.97 యొక్క ఉత్తర భాగం లోని దక్షిణ భాగమునకు కొలతలు: తూర్పు నుండి పడమర : 60 అ॥లు (18.30 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం : 14.1/2 అ॥లు (4.41 మీ॥లు)., విస్తీర్ణం : 96.66 చ॥గ॥లు (80.80 చ॥మీ॥లు)., ప్లాట్ నెం.97 యొక్క ఉత్తర భాగం లోని దక్షిణ భాగమునకు హద్దులు: తూర్పు : లే అవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం.102 యొక్క ఖాళీ భూమి, దక్షిణం : ప్లాట్ నెం.97 దక్షిణం భాగం వద్ద గల ఖాళీ భూమి, ఉత్తరం : ప్లాట్ నెం.97 ఉత్తర భాగం లోని ఉత్తర భాగం.

3వ బిట్: ప్లాట్ నెం.97 యొక్క ఉత్తర భాగం లోని ఉత్తర భాగమునకు కొలతలు: తూర్పు నుండి పడమర : 60 అ॥లు (18.30 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం : 5.1/2 అ॥లు (1.66 మీ॥లు)., విస్తీర్ణం : 36.66 చ॥గ॥లు (30.65 చ॥మీ॥లు)., ప్లాట్ నెం.97 యొక్క ఉత్తర భాగంలోని ఉత్తర భాగమునకు హద్దులు: తూర్పు : లే అవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం.102 యొక్క ఖాళీ భూమి, దక్షిణం : 2వ బిట్‌లో తెలిపిన షెడ్యూల్డు ఆస్తి, ఉత్తరం : ప్లాట్ నెం.96 యొక్క ఖాళీ భూమి.

మొత్తం విస్తీర్ణం 399.98 చ॥గ॥లు (334.43 చ॥మీ॥లు).

పైన తెలిపిన షెడ్యూల్డు "ఎ" మొత్తంలో, 50.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమి ఏరియా.

షెడ్యూలు-బి: పైన తెలిపిన షెడ్యూలు ఎ ఆస్తిలోని విజయనగరం మున్సిపాలిటీ వారు జారీ చేసిన B.A.No.1093/0448/B/VZM/LNY/2021 dt.21.09.2021 ప్లాన్ ప్రకారం నిర్మించిన స్టిల్ట్ + గ్రౌండ్ + 3 పై అంతస్తులతో కూడిన షెడ్యూలు బి ఆస్తిలో గల "శ్రీ గాయత్రి నిలయం" అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు నందు 1450 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో, 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో సహా గల ఆర్‌సిసి స్లాబ్ నివాస ఫ్లాట్ నెం.ఎఫ్-2.

మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్-2నకు హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం.ఎఫ్-1 & లిఫ్ట్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.5043/2023, తేది.08.08.2023 ప్రకారం శ్రీ కాగితపు మధుసూదనరావు, తండ్రి : కె. రామచంద్రరావు గారి పేరున కలదు.

తేది : 04-01-2025
ప్రదేశం : విజయనగరం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



శ్రీకాకుళం, జనవరి 4 ప్రభాతవార్త

కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కూటమి ప్రభుత్వం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ పీఏసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీడీఓ, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు. సుమారు 300 మంది విద్యార్థిని, విద్యార్థులు భోజనం ఆరగించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.సంతోషి, లైబ్రేరియన్ పైడయ్య, ఒకేషనల్ అధ్యాపకులు పి.రాజసురేష్, డి.గణేష్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపా శాశ్వత సభ్యత్వం తీసుకున్న అందవరపు

శ్రీకాకుళం, జనవరి 4 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ శాసనసభ్యత్వమును తీసుకున్న శ్రీకాకుళం నగర పాలక సంస్థ మాజీ మున్సిపల్ ఛైర్మన్ కీర్తిశేషులు అందవరపు వరం గారి అబ్బాయిలు వెంకట ప్రసాద్, సంతోష్‌ను కేంద్ర పౌర విమాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అభినందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శంకర్ మాట్లాడుతూ తెదేపా శ్రేణులు, పార్టీ సభ్యత్వం కార్యక్రమంలో పాల్గొని మరింత మందిని పార్టీ సభ్యులుగా చేర్పించాలని కోరారు.

## విశిష్ట వ్యక్తుల జాబితాలో స్థానం పొందిన అనిల్‌చంద్ర పునేఠా



శ్రీకాకుళం, జనవరి 4 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా పూర్వ కలెక్టర్‌గా సుదీర్ఘ కాలం పనిచేసి విశిష్టమైన సేవలందించిన అనిల్ చంద్ర పునేఠా ఉత్తరాఖండ్ రాష్ట్రం నుంచి ప్రచురితమైన ప్రఖ్యాత హిల్ మెయిల్ సంచిక ప్రచురించిన 50 మంది విశిష్ట వ్యక్తుల జాబితాలో 41వ వ్యక్తిగా స్థానం సంపాదించుకున్నారు. ఈ ఎంపిక చేసిన 50 మంది విశిష్ట వ్యక్తులు భారత దేశంలో వివిధ రంగాలకు చెందిన వివిధ ప్రాంతాల వారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంతో పాటు భారతదేశానికి వీరంతా ఎనలేని సేవలందించినట్లు సంచిక పేర్కొంది. ప్రచురించిన 50 మంది జాబితాలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దాస్ ప్రథమస్థానంలో ఉండగా అనిల్ చంద్ర పునేఠా 41వ స్థానంలో వున్నారు. పునేఠా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా దాదాపు మూడున్నరేళ్ళ పాటు విశేషమైన సేవలందించారు. మారుమూల ప్రాంతాల్లో కూడా పునేఠా పేరు తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఉన్నతమైన పదవులు నిర్వర్తించిన పునేఠా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, అనంతరం ఉత్తరాఖండ్ రాష్ట్రంలో సమాచార హక్కు చీఫ్ కమీషనర్‌గా గణనీయమైన సేవలందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పునేఠాను విజిలెన్స్ కమిషనర్‌గా ఎంపికయ్యారు. భవిష్యత్తులో పునేఠా మరిన్ని ఉన్నతస్థానాలు పొందగలరని డెప్యూటీ కలెక్టర్ బి.దయానిధి, విశ్రాంత జెసి పి.రజనీకాంతరావు, ఇంటాక్ ప్రతినిధి కె.విజి రాధా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోరే ప్రభుత్వం

కంచిలి, జనవరి 4 ప్రభాతవార్త:



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోరే ప్రభుత్వమని తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాదిన రామారావు, బంగారు కురయ్య అన్నారు. శనివారం కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును కోరి అన్ని విధాలా సహకరిస్తుందని అన్నారు. కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ పదవి చేపట్టిన వెంటనే విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధతో ప్రక్షాళన చేసి విద్యార్థుల కోసం అన్ని విధాలుగా సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా జగదీష్ పట్నాయక్, గుప్త 200 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లు, గ్లాసులు ఆర్థిక సాయం చేశారు. మకరాంపురం సర్పంచ్ తమరాల శోభన్‌బాబు, ప్రిన్సిపాల్ ఎస్‌కోదండరావులు 40 లీటర్ల హాట్ బాక్స్ అందజేశారు. వీరికి పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వి.తిరుమలరావు, ఎంఈఓ సప్పతి శివరాంప్రసాద్, మద్దిల కేశవరావు, మురళీమోహన్ పట్నాయక్, బి.హరిబాబు, సర్పంచ్ లండ లక్ష్మి, ఎంపీటీసీ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోండ్రు



రాజాం, జనవరి 4 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జూనియర్ కళాశాలల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేటి నుంచి అమలులోకి తీసుకొచ్చిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం రాజాం పట్టణంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోండ్రు మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైతం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం సన్నద్ధమైందని, సరైన ఆహారం ఉన్నప్పుడే విద్యార్థులు చదువులపై దృష్టి పెట్టగలుగుతారనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని, ఇప్పటి వరకు పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న ఆహారం ఇకపై కళాశాల విద్యార్థులకు సైతం అందుతుందన్నారు. ఈ మేరకు నిర్ణయం తీసుకున్న చంద్రబాబుకు ఈ పథకాన్ని ముందుకు తీసుకువెళ్తూ శనివారం ప్రారంభించిన విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కోండ్రు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్వయంగా భోజనాన్ని వడ్డించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి భోజనం యొక్క నాణ్యత, రుచి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కళాశాల సిబ్బంది, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడి వ్యక్తికి గాయాలు

కోటబొమ్మాళి, జనవరి 4 ప్రభాతవార్త



మండలం హరిశ్చంద్రపురం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో శనివారం జరిగిన రైలు ప్రమాదంలో పాతపట్నం మండలం సీది పంచాయతీ తీమర గ్రామానికి చెందిన ఎందవ రామారావు తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ అమెజాన్ కంపెనీలో ఏజెంట్‌గా పని చేస్తున్న రామారావు ఆదివారం వారి స్వగ్రామంలో జరిగే ఒక కార్యక్రమానికి హాజరయ్యేందుకు విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చాడు. రామారావు తిలారు రైల్వేస్టేషన్‌లో దిగాల్సి ఉండగా అదమర్చి స్టేషన్ దాటిపోయాడు. అయితే ఎక్కడ దిగాలో ఆలోచించే తరుణంలో హరిశ్చంద్రపురం రైలు నిలయం వద్ద రైల్వే లైన్ పనులు జరుగుతుండడంతో విశాఖ ఎక్స్‌ప్రెస్ నెమ్మదిగా వెళుతుండడాన్ని గమనించి ఇదే మంచి తరుణమని ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపం వచ్చేసరికి దిగే ప్రయత్నం చేయగా చేయి జారి అదుపు తప్పి ట్రైన్ నుంచి జారి పడ్డాడు. ఈ ప్రమాదంలో రామారావు తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. రైల్వే పనులు చేపడుతున్న సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు 108 సహాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

## విద్యార్థి భవిష్యత్తుకు ఇంటర్మీడియెట్ కీలకం : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, జనవరి 4 ప్రభాతవార్త



విద్యార్థి దశలో ఇంటర్మీడియెట్ చదువు ఎంతో కీలకమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజన పథకాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాఠశాలల తరహాలోనే జూనియర్ కలశాలల్లో కూడా విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో పలు సంస్కరణల అమలుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తుందని వివరించారు. ప్రభుత్వ కళాశాలల్లో పేద,సామాన్య మధ్యతరగతి విద్యార్థులు ఎక్కువగా చదువుతుంటారని, మండల కేంద్రాల్లో ఉండే ఈ కళాశాలలకు సుదూర గ్రామాల నుంచి విద్యార్థులు రోజూ రాకపోకలు సాగిస్తుంటారన్నారు. మధ్యాహ్నం భోజనాన్ని ఉదయాన్నే వెంట తెచ్చుకుంటారని, వీరి ఇబ్బందులను గతంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రలో విద్యార్థుల సమస్యలను గమనించిన మంత్రి లోకేష్ ఈ పథకాన్ని అమలు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలు, మాదకద్రవ్యాలు, లోన్‌యాప్, సెల్‌ఫోన్‌లు, గేమ్‌లకు బానిస కాకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత, విద్యాసాగర్, మొదలవలస, రమేష్, నూకరాజు, సనపల ఢిల్లేశ్వరరావు, కూన ఆంజనేయులు, రాము, పేడాద రాజులు, అప్పలనాయుడు, బోర గోవిందరావు, ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, జలుమూరు రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో సంతబొమ్మాళి విద్యార్థులు ప్రతిభ



సంతబొమ్మాళి, జనవరి 4 ప్రభాతవార్త

మండల లెవల్ బయాలజికల్ టాలెంట్ టెస్ట్‌లో సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనబర్చి ప్రథమస్థానంలో నిలిచారు. స్థానిక ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఈ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని 11 ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 50 మార్కులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించగా సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 50 మార్కులకు 36 మార్కులు సాధించి ప్రథమస్థానం పొందారు. ఈ విద్యార్థులు వచ్చే నెల 9న జరగనున్న జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారని హెచ్‌ఎం కామరాజు తెలిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : ఎస్సై కళాధర్ హెచ్చరిక



వీరఘట్టం, జనవరి 4 ప్రభాతవార్త

వాహన చోదకులు నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించి తీరాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై జి.కళాధర్ హెచ్చరించారు. శనివారం మండలంలోని రేగులపాడు గ్రామ జంక్షన్ వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలని అలాగే అతి వేగంగా వాహనాలు నడపకూడదని ఆటోలో మితిమీరిన ప్రయాణీకులను ఎక్కించకూడదని, పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలు నిలుపుదల చేయాలని అదే విధంగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని కారులో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని ఆయన సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఆయన చెబుతూ వీటిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## తెలుగు మహాసభలకు రండి -కేంద్రమంత్రికి ఆహ్వాన కమిటీ ఆహ్వానం

సోంపేట, జనవరి 4 ప్రభాతవార్త



వచ్చే మార్చి నెలలో ఛత్తీస్‌ఘడ్ జిల్లా రాయపూర్‌లో జరిగే తెలుగు మహాసభలకు రావాలని కేంద్ర విమానయాన శాఖామంత్రి, జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు ఆహ్వాన కమిటీ జిల్లా ప్రతినిధి పొట్టి శివకుమార్ కోరారు. ఈ మేరకు బారువలో సంఘం తరపున శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. మార్చి 9 ఆదివారం ముగింపు సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మా సమస్యలకు మార్గనిర్దేశం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. అలాగే ఈ సందర్భంగా విడుదల చేసే స్మారికకు మీ సందేశాన్ని ముందుగా పంపాలని కోరారు. అవి బాజిత మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ ప్రాంతంలో రైల్వే బిఎస్‌పిలో అధిక సంఖ్యలో తెలుగువారు ఉన్నారని ఇందులో శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారే అత్యధికంగా ఉన్నారని అలాగే విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాలు నెల్లూరు, ఒంగోలు వారు కూడా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. దీనిపై స్పందిస్తూ ఖచ్చితంగా హాజరవుతానని భరోసా ఇచ్చారు.

## జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయండి



వీరఘట్టం, జనవరి 4 ప్రభాతవార్త

జనసేన పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షుడు, రాష్ట్ర తూర్పు కార్పోరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన్ని జనసేన పార్టీ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జనసేనపార్టీ భవిష్యత్తు కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాలపై కూడా దృష్టి పెట్టాలని ఆయన చెబుతూ ప్రతి ఒక్క జనసైనికులు పార్టీ అభివృద్ధే అజెండాగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. మన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ కార్యకర్తలందరూ కలిసికట్టుగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పార్టీపరంగాను లేదా ఇతర ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సత్తిబాబును కలిసిన వారిలో జనసేన పార్టీ వీరఘట్టం పట్టణ శాఖ అధ్యక్షులు సరిపల్లి అచ్యుతరావు, జనసేన నాయకులు, కర్నేన సాయిపవన్, ఉదయాన చరణ్, నందివాడ పండు, బండి చిన్న, చుక్క భార్గవ్, మాచర్ల ఉమేష్, నాగరాజు, నందివాడ అనిల్, బండి శ్రీకాంత్, ఎస్.సంతోష్, సురేష్, హరి, సందీప్, పురుష్, సుమన్, ప్రమోద్, దుర్గారావు, తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన కేంద్రమంత్రి

సోంపేట, జనవరి 4 ప్రభాతవార్త



సోంపేట మండలం బారువ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్ర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర విప్ బెందాళం అశోక్‌తో కలిసి ప్రారంభించారు. కేంద్రమంత్రి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజానికి విద్యార్థి దశే కీలకం. ఈ ప్రాధాన్యతను గుర్తించి ఇంటర్మీడియెట్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం అందించి పోషకాహారం అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అద్భుతమైన కార్యక్రమం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకం విద్యాశాఖమంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో ప్రారంభమవుతున్న ఈ కార్యక్రమాన్ని సోంపేట మండలం బారువ ప్రభుత్వ కళాశాలలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో కలిసి ప్రారంభించడం, విద్యార్థులతో కలిసి భోజనం చేయడం వారి ఆలోచనలను తెలుసుకోవడం ఆనందంగా ఉందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్



ఇచ్ఛాపురం, జనవరి 4 ప్రభాతవార్త

స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌పరిధిలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. ఒడిశా దిగపుండినకు చెందిన లాలూప్రసాద్ ఫేటి, చీకటినకు చెందిన సోనూ గౌడ అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై 11.43 కిలోల గంజాయిని తరలిస్తుండగా బోర్డర్ మొబైల్ పార్టీ సిబ్బంది ఇన్‌స్పెక్టర్ బి.వి.రమణ ఆధ్వర్యంలో అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరికి గంజాయి సరఫరా చేస్తున్న మరో వ్యక్తి కన్నమహర్ణపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం

ఇచ్ఛాపురం, జనవరి 4 ప్రభాతవార్త



అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు డొక్కా సీతాయమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వి.శంకరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యాకమిటీ చైర్మన్ తిప్పన దుర్యోధనరెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ దుప్పల వైకుంఠరావు, వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి



కోటబొమ్మాళి, జనవరి 4 ప్రభాతవార్త

విద్యార్థులు ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి బాగా చదువుకుంటే మంచి ఉద్యోగం వస్తుందని, మంచి ఉద్యోగం వస్తే మీ కుటుంబాన్ని బాగా చూసుకోవచ్చని మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివవప్రసాద్ అన్నారు. ఆయన శనివారం స్థానిక జూనియర్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతుండగా గతంలో తెదేపా అధికారంలో ఉన్నప్పుడు జూనియర్ కళాశాలల్లోనూ అమలు చేశారని, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటర్ కళాశాలల్లో నిలిపి వేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్, ఎంఈఓ ఎల్‌వి ప్రతాప్, టీడీపీ నాయకులు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, బోయిన రమేష్, కర్రి అప్పారావు, పూజారి శైలజ, ఎస్.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## మండలస్థాయి బయాలజీ టాలెంట్ టెస్ట్ విజేతలు కవిటి జిహెచ్‌ఎస్ విద్యార్థులు

కవిటి, జనవరి 4 ప్రభాతవార్త



జీవశాస్త్ర జిల్లా ఫోరం వారు నిర్వహించిన మండలస్థాయి బయాలజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కవిటిలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీ పరీక్ష నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కవిటి విద్యార్థులు ప్రథమ స్థానాన్ని గెలుపొందగా మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండవస్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఒడియా విభాగం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజపురం విద్యార్థులు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు ఫిబ్రవరి 9వ తేదీన శ్రీకాకుళం జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొననున్నారని జీవశాస్త్రం కవిటి మండల కన్వీనర్ యు.గిరిబాబు తెలిపారు. విద్యార్థులు మేథో వికాసానికి ఇటువంటి పోటీ పరీక్షలు ఎంతో ఉపకరిస్తాయని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెందాళం మల్లేశ్వరరావు పేర్కొన్నారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రమోద్‌కుమార్ పాడి, కవిటి మండలంలోని 16 ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



వీరఘట్టం, జనవరి 4 ప్రభాతవార్త

మండలంలోని దశుమంతపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వి.మల్లేశ్వరరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. ఇందులో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు బి.ఆదిలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ప్రసాద్, రామకృష్ణారావు, నాగేశ్వరరావు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి కంబరవలస హైస్కూల్ విద్యార్థి

వీరఘట్టం, జనవరి 4 ప్రభాతవార్త



జిల్లాస్థాయిలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో మండలంలోని కంబరవలస జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న ఏ.రిషి గైడ్ టీచర్ అన్ను వెంకటరావు పర్యవేక్షణలో వరిపొదుపు కోసం సమస్య పరిష్కారం అన్న అంశంపై ప్రదర్శించిన స్టాల్‌కు జిల్లాస్థాయిలో ద్వితీయస్థానం సంపాదించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఖరీఫ్ పంట వరి రైతులు సాగు చేయు విధానంలో అనేక పద్ధతులను అవలంబించి చివరకు పంట కోస్తారు. పంట కోసి వరికుప్పలను వేస్తారు. ఇంత కష్టపడి పండించిన పంటను జంతువులు వాటి ఇష్టానుసారం రైతు లేని సమయంలో తిని రైతుకు నష్టాన్ని కలిగిస్తాయి. వర్షంలో వరికుప్పలు తడవడం ఒక ఎత్తు అయితే జంతువులు తినడం, ఈ విధంగా రైతులకు నష్టాన్ని కలుగజేస్తోంది. నష్టాన్ని నివారించడమే ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం. ప్రాజెక్టు ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికు సెలెక్ట్ అయినందుకు రిషితో పాటు గైడ్ టీచర్ వెంకటరావును పాఠశాల ప్రధానోపాధ్యాయిని వై.లక్ష్మి, ఎస్‌ఎంసి చైర్మన్ ధనలక్ష్మి, ఎస్‌ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పి.శ్రీదేవి, ఎం.ధనుంజయనాయుడు, టి.ప్రశాంతి, శైల రవికుమార్, డిటివి రత్నం, ఏ.చంద్రమోహన్, వి.శ్రీను, సిఆర్‌పి సింహాచలం పాల్గొన్నారు.



## జీసీసీలో పెరిగిన అటవీ ఉత్పత్తి ధరలు

సీతంపేట, జనవరి 4 ప్రభాతవార్త

గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులు ధరలను పెంచడం జరిగిందని సీతంపేట జిసిసి మేనేజర్ దాసరి కృష్ణ స్పష్టం చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఏడాది కొత్త ధరలు పెంచడం జరిగిందని కొత్త ధరల ప్రాప్తికి గిరిజనుల నుంచి అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. చింతపండు పిక్కతో 34 రూపాయలు పిక్క తీసిన చింతపండు కిలో రూ.67లు, నల్ల జీడిపిక్కలు కిలో రూ.22లు కరక్కాయలు రూ.20లు, కొండ చీపురు గ్రేడ్ వన్ రూ.45 లు, గ్రేడ్ టు రూ.35లు, గ్రేడ్ 3 రూ.30లు చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కుంకుడు కాయలు కిలో రూ.35లు, చింతపిక్కలు రూ.10లు, తానికాయ రూ.18లు, ఎండు ఉసిరిపప్పు కిలో రూ.90లు, ముసిడిపిక్కలు కిలో రూ.100లు, ఇండగ పిక్కలు రూ.50లు చొప్పున ఈ ఏడాది నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## చిరుద్యోగులపై ప్రతాపం తగదు

ఆముదాలవలస, జనవరి 4 ప్రభాతవార్త



చిరుద్యోగులపై స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రతాపం చూపడం తగదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆముదాలవలస పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ జీవనం కోసం చిన్నపాటి ఉద్యోగాలు చేస్తున్న వారిపై వేటు వేయడం తగదని, ఇలాంటి చర్యలను స్థానిక ఎమ్మెల్యే మానుకోవాలని తెలిపారు. చాలీ చాలని జీతాలతో కుటుంబ నెట్టుకొస్తున్న వారిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని నెపంతో అక్రమంగా ఉద్యోగం నుంచి తొలగిస్తున్నారని తెలిపారు. విధుల నుంచి తొలగించిన ఉద్యోగులను వెంటనే తీసుకుని మరలా ఉద్యోగాలు కల్పించాలని కోరారు. అకారణంగా చిరుద్యోగులను తొలగిస్తే మరలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఉద్యోగులను మరలా పునరుద్ధరిస్తామన్నారు. టీడీపీ నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే దానికి చక్రవడ్డీ వేసి వైఎ స్సార్ పార్టీ అధి కారంలోకి రాగానే చెల్లిస్తామన్నారు. చిరుద్యోగులు, కార్య కర్తలకు ఇబ్బందులకు గురి చేస్తే న్యాయం కోసం న్యాయస్థానం ఆశ్రయిస్తామని తెలిపారు. బొడ్డేపల్లి రమేష్‌కుమార్, జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, పార్టీ నాయకులు బొడ్డేపల్లి పద్మజ, దుంపల శ్యామల రావు, గురు గుబెల్లి శ్రీనివాస రావు, ఖండాపు గోవింద రావు, బెజ్జిపు రపు రామారావు, బగాది నారాయణ మూర్తి, పొడుగు శ్రీను, గుమ్మడి రాంబాబు తది తరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

కావలెను

★ గంట్యాడ టోల్ ప్లాజా నందు పని చేయుటకు మాజీ సైనికుల నుండీ దరఖాస్తులను కోరుచున్నాము. వివరముల కొరకు మొబైల్ నెంబర్ 918318993915 తో సంప్రదించండి.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



కామ్రేడ్ చౌదరి పురుషోత్తం నాయుడు గారికి
పదవీ విరమణ శుభాకాంక్షలు
వాణిజ్య పన్నుల శాఖ మరియు
ఏ.పి.ఎన్.జి.ఓస్ సంఘాలలో డివిజన్
మరియు రాష్ట్ర స్థాయి నాయకునిగా సుదీర్ఘ కాలం
విశేషమైన సేవలందించి అనేక
పోరాటాల ద్వారా ఉద్యోగులకు ఎన్నో ప్రయోజనాలను
సాధించి, ఆంధ్రప్రదేశ్ గజిటెడ్, నాన్ గజిటెడ్ అధికారుల సంఘ
రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ జెయేసీ అధికారులు
మరియు ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా మరియు
కాశీబుగ్గ సర్కిల్ గూడ్స్ & సర్వీసెస్ టాక్స్ అధికారిగా
తేది : 31-12-2024న
పదవీవిరమణ చేసిన సందర్భంగా మా ప్రియతమ నాయకులు
కామ్రేడ్ చౌదరి పురుషోత్తం నాయుడు గారికి
హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ నాన్ గజిటెడ్ & గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్
శ్రీకాకుళం

5-1-25 TERA PAGE 8.qxd:5-1-25 TERA PAGE 8.qxd 1/1/02 6:11 AM Page 1



## 'భైరవం' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ భైరవం ఫస్ట్ లుక్ పోస్టర్లు క్యూరియాసిటీని పెంచాయి. అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై కథానాయికలుగా నటిస్తున్నారు. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్‌పై డాక్టర్ జయంతి లాల్ గదా సమర్పిస్తున్నారు. చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. నేచురల్ స్టార్ నాని ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ లాంచ్ చేశారు. శ్రీచరణ్ పాకాల వైబ్రెంట్ ఎనర్జిటిక్ మెలోడీని కంపోజ్ చేశారు. రస్టిక్ బ్యాక్ డ్రాప్‌లో సెట్ చేసిన ఈ సాంగ్ విజువల్స్ కంపోజిషన్ గ్రౌండెడ్ ఫీల్‌ని అందిస్తున్నాయి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ రగ్గడ్ రస్టిక్ అవతార్‌లో కనిపించారు. లుంగీ ధరించి ఎనర్జిటిక్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అలరించారు. వెన్నెల పాత్రలో అదితి పల్లెటూరి అమ్మాయిగా ఆకట్టుకుంది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరింది. అనురాగ్ కులకర్ణి, యామిని ఘంటసాల కంప్లీట్ ఎనర్జీతో పాడారు. తిరుపతి జవాను రాసిన లిరిక్స్ బెల్లంకొండ పాత్రలోని ఎమోషన్స్‌ని, అతను వెన్నెల పట్ల తనకున్న ప్రేమను అందంగా చూపించాయి. ఈ బ్యూటీఫుల్ మెలోడీకి ఇన్స్టంట్ రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, సంగీతం శ్రీచరణ్ పాకాల. ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాశారు. నటీనటులు: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్, అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై సాంకేతిక సిబ్బంది: స్క్రీన్ ప్లే, దర్శకత్వం: విజయ్ కనకమేడల, నిర్మాత: కెకె రాధామోహన్.



## 'స్వప్నాల నావ'.. సిరివెన్నెల సీతారామశాస్త్రికి అంకితం

డల్లాస్‌లో స్థిరపడిన తెలుగు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గోపీ కృష్ణ కొటారు శ్రీ క్రియేటివ్ మ్యూజిక్ అండ్ ఎంటర్టైన్‌మెంట్ అనే నిర్మాణ సంస్థను ప్రారంభించారు. మొదటి ప్రయత్నంగా తన కుమార్తె శ్రీజ కొటారు పాడి, నటించిన "స్వప్నాల నావ" వీడియో చిత్రీకరణను ప్రారంభించారు. దివంగత గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి దివ్య స్మృతికి అంకితంగా రూపొందిస్తున్న ఈ పాటని ఓ.ఎమ్.జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సినీ నిర్మాత మీనాక్షి అనిపిండి సమర్పకురాలిగా వ్యవహరిస్తు న్నారు. ఈ పాటకు పార్ధసారధి నేమాని స్వరాలుసమకూర్చగా, యశ్వంత్ సాహిత్యం అందజేశారు. ప్రముఖ దర్శకుడు వీ.ఎన్. ఆదిత్య చిత్రీకరణ చేశారు. ఈ మ్యూజిక్ వీడియోకి బుజ్జి.కే సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించారు. పూర్తిగా అమెరికాలోని డల్లాస్ నగరంలో చిత్రీకరించిన స్వప్నాల నావ పాట పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా జరిగిన వీడియో లాంచ్ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని నిర్మాత గోపీకృష్ణ కొటారు, కుమారి శ్రీజ కొటారును అభినందించారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన భావజాలం ప్రతి ఒక్కరి హృదయాలను తాకుతుందన్నారు గోపీకృష్ణ. ఆయనే ఉండి ఉంటే యువతరానికి తన సాహిత్యం ద్వారా ఎలాంటి సందేశం ఇస్తారన్న ఆలో చనలో నుంచే స్వప్నాల నావ పాట చేయాలనే భావన కలిగిందని గోపికృష్ణ తెలి పారు. పార్ధసారథి నేమాని మాట్లాడుతూ, ప్రతి చిన్న విషయానికి యువత నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రి లాంటి గొప్ప వ్యక్తి ఇచ్చిన సాహిత్యాన్ని ప్రేరణగా తీసుకుని పిల్లల కోసం ఈ పాట చేశామన్నారు. ఈ పాటను ఆలపించిన శ్రీజకు ప్రొఫెషనల్ సింగర్ అయ్యే లక్షణాలు ఉన్నాయని పార్ధు ప్రశంసించారు. ఎన్నో పెద్ద సినిమాలకు దర్శకత్వం వహించిన వీఎన్ ఆదిత్య ఈ పాటకు దర్శకత్వం వహించడం గొప్ప విషయమన్నారు పార్ధసారథి. దర్శకుడు వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ, ఎన్నిసార్లు కిందపడితే అంతగా మనిషి పైకి వస్తాడని అన్నారు. గోపీకృష్ణ కొత్త ప్రయాణం మొదలుపెట్టారని.. ఆయన జర్నీ సక్సెస్ కావాలని వీఎన్ ఆదిత్య ఆకాంక్షించారు. శ్రీజ ప్రతిభ, గాత్రం చూస్తే ప్రొఫెషనల్ సింగర్‌గా అనిపించిందే కానీ అప్పుడే అరంగేట్రం చేసిన యువతిలా కనిపించలేదని ప్రశంసించారు. "స్వప్నాల నావ" పాటను వీలైనంత త్వరగా చిత్రీకరణ జరిపి మీ ముందుకు తీసుకొస్తామని ఆదిత్య వెల్లడించారు.




## 'మార్కో'కు అద్భుతమైన రెస్పాన్స్

ట్యాలెంటెడ్ మలయాళ యాక్టర్ ఉన్ని ముకుందన్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మార్కో. హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ ముహమ్మద్ నిర్మించారు. మలయాళంలో ఘన విజయం సాధించిన ఈ చిత్రాన్ని ఎన్వీఆర్ సినిమా తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేసింది. జనవరి 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. తెలుగులో తొలి రోజు హయ్యస్ట్ వసూళ్ల సాధించిన మలయాళం మూవీగా నిలిచింది. ఈ సందర్భంగా హీరో ఉన్ని ముకుందన్ మార్కో విశేషాల్ని పంచుకున్నారు.

**మార్కోతో బిగ్ సక్సెస్ అందుకున్నారు.. ఎలా అనిపిస్తోంది?** చాలా సంతోషంగా వుంది. సినిమాకు సపోర్ట్ చేసి ఘన విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఆడియన్స్ కి మంచి ఎంటర్ టైన్మెంట్ అందించడానికి నా వంతు ప్రయత్నం చేస్తాను. **ప్రేక్షకుల రెస్పాన్స్ చూసినప్పుడు మీ రియాక్షన్ ఏమిటి?** వెరీ ఓవర్వెల్మింగ్ ఫీలింగ్. చాలా హార్డ్ వర్క్ చేశాం. ఫైట్ సీక్వెన్స్ ఎప్పుడూ రిస్క్‌తో కూడుకున్నవే. నేను ఎలాంటి డూప్స్ ఉపయోగించలేదు. **షూటింగ్ సమయంలో ఈ స్థాయి విజయాన్ని ఊహించారా?** ఊహించాను. యావత్ దేశం సినిమాను ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నాను. కాలం మారుతోంది. మా ప్రొడక్షన్ క్యాలిటీ అగ్రస్థానంలోఉంది. **సినిమాలో మీ పాత్ర కోసంఎలా సిద్ధమయ్యారు?** ఇది స్పిన్‌ఆఫ్, కాబట్టి నాకు పాత్ర గురించి ఒక ఐడియా ఉంది. ఈ మూవీని టీమ్ చాలా ఉత్సాహంగా చేసింది. నా పెద్ద సపోర్ట్ నా బ్రదర్ షరీఫ్ ముహమ్మద్. **మీ పాత్ర కోసం ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు?** యాక్షన్ భాగాన్ని షూట్ చేస్తున్నప్పుడు నేను గాయపడకుండా చూసుకోవాలనుకున్నాను. అందరూ దాని కోసం ప్రార్థించారు. ఏదైనా గాయం అయితే షూట్ ఆగిపోతుంది. అదృష్టవశాత్తూ అన్నీ బాగానే జరిగాయి. క్యారెక్టర్ కోసం మంచి ఫిజిక్‌ని రెడీ చేయాల్సి వచ్చింది. బిల్ట్‌ని మెయింటెయిన్ చేయడం ఛాలెంజింగ్‌గా అనిపించింది.



## 'కోర' టీజర్ రిలీజ్

యాక్షన్ జానర్, పీరియాడిక్ డ్రామాతో వస్తున్న చిత్రాలకు ఇప్పుడు పాన్ ఇండియా వైడ్‌గా ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఇలాంటి తరుణంలోనే కన్నడ నుంచి మరో యాక్షన్ మూవీ రాబోతోంది. ఒరాటశ్రీ దర్శకత్వంలో సునామీ కిట్టి హీరోగా 'కోర' అనే చిత్రం తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో చరిష్మా, పి.మూర్తి ప్రధాన పాత్రలను పోషించారు. శ్రీ లక్ష్మీ మ్మ జ్యోతి క్రియేషన్స్, రత్నమ్మ మూవీస్ బ్యానర్ల మీద డా.ఎ.బి.నందిని, ఎ.ఎన్.బాలాజీ, పి.మూర్తి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇది వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్స్ కోర మీద అంచనాలు పెంచేశాయి. తాజాగా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఈ మూవీ టీజర్‌ను సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేస్తూ టీంకు అభినందనలు తెలిపారు. ఇక కోర టీజర్ చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే. హై ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లతో సరైన పాన్ ఇండియన్ మూవీలా కోర తెరకెక్కింది. టీజర్‌లో చూపించిన విజువల్స్, కెమెరా వర్క్, ఆర్ఆర్, యాక్షన్ సీక్వెన్స్ మాస్ ఆడియెన్స్‌కు ఐ ఫీస్ట్‌లా ఉంటుంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సెల్వం మాతప్పన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తుండగా, బిఆర్ హేమంత్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. కె.గిరీష్ కుమార్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. తారాగణం: సునామీ కిట్టి, చరిష్మా, పి.మూర్తి, మునిరాజు, నినాసం అశ్వత్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకుడు: ఒరాటశ్రీ

నిర్మాతలు: డా.ఎ.బి.నందిని, ఎ.ఎన్.బాలాజీ, పి.మూర్తి, బ్యానర్లు: శ్రీ లక్ష్మీ మ్మ జ్యోతి క్రియేషన్స్, రత్నమ్మ మూవీస్, కెమెరామెన్: సెల్వం మత్తప్పన్
సంగీత దర్శకుడు: బి ఆర్ హేమంత్ కుమార్, ఎడిటర్: కె.గిరీష్‌కుమార్
విన్యాసాలు: కోరా చిన్నయ్య
మేకప్: ప్రదీప్
ఆర్ట్ డైరెక్టర్: జినేద్ర.





అమైరా దస్తూర్ నయా లుక్

## 'దిల్ రూబా' టీజర్ రిలీజ్ ఈవెంట్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'దిల్ రూబా' ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. దిల్ రూబా చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. దిల్ రూబా సినిమా ఫిబ్రవరిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా టీజర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ, దిల్ రూబా టీజర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాం. ముఖ్యంగా యూత్ ఆడియెన్స్ మా టీజర్‌ను బాగా ఇష్టపడతారు అన్నారు. ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్ మాట్లాడుతూ, దిల్‌రూబా టీజర్‌ను మీరు ఎంత ఎంజాయ్ చేశారో సినిమా అంతకంటే ఎన్నో రెట్లు బాగుంటుంది. లవ్ మంత్ ఫిబ్రవరిలో మా మూవీ మీముందుకు వస్తోంది అన్నారు. ఎడిటర్ కేఎల్ ప్రవీణ్ మాట్లాడుతూ, దిల్ రూబా సినిమాకు మా టీమ్ ఎంతో ప్యాషన్, హార్డ్ వర్క్‌తో పనిచేశారు. ఈ సినిమా తప్పకుండా సక్సెస్ అవుతుంది. క సినిమా కన్నా దిల్ రూబా పెద్ద హిట్ కావాలి. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. కొరియోగ్రాఫర్ ఈశ్వర్ మాట్లాడుతూ దిల్ రూబా సినిమాకు వర్క్‌చేసే అవకాశం ఇచ్చిన మా హీరో కిరణ్‌కి, ప్రొడ్యూసర్ రవి, డైరెక్టర్ కరుణ్‌కు థ్యాంక్స్. ఫ్రెష్ లవ్ స్టోరీతో ఈ మూవీ మీ అందరినీ ఆకట్టుకుంటుంది అన్నారు. కొరియోగ్రాఫర్ జిత్తు మాట్లాడుతూ, దిల్ రూబా సినిమాలో కిరణ్ అర్బన్ లుక్‌లో కొత్తగా కనిపిస్తారు. ఆయన క మూవీ పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో ఉంటే, ఈ మూవీ దానికి భిన్నమైన నేపథ్యంతో ఉంటుంది. మంచి ప్రేమ కథా చిత్రమిది అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, దిల్ రూబా గురించి మాట్లాడేముందు ఫస్ట్ మా ప్రొడక్షన్ హౌస్ సారెగమా వారికి థ్యాంక్స్ చెప్పాలి. తెలుగులో వారి ఫస్ట్ మూవీలో నేను హీరో కావడం సంతోషంగా ఉంది. నన్ను, మా టీమ్‌ను వారు ఎంతో బాగా చూసుకున్నారు. అలాగే సారెగమా సంస్థ ప్రొఫెషనలిజం నాకు బాగా నచ్చింది. మా ప్రొడ్యూసర్ రవి చాలాకాలంగా డిస్ట్రిబ్యూషన్‌లో ఉన్నారు. నాకు రవి, సురేష్ రెడ్డి 2019లో పరిచయం. నా రాజావారు రాణిగారు సినిమా డిస్ట్రిబ్యూట్ చేస్తారా అని అడిగేందుకు వెళ్లాను. సినిమా మీద ప్యాషన్ ఉన్న వ్యక్తి రవి అన్న. ఈ కథ నచ్చి ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చారు. అప్పటి నుంచి ఇప్పటివరకు సినిమా కోసమే కష్టపడుతున్నారు. సినిమాను ఎంత బెటర్ మెంట్ చేయొచ్చు, ఇంకా ఎంతగా ఆడియెన్స్ దగ్గరకు రీచ్ చేయొచ్చు.



## బాక్సాఫీస్ బద్దలు కొట్టింది!

ప్రతి కథానాయికకు తన పూర్తి స్థాయి ప్రతిభ కనబరిచిన అవకాశం ఒకటి వస్తుంది. తాము చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఎక్కడో ఒక చోట లక్ కూడా ఫేవర్ అవ్వడంతో అలాంటి ఛాన్స్‌లు వస్తుంటాయి. ఐతే ఆ అవకాశం వచ్చినప్పుడు పట్టుకుని యూజ్ చేసుకోవాలి. అలాంటి గొప్ప అవకాశాన్ని ముందు కాదని ఆ తర్వాత వాడుకుని ది బెస్ట్ అనిపించుకుంది మహానటి కీర్తి సురేష్. మలయాళ సినిమాలతో మెప్పిస్తూ వచ్చిన ఆమె తెలుగులో కూడా మంచి ప్రేక్షకాదరణ పొందింది. కీర్తి సురేష్ అనగానే అందరికి గుర్తొచ్చే సినిమా మహానటి. నాగ్ అశ్విన్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ సినిమాలో కీర్తి సురేష్ నటించలేదు జీవించేసింది అనొచ్చు. సావిత్రి జీవిత కథతో తెరకెక్కిన ఈ సినిమా ఆమెను అభిమానించే ప్రతి ఒక్కరి హృదయాలను బరువెక్కేలా చేసింది. ఐతే మహానటి ఆఫర్ ముందు వేరొక హీరోయిన్ కి వెళ్లగా ఆ హీరోయిన్ ఎందుకో అది చేయడం కుదరదని చెప్పేసింది. కీర్తి సురేష్ దగ్గరకు ఈ బయోపిక్ కథ వస్తే ముందు ఆమె కూడా సినిమా చేయనని అనేసిందట. కీర్తి సురేష్ చేయనని చెప్పడానికి మెయిన్ రీజన్ సావిత్రి లాంటి గొప్ప నటి పాత్రలో తాను ఇమడగలనా లేదా ఆమె అభిమానులు ఈ సినిమా ఎలా రిసీవ్ చేసుకుంటారు అన్న డౌట్‌తో కీర్తి సురేష్ ముందు చేయనని చెప్పిందట. కానీ నాగ్ అశ్విన్‌తో పాటు నిర్మాతలు స్వప్న, ప్రియాంకల ప్రోత్సాహంతో ఆ సినిమా చేశానని రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పింది కీర్తి సురేష్. మహానటి సినిమాకు తాను పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానా లేదా అన్న డౌట్ తోనే ఆ సినిమాను కాదన్నా కానీ దర్శక నిర్మాతలు చాలా నమ్మకంగా ఉండటంతో సినిమా చేశా కానీ ఆ సినిమా తనకు ఎన్నో అద్భుతమైన మధురానుభూతులు అందించిందని అంటుంది కీర్తి సురేష్. ఆ సినిమాతోనే కీర్తి సురేష్‌కి నేషనల్ అవార్డ్ కూడా వచ్చింది. ఒకవేళ కీర్తి సురేష్ మహానటి మిస్ అయ్యుంటే మాత్రం ఒక గొప్ప సినిమా ఛాన్స్ మిస్ అయ్యి ఉండేది.



## 'డార్క్ చాక్లెట్' ఫస్ట్ లుక్

ఇంపాక్ట్ ఫుల్ సినిమాలని అందించే రానా దగ్గుబాటి, మరోసారి వారి మూడో కొలాబరేషన్ కోసం వాల్టెయిర్ ప్రొడక్షన్స్‌తో చేతులు కలిపారు. పరేషాన్, 35 చిన్న కథ కాదు చిత్రాల విజయం తర్వాత రానా దగ్గుబాటి, స్పిరిట్ మీడియా వాల్టెయిర్ ప్రొడక్షన్స్‌తో కలిసి డార్క్ చాక్లెట్‌ను సగర్వంగా అందిస్తున్నారు. డార్క్ చాక్లెట్‌లో విశ్వదేవ్ రాచకొండ, బిందు మాధవి లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. శశాంక్ శ్రీవాస్తవయ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫస్ట్ లుక్ విడుదలైంది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో, విశ్వదేవ్ రాచకొండ తన ఫ్యాషన్ ఎటైర్‌లో అల్ట్రా మోడరన్ వైబ్ స్టైలిష్ మేకోవర్‌లో ఆకట్టుకున్నారు. రాచకొండ బిందు మాధవి, ఇతర నటీనటులు నిఘాకెమెరాగా కనిపించే వాటిపై కుట్లు వేస్తూ కనిపించడం ఆసక్తికరంగా వుంది. జానర్ ఆడగొడు, మాక్కూడా తెలీదు అని పోస్టర్‌పై రాయడం మరింత క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి వివేక్ సాగర్ సంగీతం, అజిత్ అబ్రహం జార్జ్ సౌండ్ మిక్స్ చేస్తున్నారు. ఈ సినిమా 2025లో విడుదల కానుంది. వాల్టెయిర్ ప్రొడక్షన్స్ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక పేరు తెచ్చుకుంది, డబుల్ ఇంజిన్‌తో వారి ఇండీ ప్రారంభం, వైరల్ హిట్ పరేషాన్ వరకు అందరూ మెచ్చిన 35 చిన్న కథ కాదు బాక్సాఫీస్ విజయం అందుకొని అత్యంత ప్రశంసలు పొందిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది వాల్టెయిర్ ప్రొడక్షన్స్ యూనిక్ సినిమాకు పర్యాయపదంగా ఉంది. స్పిరిట్ మీడియా, రానా దగ్గుబాటి జాతీయ అవార్డు గెలుచుకున్న బొమ్మలాట (ది బెల్లీ ఫుల్ ఆఫ్ డ్రీమ్స్) చార్లీ 777, కేర్ ఆఫ్ కంచర పాలెం, గార్గి, కీడ కోలా వంటి మైలురాయి చిత్రాలను ప్రేక్షకులకు అందించారు. కేన్స్ విన్నర్ గోల్డెన్ గ్లోబ్‌నామినేట్ అయిన ఆల్ వి ఇమా జిన్ యాజ్ లైట్ స్టాండింగ్‌తో వారి వెంచర్‌లు అంతర్జాతీయగుర్తింపును కూడా పొందాయి. డార్క్ చాక్లెట్‌తో ఈ కొలాబరేషన్ ప్రేక్షకులని అలరించే మరో ప్రత్యేకమైన చిత్రాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తారాగణం: విశ్వదేవ్ రాచకొండ, బిందు మాధవి. సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకత్వం: శశాంక్ శ్రీవాస్తవయ సమర్పణ: రానా దగ్గుబాటి.



## 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' నుంచి ఎనర్జిటిక్ సాంగ్

దక్షిణాది సినీ రంగం ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటి ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'లవ్ టుడే'. ఈ చిత్రంలో హీరోగా నటిస్తూనే ప్రదీప్ రంగ నాథన్ సినిమాను డైరెక్ట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి ఈ హిట్ కాంబినేషన్ చేతులు కలిపి రూపొందిస్తోన్న చిత్రమే 'రైజ్ ఆఫ్ ది డ్రాగన్'. ఈ చిత్రానికి కల్పాతి ఎస్.అఘోరం, కల్పాతి ఎస్.గణేష్, కల్పాతి ఎస్.సురేష్ నిర్మాతలుగా వ్యవహరిస్తు న్నారు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తోన్న ఈ మూవీని 'ఓరి దేవుడా' ఫేమ్ అశ్వత్ మారిముత్తు డైరెక్ట్ చేస్తున్నారు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో రూపొందుతోన్న 26వ సినిమా ఇది.

కొన్నాళ్ల ముందు రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమా అనౌన్స్‌మెంట్‌కు సంబంధించిన వీడియోకు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి రైజ్ ఆఫ్ డ్రాగన్ అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేయటం అభిమానుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. లియోన్ జేమ్స్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ మూవీలోని పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా.. లియోన్ జేమ్స్, నదీషా థామస్ పాడారు. ప్రముఖ దర్శ కుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ తొలిసారి ఈ పాటలో డాన్స్ చేయటం విశేషం. హీరో ప్రదీప్ రంగనాథన్‌తో కలిసి ఆయన చేసిన డాన్స్ చూస్తుంటే అందరిలో సరికొత్త ఉత్సాహం కలుగుతుంది. ఈఎమోషనల్ మూవీకి అర్చనా కల్పాతి క్రియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తుంటే ఐశ్వర్యా కల్పాతి అసోసియేట్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందిస్తున్నారు. నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ప్రదీప్ ఇ.రాఘవ్ ఎడిటర్‌గా, ఎస్.ఎం.వెంకట్ మాణిక్యం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రంలో కె.ఎస్. రవికుమార్, మిస్కిన్, వి.జె.సిద్ధు, హర్షత్ ఖాన్, అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహార్, మరియం జార్జ్, ఇందుమతి మణికందన్, తేనప్పన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో మెప్పించనున్నారు.

రామ జోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన పాటకు, సంగీత సారథ్యం వహిస్తూ పాట పాడిన లియోన్ జేమ్స్..సాంగ్‌లో ప్రదీప్ రంగనాథన్‌తో కలిసి డాన్స్ చేసిన ప్రముఖ దర్శకుడు గౌతమ్ వాసుదేవ మీనన్





## నేషనల్ అవార్డ్స్:
# నిర్లక్ష్యంలో క్రికెట్
### విమర్శల్లో క్రీడా పురస్కారాలు
### అద్భుత ప్రదర్శన చేసినా పట్టని కేంద్రం

**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వ క్రీడా పురస్కారాల ఎంపిక విషయమై ఈ సారి తీవ్ర విమర్శలకు దారితీసింది. నేషనల్ అవార్డ్స్ లో క్రికెట్ ను పట్టించుకోకపోవడంతో ప్రతిభ కలిగిన ప్లేయర్లకు మొండి చేయి మిగిలింది. అర్జున అవార్డుల జాబితాలో 32 మంది ఆటగాళ్లకు స్థానం కల్పించినప్పటికీ, క్రికెటర్లను పూర్తిగా విస్మరించారు. ఇది కేవలం క్రికెట్ అభిమానులను మాత్రమే కాదు, క్రికెట్ సంఘాలకూ నిరాశనుకలిగించింది. బీసీసీఐ క్రీడా పురస్కారాలకు క్రికెటర్ల పేర్లను సిఫారసు చేయకపోవడం వెనుక ఉన్న కారణాలపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా వంటి దిగ్గజ క్రికెటర్‌ను, టీమిండియా విజయంలో కీలకపాత్ర పోషించిన హెడ్‌కోచ్ ద్రవిడ్‌ను అవార్డుల జాబితాలో చేర్చకపోవడం చర్చనీయాంశమైంది. బుమ్రా 2024లో అద్భుత ప్రదర్శన కనబరిచినా, ఖేల్‌రత్నకు ఎంపిక కాలేదు. రాహుల్ ద్రవిడ్ టీమిండియాను 2024 టీ20 ప్రపంచకప్‌లో జైత్రయాత్ర దిశగా నడిపించినప్పటికీ, ద్రోణాచార్య అవార్డుకు ఎంపికవ్వలేదు. టీమిండియా సుదీర్ఘ కాలం తర్వాత టీ20 ప్రపంచకప్ విజయం సాధించినప్పటికీ, ఈ విజయానికి మార్గదర్శకత్వం వహించిన క్రికెటర్లు, కోచ్‌లు అవార్డులలో చోటు దక్కించుకోకపోవడం అభిమానులను నిరాశకు గురిచేసింది. 17 ఏళ్ల తర్వాత టీమిండియా ప్రపంచకప్‌గెలవడంలో కీలక పాత్ర పోషించిన బుమ్రా, టెస్ట్, టీ20 ఫార్మాట్లలో అద్భుత ప్రదర్శ నతో అలరించాడు. 2024లో టెస్టుల్లో 71 వికెట్లు, టీ20 ప్రపంచకప్‌లో 15 వికెట్లు పడగొట్టిన అతని ప్రదర్శన అంతా మేటి. అయినప్పటికీ, అతని పేరు ఖేల్ రత్న పురస్కార జాబితాలో లేకపోవడం అభిమానుల నిరసనకు దారితీసింది. అదే విధంగా, టీమిండియా విజయం వెనుక సారథ్యం వహించిన రాహుల్ ద్రవిడ్‌కు ద్రోణాచార్య అవార్డ్ ఇవ్వాలని నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు. రాహుల్ ద్రవిడ్ మార్గదర్శకత్వంలో టీమిండియా బలమైన జట్టుగా తిరిగి పునరుద్ధరించబడింది. కానీ ప్రభుత్వ నిర్ణయంపై క్రీడా అభిమానులు ప్రశ్నిస్తున్నారు.



## టెన్నిస్‌లో.. సహజ సంచలన విజయం

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ 75 టోర్నమెంట్లో తెలంగాణ క్రీడాకారిణి యామలపల్లి సహజ మరో సంచలన విజయం సాధించింది. థాయ్లాండ్‌లోని నొంతాబురి పట్టణంలో జరిగిన ఈ టోర్నీలో భాగంగా మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 284వ ర్యాంకర్ సహజ 6–3, 5–7, 6–3తో ప్రపంచ 190వ ర్యాంకర్, ఎనిమిదో సీడ్ అమెరికాకు చెందిన మరియా మాటీస్ పైగెలిచి సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. 2 గంటల 54 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ రెండు ఏస్‌లు సంధించి, ఆరు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తన సర్వీస్ను ఐదుసార్లు కోల్పోయిన సహజ ప్రత్యర్థి సర్వీసును ఏడుసార్లు బ్రేక్ చేసింది. అంతకు ముందు జరిగిన క్వార్టర్ ఫైనల్లో సహజ మూడో సీడ్, 214వ ర్యాంకర్ చైనాకు చెందిన హీన్ షిను బోల్తా కొట్టించింది.

## ప్రపంచ ఖోఖో ట్రోఫీల ఆవిష్కరణ
### 24 దేశాల నుండి 615 మంది హాజరు
### 13 నుండి మ్యాచ్‌లు ప్రారంభం

**ఢిల్లీ:** ప్రప్రథమ ఖో ఖో ప్రపంచ కప్ విజేతలుగా నిలిచే పురుషులు, మహిళాజట్లకు అందజేసే ట్రోఫీలనులాంఛనంగా ఆవిష్కరించారు. పురుషుల విభాగంలో నీలిరంగు ట్రోఫీని బహూకరించనుండగా, మహిళలకు ఆకుపచ్చ రంగు ట్రోఫీని ప్రదానం చేస్తారు. ఈ మెగా ఈవెంట్లో కనువిందు చేసే మస్కట్లకు తార, తేజస్ అని పేర్లు పెట్టారు. భారత స్పోర్ట్స్ అథారిటీ (సాయ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత



ఖో ఖో సమాఖ్య (కేకేఎఫ్ఐ) అధ్యక్షుడు సుధాన్షు మిట్టల్ ట్రోఫీ లను ఆవిష్కరించి, మస్కట్లను మీడియాకు పరిచయం చేశారు. కాగా పురుషులు, మహిళల విభాగాల్లో భారత్ నుంచి రెండేసి జట్లు చొప్పున బరిలోకి దిగనున్నాయి. భారత్ ఎ, భారత్ బి నాలుగు జట్లను ఈ నెల 8న ఎంపిక చేయనున్నారు. ప్రస్తుతం ఇరు విభాగాల్లో 60 మందిప్లేయర్ల చొప్పున జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ తొలి ఖో ఖో ప్రపంచ కప్‌లో 24 దేశాలకు చెందిన జట్లు పాల్గొంటాయి. ఇండోనేసియా కేవలం మహిళల జట్టునే పంపిస్తుండగా మిగతా 23 దేశాలు ఇరు జట్లను పంపనున్నాయి. ఈ ఖో ఖో పోటీల్లో మొత్తం 615 మంది క్రీడాకారులు,125 మంది సహాయ సిబ్బంది పాల్గొనున్నారు. అయితే పాకిస్తాన్ జట్లకు ఇంకా వీసాలు మంజూరు కాలేదు. త్వరలోనే ఇది కొలిక్కి వస్తుందని నిర్వాహకులు ప్రకటించారు. ఈ నెల 13 నుంచి 16వ తేదీవరకు లీగ్ దశ పోటీలు జరుగుతాయి. తొలి మ్యాచ్‌లో భారత్, పాక్ జట్లు పోటీపడతాయి. 17 నుంచి నాకౌట్ దశ మొదలవుతుంది. ఆ రోజు క్వార్టర్ ఫైనల్స్, 18న సెమీస్, 19న జరిగే ఇరు విభాగాల ఫైనల్స్తో ప్రపంచ కప్ టోర్నీ ముగుస్తుంది.



# మినీ వరల్డ్ కప్ ఫీవర్
### ఇక ఛాంపియన్స్ ట్రోఫీపై దృష్టి
### టీమిండియాలో ప్లేస్ ఎవరికో?
### ఫిబ్రవరి 23న పాక్‌తో హై ఓల్టేజ్ మ్యాచ్

**ఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీకి సమయం ముంచుకొస్తోంది. ప్రస్తుతం బోర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్‌లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య చివరి మ్యాచ్ జరుగుతోంది. అయితే ఇప్పుడు అందరి దృష్టి ఛాంపియన్స్ ట్రోఫీపై పడింది. మినీ వరల్డ్‌క్ కప్‌గా భావించే ఈ టోర్నీలో ఆడనున్న భారతీయ ఆటగాళ్ల ప్లేస్‌పై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ టోర్నీ లో భారత్ తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఫిబ్రవరి 19 నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా, మొత్తం ఎనిమిది జట్లు కప్ కోసం పోటీపడుతున్నాయి. భారత్ గ్రూప్‌లో న్యూజిలాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు ఉన్నాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత ఫిబ్రవరి 23న హై ఓల్టేజ్ ఇండియా పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత మార్చి 2న న్యూజిలాండ్‌తో చివరి లీగ్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ టోర్నీలో భారత జట్టులో ఎవరెవరు ఉంటారన్న దానిపై కసరత్తు జరుగుతోంది. కెప్టెన్ రోహిత్ శర్మ ఉంటాడా లేదా అనేది సందిగ్ధమవుతోంది. ఎందుకంటే టీ20 ప్రపంచకప్ తర్వాత రోహిత్ శర్మ కెప్టెన్సీ ఖరారైంది. ఛాంపియన్స్‌ట్రోఫీ,ప్రపంచటెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌ను అతని నేతృత్వంలోనే ఆడనున్నట్లు ప్రకటించారు. రోహిత్ తో పాటు విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా జట్టులో ఉండటం దాదాపు ఖాయం. అయితే ఈ టోర్నీ కోసం ఒకరి పేరు బాగా వినిపిస్తోంది సాగుతోంది. అతనే శ్రేయాస్ అయ్యర్. గత కొన్ని రోజులుగా ఈ ఆటగాడు టీమిండియాలో లేడు. భారత జట్టులో రీ ఎంట్రీ ఇచ్చేందుకు శ్రేయస్ దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. వచ్చిన అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకుంటూ భారీగా పరుగులు సాధిస్తున్నాడు. ఇప్పుడు విజయ్ హాజారే ట్రోఫీలోనూ సెంచరీ తో మెరిశాడు. కాగ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా ఇంగ్లండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది. ఒకవేళ ఈ సిరీస్‌లో శ్రేయస్ ఎంపికైతే ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడుతాడనడంలో ఎలాంటి సందేహం లేదు. విజయ్ హాజారే ట్రోఫీలో పుదుచ్చేరిపై శ్రేయాస్ అయ్యర్ 133 బంతుల్లో 137 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. ఇందులో 16 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. స్పోర్ట్‌స్టాక్ నివేదిక ప్రకారం, ।దిది ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం జట్టును ప్రకటించడానికి చివరి తేదీ జనవరి 12. అయితే బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఒకరోజు ముందుగా అంటే జనవరి 11న భారత జట్టును ప్రకటించే అవకాశం ఉంది. ఎనిమిదేళ్ల విరామం తర్వాత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరుగుతోంది. గత 2017 ఎడిషన్‌లో ఫైనల్‌లో భారత్‌పై పాకిస్తాన్ విజయం సాధించింది.

## గవాస్కర్ ట్రోఫీ: రెండో ఇన్నింగ్స్‌లో
# 141 రన్స్‌తో భారత్
### ఆస్ట్రేలియాపై 145 పరుగుల ఆధిక్యం

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న చివరి టెస్టు రెండో రోజు భారత్ 145 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి ఇండియా రెండో ఇన్నింగ్స్ లో 6 వికెట్లు కోల్పోయి 141 పరుగులు చేసింది. జడేజా 8 పరుగులు, సుందర్ 6 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. రెండో రోజు మొత్తం 15 వికెట్లు పడ్డాయి. ఆస్ట్రేలియా తన ఫస్ట్ ఇన్నింగ్స్ లో 181 రన్స్‌కు ఆలౌటైంది. దీంట్లో శనివరాం ఆ జట్టు 9 వికెట్లను కోల్పోయింది. ఉదయం భారత బౌలర్లు మెరుగ్గా బౌలింగ్ చేశారు. బుమ్రా 10 ఓవర్లలో 2 వికెట్లు తీసుకుని, లంచ్ తర్వాత గాయం వల్ల ఆటకు దూరంగా ఉన్నాడు. అయితే ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్, నితీశ్ రెడ్డి తమ బౌలింగ్ బాధ్యతలను నిర్వర్తించారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ లో వెబ్‌స్టర్ అత్యధికంగా 57 రన్స్ చేశాడు. తొలి టెస్టు ఆడుతున్న అతను తన ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. స్టీవ్ స్మిత్ 33 పరుగుల చేసి ఔటయ్యాడు. అయితే మరో అయిదు పరుగులు జోడిస్తే, అతను పది వేల పరుగుల మైలురాయిని చేరుకుంటాడు. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఆరంభంలో జైస్వాల్ మంచి స్టార్ట్ ఇచ్చాడు. ఫస్ట్ ఓవర్‌లోనే అతను స్టార్క్ బౌలింగ్‌లో నాలుగు బౌండరీలు కొట్టాడు. కానీ ఆ తర్వాత ఎక్కువ సేపు క్రీజ్‌లో నిలవలేకపోయాడు. టాప్ ఆర్డర్‌లో జైస్వాల్ (22), గిల్ (13), రాహుల్ (13), కోహ్లి (6) మళ్లీ విఫలమయ్యారు. అయితే రిషబ్ పంత్ వేగంగా హాఫ్ సెంచరీ స్కోర్ చేశాడు. 29 బంతుల్లోనే అతను హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. దాంట్లో ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. టెస్టు క్రికెట్‌లో అత్యంత వేగంగా పంత్ హాఫ్ సెంచరీ చేయడం ఇది రెండోసారి. గతంలో కేవలం 28 బంతుల్లోనే శ్రీలంకపై అర్థశతకాన్ని నమోదు చేశాడు. కానీ 61 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అతను క్యాచ్ అవుట్ అయ్యాడు. ఆసీస్ స్పీడ్ బౌలర్ బోలాండ్ ఇప్పటికే 13 ఓవర్లలో నాలుగు వికెట్లు తీసుకున్నాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి జడేజా, సుందర్ క్రీజ్‌లో ఉన్నారు.





# ఇకపై ఎక్కడి నుంచైనా పిఎఫ్ విత్‌డ్రా

**న్యూఢిల్లీ, జనవరి 4:** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) పెన్షనర్లకు శుభవార్త. ఇప్పుడు వారు ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్ తీసుకోవచ్చు. ఇపిఎఫ్ఒ దేశవ్యాప్తం గా ఉన్న అన్ని ప్రాంతీయ కార్యాలయాల్లో కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ అమలును పూర్తి చేసింది. ఈ మేరకు కార్మిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. డిసెంబరు, 2024 నాటికి ఇపిఎఫ్ఒ మొత్తం 122 పెన్షన్ పంపిణీ ప్రాంతీయ కార్యాలయాలకు చెందిన 68 లక్షల మందికి పైగా పెన్షనర్లకు సుమారు రూ.1,570 కోట్ల పెన్షన్ పంపిణీ చేసినట్లు కేంద్రం తెలిపింది. ఈ మార్పు తర్వాత దేశంలోని ఏ బ్యాంకు నుంచి అయినా ఏ శాఖ నుంచి అయినా పెన్షనర్లు తమ పెన్షన్‌ను విత్‌డ్రా చేసుకోవ చ్చని కేంద్ర మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవియా తెలిపారు. ఇప్పుడు ఈపీఎఫ్‌వో కార్యాలయం నుండి తమ పెన్షన్‌ను ఉపసంహరించు కోవచ్చు. దేశంలోని మొత్తం 122 ప్రాంతీయ ఈపీఎఫ్‌వో కార్యాలయాల్లో ఈ కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ అమలు చేసింది. పెన్షన్ వ్యవస్థ జనవరి 2025 నుండి పెన్షనర్ ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి మారినప్పుడు లేదా అతని బ్యాంక్ లేదా బ్రాంచ్‌ను మార్చినప్పుడు కూడా పెన్షన్ చెల్లింపు ఆర్డర్‌లను (పిపిఒ) ఒక కార్యాలయం నుండి మరొక కార్యాలయానికి బదిలీ చేయవలసిన అవసరం లేకుండా భారత దేశంఅంతటా పెన్షన్ పొంద వచ్చు. పదవీ విరమణ తర్వాత స్వగ్రా మానికి వెళ్లే పెన్షన్ దారులకు ఇది ఎంతో ఊరటనిస్తుంది. కేంద్ర పెన్షన్ చెల్లింపు వ్యవస్థ మొదటి పైలట్ ప్రాజెక్ట గత ఏడాది అక్టోబర్‌లో కర్నాల్, జమ్మూ–శ్రీనగర్ ప్రాంతీయ కార్యాలయాలలో 49,000 మందికి పైగా ఈపీఎస్ పెన్షనర్లకు సుమారు 11కోట్ల రూపాయల పెన్షన్ పంపిణీ చేసినట్లు మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపిం ది. రెండో ప్రయోగాన్ని నవంబర్‌లో 24ప్రాంతీయ కార్యాలయాల్లో చేపట్టగా, 9.3 లక్షలమందికిపైగా పింఛనుదారులకు రూ.213 కోట్ల పెన్షన్‌ను పంపిణీ చేసినట్లు పేర్కొంది.

# ఆడి సేల్స్ సూపర్ రికార్డు


**ముంబై, జనవరి 4:** ఆడి ఇండియా 2024 మొదటి ఆరు నెలల్లో సరఫరా సంబంధిత సవాళ్లను ఎదుర్కొందని ఆడి ఇండియా ప్రతినిధులు చెబుతున్నారు. అయినప్పటికీ ఆడి ప్రొడెక్ట్స్‌కు ఉన్న డిమాండ్ దృష్ట్యా సంవత్సరంలోని ద్వితియార్థంలో మెరుగైన సరఫరాతో కీలక మైలురాయిని చేరుకున్నామని పేర్కొంటున్నారు. ముఖ్యంగా 2024 మూడో త్రైమాసికంతో పోలిస్తే ఆడి కార్ల వాల్యూమ్‌లు నాలుగో త్రైమాసికంలో 36 శాతం మెరుగుపడిందని వివరిస్తున్నారు. ముఖ్యంగా 2024వ సంవత్సరంలో 5816 కార్ల అమ్మకాలు చేసినట్లు స్పష్టం చేశారు. అలాగే 2025 సంవత్సరంలో అమ్మకాలతో భారతదేశంలో 100,000 కార్లు విక్రయించేలా పలు కీలక చర్యలను తీసుకుంటున్నట్లు పేర్కొంటున్నారు. ఆడికి సంబంధించి ప్రీఓన్డ్ కార్ల విభాగాన్ని ఆడి ఆమోదించడంతో మునుపటి సంవత్సరంతో పోలిస్తే కార్ల అమ్మకాలు 2024లో 32 శాతం వృద్ధిని సాధించారు. ఆడి బ్రాండ్ తన అతిపెద్ద లగ్జరీ యూజ్డ్ కార్ షోరూమ్‌ను ఈశాన్య ప్రాంతంలో గౌహతిలో, మంగళూరులో ప్రారంభించింది. భారతదేశంలో కీలక నగరాల్లో 26 షోరూమ్ లతో, ప్రీఓన్డ్ లగ్జరీ కార్ల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఆడి మరింత విస్తరించాలని యోచిస్తోంది. ప్రత్యేక '100 డేస్ ఆఫ్ సెలబ్రేషన్' క్యాంపెయిన్‌తో



భారతదేశంలో లక్ష కార్ల అమ్మకాలను సాధించేలా ప్రణాళికలను సిద్ధం చేస్తుంది. ప్రీమియం కస్టమర్లను ఆకట్టుకునే విధంగా ఆడి క్యూ8, ఆడి క్యూ7 కార్లతో లగ్జరీ ఎస్‌యూవీ మార్కెట్‌లో తమ బ్రాండ్ ప్రత్యేకతను తెలిపేలా చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆడి ప్రతినిధులు చెబుతున్నారు. ఆడి ఇండియాకు సంబంధించిన ప్రస్తుత ఉత్పత్తి లైనప్‌లో ఆడి ఎ4, ఆడి ఎ6, ఆడి క్యూ3, ఆడి క్యూ3 స్పోర్ట్‌బ్యాక్, ఆడి క్యూ5, ఆడి క్యూ7, ఆడి క్యూ8, ఆడి ఎస్5 స్పోర్ట్‌బ్యాక్, ఆడి ఆర్ఎస్ క్యూ8, ఆడి క్యూ8 ఇట్రాన్, ఆడి క్యూ8 ఇట్రాన్ స్పోర్ట్‌బ్యాక్, ఆడి ఇట్రాన్ జీటీ, ఆడి ఆర్ఎస్ ఇట్రాన్ జీటీ వంటి కార్లు ఉన్నాయి.

# కొత్త యేడాదిలో తొలిసారి తగ్గిన పసిడి ధర

**న్యూఢిల్లీ, జనవరి 4:** కొత్త ఏడాది ప్రారంభం నుంచి వరుసగా పెరుగుతున్న బంగారం ధరలు (గోల్డ్ ధర) తొలిసారి జనవరి 4 తగ్గాయి. జనవరి 1 నుంచి 3 వరకు రూ.1,640 వరకూ పెరిగింది. దీనితో తులం బంగారం రేటు రూ.80వేలకు చేరువైంది. ఈ పసిడి ధరలు శనివారం దిగరావడంతో కొనుగోలుదారులకు ఊరట కలిగింది. బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, నగల మార్కెట్‌లతో సహా అనేక అంతర్జాతీయ వస్తువులపై ఆధారపడి ఉంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో బంగారం 10 గ్రాముల ధరలు రూ.450 (22 క్యారెట్లు), రూ.490 (24 క్యారెట్లు) తగ్గాయి. దీంతో 22 క్యారెట్ల బంగా రం 10 గ్రాముల ధర రూ.72,150కు, 24 క్యారెట్ల పసిడి రేటు రూ.78,710 వద్దకు దిగి వచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.78,860 వద్ద.. 22 క్యారెట్ల పసిడి ధర రూ.72,300 వద్ద ఉంది. చెన్నైలో బంగారం ధరల విషయానికి వస్తే.. ఇక్కడ 22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాము లకు రూ.450 తగ్గింది. 72,150 వద్దకు, 24 క్యారెట్ల ధర రూ.490 క్షీణించి రూ.78,710 వద్దకు దిగివచ్చాయి, బెంగళూరు, ముంబై నగరాల్లోనూ ఇవే ధరలు



ఉన్నాయి. వెండి ధరలు 2025 ఏడాదిలో వెండి ధరలు కూడా తొలిసారి తగ్గుదల నమోదు చేశాయి. కొత్త సంవత్సరం ప్రారంభం నిలకడగా ఉన్న వెండి ధరలు తర్వాత ఏకంగా రూ.2000 పెరిగింది. దీంతో నిరాశచెందిన కొనుగోలు దారులకు ఊరట కలిగింది. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబైలోని వెండి ధర కేజీకి రూ.1000 చొప్పున తగ్గి రూ.99,000 వద్దకు దిగివచ్చింది. ఇక ఢిల్లీలో కూడా రూ.1000 క్షీణించి రూ.91,500 వద్దకు తగ్గింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.